సమావేశము - VIII
వాల్యూం - V
నెం. 2

వెల : రూ. 33-00
30 అక్టోబర్, 2017
సోమవారం,
(శక సం. 1939,
కార్తీకం - 8)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 2 |
| 3. | సభా కార్యక్రమము:<br>వాయిదా తీర్మానం అనుమతి గురించి | ... | 14 |
| 4. | జీరో అవర్ | ... | 14 |
| 5. | లఘు చర్చ :<br>హరిత హారం గురించి | ... | 18 |

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ పి. బాబు మోహన్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము – రెండవ రోజు)

## సోమవారం, అక్టోబర్ 30, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MADAM DEPUTY SPEAKER:- Please resume your seats. Now Question Hour.

### సభా కార్యక్రమము

SRI K. JANA REDDY (Nagarjuna sagar):- Our protest is there. అధ్యక్షా, ఫీజు రియంబర్స్‌మెంట్ విషయం చాలా ప్రధానమైనది.

**శ్రీ టి.హరీష్ రావు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి):–** అధ్యక్షా, వారంటే మాకు చాలా గౌరవమున్నది. నేను ఒక సబ్మిషన్ చేస్తాను. మనం బి.ఏ.సి.లో స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకున్నాము. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేయాలనీ యునానిమస్‌గా అన్ని పార్టీలనాయకులందరూ కలిసి అక్కడ నిర్ణయం తీసుకున్నాము. మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. దానిపై మనం ఫైనల్‌గా ఒక నిర్ణయానికి వచ్చాము. ఎప్పుడైతే స్పీకర్‌గారు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలౌ చేస్తారో, డిస్‌అలౌ చేస్తారో తెలిసిన తర్వాత మీకు ప్రొటెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. దాని మీద ఇప్పటివరకు స్పీకర్‌గారు నిర్ణయం తీసుకోకముందే మీరు ప్రొటెస్ట్ చెప్పడం అనేది భావ్యం కాదు. మీరు చాలా అనుభవజ్ఞులు. మీరు సభ నియమ నిబంధనలన్నీ తెలిసినటువంటి వారు. దయచేసి దాన్ని ఉల్లంఘించే కొత్త సాంప్రదాయాలకు తెరతీయవద్దని పెద్దలు జానారెడ్డిగారిని కోరుతున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**మేడమ్ డెప్యూటి స్పీకర్:–** అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందామని చెప్పడం జరిగింది. అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా ఎల్.ఓ.పి గారికి కూడా అవకాశం ఇస్తాము.

**శ్రీ కె.జానారెడ్డి:–** అధ్యక్షా, వారు చెప్పిన విషయం వాస్తవమే. బి.ఏ.సి. మీటింగ్‌లో క్వశ్చన్ అవర్ తరువాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని తీసుకోవాలని నిర్ణయం చేశారు. కానీ, మా పార్టీ తరపున మాత్రం మేము అత్యవసరాన్ని బట్టి అడిగిన విషయాన్ని మీరు టేకప్‌చేసి, సమాధానం చెపాల్సిన అవసరం ఉందని మేము పదేపదే అడిగాము. రికార్డుల్లో ఉన్నది చూడండి. మా విన్నపమేమంటే, నిజమే ఇంకా సబ్జెక్ట్స్ చాలా ఉన్నాయి. అత్యవసరమని మేము భావిస్తున్నాము కాబట్టి ఈ రోజే ఆ విషయాన్ని చర్చకు తీసుకుంటే అభ్యంతరం లేదు. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ అత్యంత అవసరం కాబట్టి ఈ విషయాన్ని ముందు తీసుకోకపోవడం మూలాన, క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేయకుండా ఈ రోజే తీసుకోకపోవడం బాధాకరం. ఇది ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ. ఇందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

**మేడమ్ డెప్యూటి స్పీకర్:–** ఎల్.ఓ.పి. గారూ, జానారెడ్డిగారు మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద నిర్ణయమే జరగలేదు. తీసుకుంటున్నానా, తీసుకోవడం లేదో తెలియదు కదా. అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోనప్పుడు క్వశ్చన్ అవర్ కంటిన్యూ అవుతూ ఉంటుంది.

**శ్రీ టి. హరీష్ రావు:–** కాంగ్రెస్ పార్టీ ఎంతో అనుభవం ఉన్న పార్టీ. వందేళ్ల చరిత్ర ఉన్న పార్టీ. శాసనసభ సాంప్రదాయాలు నియమనిబంధనలను మీరు అర్థం చేసుకోకుండా, అందులోనూ, జానారెడ్డిగారి లాంటి నాయకులు మాట్లాడితే మాకేమి పోదు అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. అసలు మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతించాలా, లేదా అని స్పీకర్‌గారు నిర్ణయం తీసుకోకముందే మీరు వాకౌట్ చేస్తున్నామంటే ఇది ఎక్కడి పద్ధతండి. Is it the way? అంటే మీరు సభలో కూర్చోదలచుకోలేదు. మీరు సభలో మాట్లాడదలచుకోలేదంటే అది మీ ఇష్టం. మీరు సభలో చర్చలో పాల్గొనడం కంటే ఎక్కువగా బయటకు పోవడం మీదనే మీ యొక్క అభిప్రాయం కనపడుతున్నది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

SRI AKBARUDDIN OWAISI (Chandrayana-gutta):- Madam Deputy Speaker, I would like to come on and record and say that the Leader of Opposition is misleading the House. The reason

is that about Adjournment Motion decision is not taken in the BAC of this Session. When the First Session of the Telangana State Legislative Assembly was held, by all the Political Parties that the Adjournment Motions should be taken it was decided up immediately after Question Hour. They cannot keep changing their stand in every Session. All the Political Parties unanimously took a decision. At that time, the Congress Party also agreed. Did they protest then on this Adjournment Motion to be taken up after Question Hour? In the last Session also, they did not protest. Now only in this Session, they want to change their stand. It is their confusion. He is misleading the House. I want to correct the record. I request you also to correct the record. It is not that we have taken a decision in this Session. In the First Session of Telangana State it was decided. A few Rules and Regulations were discussed and then the decision was taken.

Thank you. :

جناب ٹی ۔ہریش راؤ (Janab T.Harish Rao): میڈم ڈپٹی اسپیکر! اکبرالدین اویسی صاحب نے جو suggest کیا کہ ایل اوپی صاحب نے جو mislead کیا، the records you please rectify the records, the records should be corrected.

## నక్షత్రపు గుర్తుగల – ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

### ప్రధాన నగరాలకు బాహ్య వలయ రహదారులు

ప్రశ్న నెం:11(2815 )

సర్వశ్రీ శ్రీనివాస్ గౌడ్ వి. (మహబూబ్‌నగర్), ఆరూరి రమేష్ (వర్ధన్నపేట), అజయ్‌కుమార్ పువ్వాడ (ఖమ్మం):– గౌరవనీయులైన రహదార్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా బాహ్యవలయ రహదారులను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు రహదారులు మంజూరైన పట్టణాలేమిటి, సదరు రహదారుల నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

ఇ) అవి ఎప్పటిలోగా పూర్తవుతాయి;

ఈ) దాని నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఉ) ఆ వివరాలేమిటి?

రహదార్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– అ) అవునండీ.

ఆ) 1)ప్రభుత్వం నాలుగు పట్టణాలకు బాహ్యవలయ రహదారులను మంజూరు చేసింది. అనగా (1) గజ్వేల్ పట్టణానికి వలయ రహదారి, (2) ఖమ్మం పట్టణానికి వలయ రహదారి భాగం, (3) మహబూబ్‌నగర్ పట్టణానికి వలయ రహదారి భాగం, (4) వరంగల్ పట్టణానికి వలయ రహదారి భాగం.

2)గజ్వేల్ వలయ రహదారి పని, మహబూబ్‌నగర్ పట్టణానికి వలయ రహదారి భాగం పనులు పురోగతిలో ఉన్నాయి. ఖమ్మంకి వలయ రహదారి భాగం కోసం డిపిఆర్ తయారీలో ఉంది. వరంగల్ పట్టణానికి వలయ రహదారి భాగం కోసం టెండర్లను ఆహ్వానించవలసి ఉంది.

ఇ) 1) గజ్వేల్ పట్టణానికి వలయ రహదారి నిర్మాణం, మహబూబ్‌నగర్‌కు వలయ రహదారి భాగాన్ని 2018 అక్టోబరు నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

2) ఖమ్మం పట్టణానికి వలయ రహదారి భూసేకరణ, పరికరాల తరలింపు వంటి 1వ దశ కార్యకలాపాలు పూర్తయిన తరువాత పనిని ప్రారంభించడమవుతుంది. ఆ తరువాత పనిని 18 నెలల్లో పూర్తి చేయడమవుతుంది.

3) వరంగల్ పట్టణానికి వలయ రహదారి భూసేకరణ పరికరాల తరలింపు తరువాత 24 నెలలలోపు పనిని ప్రారంభించి పూర్తి చేయడమవుతుంది.

ఈ) పైన తెలిపిన నాలుగు వలయ రహదారుల నిర్మాణ పనుల కోసం రూ.1165.20 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరుగుతున్నది.

ఉ) ప్రతీ వలయ రహదారికి ఖర్చు చేస్తున్న నిధుల వివరాలు

1. గజ్వేల్ వలయ రహదారి – రూ.190.00 కోట్లు
2. మహబూబ్‌నగర్ వలయ రహదారి భాగం – రూ.96.70 కోట్లు
3. ఖమ్మం వలయ రహదారి భాగం – రూ. 209.00 కోట్లు
4. వరంగల్ వలయ రహదారి భాగం – రూ.669.50 కోట్లు

**శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో 20, 30 సంవత్సరాల నుంచి రింగ్ రోడ్ వస్తుందని, బైపాస్ రోడ్ వస్తుందని టైమ్ పాస్ మాత్రమే చేశారు తప్ప, అక్కడ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు మా జిల్లా ఎమ్.ఎల్.ఏలు మంత్రుల సమక్షంలో మీటింగ్ జరిగింది. మాకు ఒకే ఒక ప్రధాన రోడ్డు ఉన్నది. బైపాస్ రోడ్ కావాలని మేము ముఖ్యమంత్రిగారిని అడిగినప్పుడు, అందరి సమక్షంలోనే రెండు, మూడు గంటల్లోనే నేను మీకు జి.ఓ ఇప్పిస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఒక్కరోజులోనే జి.ఓ.ను ఇప్పించి దాదాపు వంద కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ఈ సభా ముఖంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు రింగ్ రోడ్‌పై నుంచి వచ్చే

చాలా వాహనాలు టౌన్స్ నుంచి వెళ్తుండడం వల్ల టౌన్స్‌లో ప్రమాదాలు జరగడం, రోడ్లు పాడవడం, వంటివి జరుగుతున్నాయి. అన్ని నగరాల్లో రింగ్‌రోడ్‌ను ఏర్పాటు చేయాలి. ముఖ్యమంత్రిగారు, టౌన్ అంటే ఒక రింగ్ రోడ్డు, కలెక్టరేట్ అనే సముదాయం ఉండాలని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు హర్షిస్తున్నాను. రింగ్ రోడ్‌కు రేడియల్ రోడ్ కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. దీనికి సంబంధించి ఏమైన ప్రతిపాదనలు ఉన్నాయా? ప్రతి రింగ్ రోడ్‌కు టౌన్ నుంచి రేడియల్ రోడ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**10.10 ఉ.** సిటీలో రోడ్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి తద్వారా అనేక కార్యక్రమాలను హైదరాబాదులో చేపడుతున్నారు. అలాంటి కార్యక్రమాలను మిగిలిన జిల్లాలలో చేపట్టే విధంగా రోడ్ డెవలప్‌మెంట్ అథారిటీని అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయా? ఈ రోడ్ల అభివృద్ధికి సంబంధించి బడ్జెట్‌లో ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తున్నారా లేక జనరల్ నిధులే ఉపయోగిస్తున్నారా? రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలంటే ల్యాండ్ అక్విజిషన్ అనేది చాలా ఇంపార్టెంట్. ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించి కొంత వెసులుబాటు కల్పించి, రోడ్లు వేయడానికి ముందడుగు వేసిన తరువాత కొందరు, కోర్టుకు వెళ్లడం, అవి ఆగిపోవడం జరుగుతోంది. అలాంటివి జరగకుండా ఉండడానికి చట్టంలో మార్పులు తెచ్చే ప్రతిపాదనలు చేస్తున్నారా? మహబూబ్‌నగర్‌లో రింగ్‌రోడ్‌కు సంబంధించి అర్ధ భాగాన్ని మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన యాభై శాతం పనులు ఎప్పటిలోగా చేస్తారు? రింగ్ రోడ్డు అంటే రౌండ్‌గా ఉండాలి. మా దగ్గర ముఖ్యమంత్రి గారు బైపాస్ రోడ్డును శాంక్షన్ చేశారు. హైదరాబాదులో రింగ్‌రోడ్ ఉంది. వరంగల్‌లో కూడా ఉంది. వరంగల్ రింగ్ రోడ్ గుండ్రంగా ఉంది. హైదరాబాద్ రింగ్‌రోడ్ మాత్రం వంకర్లు తిరిగి అస్థవ్యస్తంగా ఉండడం వల్ల చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. హైదరాబాదులో రింగ్ రోడ్ శాంక్షన్ చేసిన తరువాత, 5-10 సార్లు నోటిఫికేషన్ ఇచ్చి హైదరాబాదు చుట్టూ ఉన్న రింగ్‌రోడ్డును రకరకాలుగా మార్చారు. గత ప్రభుత్వంలో జరిగిన ఈ ఉదంతంపై ఎంక్వైరీ వేయడానికి అవకాశం ఉందా, ఎంక్వైరీ వేసి తప్పు చేసిన వారి మీద చర్యలు చేపట్టాలి. ఆ విధంగా చేస్తే భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా ఉండడానికి అవకాశం ఉంది. ఆర్ అండ్ బి రోడ్లు బ్రహ్మాండంగా ఉన్నాయి. ప్రధాన రోడ్లు ప్రతి జిల్లా కేంద్రంలో, ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి. మా దగ్గర నేషనల్ హైవే తొమ్మిది 9 కి.మీ వరకూ ఉంది. అది సరిగ్గా లేదు. గతంలో ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లినప్పుడు వారితోబాటు ఆర్ అండ్ బీ మినిస్టర్ గారు నేను వెళ్లాను. వెంటనే రూ. 30 కోట్లు మా ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేయించారు. అది నేషనల్ హైవే. స్టేట్‌కి సంబంధించి ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్, మున్సిపాలిటీ రోడ్లు బాగానే ఉన్నాయి. ప్రజలకు ఏది స్టేట్ రోడ్డో, ఏది నేషనల్ హైవేనో తెలియదు. ప్రధాన రోడ్డు ఈ విధంగా ఉందేంటని ప్రశ్నిస్తున్నారు. వారికి తెలియక కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ఇక్కడ ఛీఫ్ ఇంజనీర్లు, ఉన్నతాధి కారులున్నారు. చాలా సార్లు వారిని సంప్రదించినప్పటికీ, ఫోన్లు చేసినప్పటికీ వారి వద్ద నుండి ఎటువంటి సమాచారం రాలేదు. వారు సరిగ్గా పట్టించుకోవడం లేదని మాకు అనిపిస్తోంది. ఆర్ అండ్ బి మినిస్టర్ గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేయించిన కేంద్ర ప్రభుత్వ నిధులతో లేదంటే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఆ రోడ్డుకు రిపేర్స్ చేయించాలని కోరుతున్నాను. తొమ్మిది కి.మీ మేరకు ఉన్న ఆ రోడ్డుపై చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. నేషనల్ హైవేకి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటిలోగా సమస్యను పరిష్కరిస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం):–** అధ్యక్షా, ఖమ్మం అవుటర్ రింగ్ రోడ్ గురించి సూటిగా ప్రశ్న వేస్తున్నాను. గతంలో రూ. 250 కోట్లు ఖమ్మం బాహ్య వలయ రహదారికి శాంక్షన్ చేశారని తెలియజేశారు. ఈ మధ్య నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఖమ్మం-కోదాడ, ఖమ్మం- సూర్యాపేటలకు జాతీయ రహదారులు శాంక్షన్ చేయడం జరిగింది. అందులో భాగంగా అవుటర్ రింగ్ రోడ్లు వేయడం జరుగుతుందని పేపర్లలో చూశాము. రింగ్ రోడ్‌కి సంబంధించి రఘునాథపాలెం నుండి కొంత రూరల్ ప్రాంతం వరకూ స్టేట్ ఫండ్స్‌తో వేస్తారని మేము వార్తల్లో విన్నాము. ఎంత మేరకు ఆ బాహ్య వలయ రింగ్ రోడ్డును స్టేట్ ఫండ్స్‌తో వేస్తున్నారు? నేషనల్ హైవేస్‌కి సంబంధించి ఎంత మేరకు వేస్తున్నారు. ఖమ్మంలో పాత రైల్ ఓవర్ బ్రిడ్జ్ ఉంది. దాని పరిస్థితి అధ్వానంగా ఉంది. దానికి సంబంధించి ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇచ్చాము. దానికి మరమ్మతులు అవసరం. ఖమ్మం టౌన్‌లో ఆర్‌ఓబీ మరమ్మతులకు సంబంధించి మంత్రివర్యులు క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, అవుటర్ రింగ్ రోడ్‌కి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ లేట్ అవ్వడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వాళ్లు అవుటర్ రింగ్ రోడ్ ఇక్కడ వస్తుంది, అక్కడ వస్తుందని బూమ్‌ని సృష్టిస్తున్నారు. అసలు ఏ ప్రాంతంలో రింగ్ రోడ్ వస్తుంది. దానికి భూసేకరణ చేస్తున్నామా? రియల్ ఎస్టేట్ బూమ్‌కి ఆస్కారం లేకుండా చేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అవుటర్ రింగ్ రోడ్‌కి సంబంధించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మంచి డిజైన్‌ను రూపొందించాలని కోరుతున్నాను. అజయ్‌కుమార్ గారు చెప్పినట్లు ఖమ్మం పట్టణంలోని ఆర్‌ఓబీకి మరమ్మతులు చేయించాలని కోరుతున్నాను. ఆర్‌ఓబిని వెడల్పు చేయడానికి ఈ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను.

**శ్రీ ఆరూరి రమేశ్ (వర్ధన్నపేట):–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు వరంగల్ చుట్టూ రూ. 669 కోట్లతో రింగ్ రోడ్‌కి భూమి పూజ చేసినందుకు గానూ వరంగల్ జిల్లా ప్రజల పక్షాన గౌరవ ముఖ్యమంత్రి గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. హైదరాబాద్ నగరం తరువాత రెండవ అతి పెద్ద నగరం వరంగల్ అధ్యక్షా. సమైక్య రాష్ట్రంలో వరంగల్ నగరాన్ని పట్టించుకోలేదు. వరంగల్ నగరం ఏకశిలా

నగరం అని, అక్కడ రామప్ప టెంపుల్, వేయి స్థంబాల గుడి ఉందని, చరిత్రని చెప్పుకుంటూ సమయాన్ని గడిపేసిన పరిస్థితి తెలంగాణ ప్రాంత ప్రజలకు తెలుసు. ఉద్యమ నేత కేసీఆర్ గారు ఉద్యమ సమయంలో వరంగల్‌కు పలు సందర్భాలలో వచ్చినప్పుడు వరంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని చెప్పిన తరుణంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే, బంగారు తెలంగాణ కంటే ముందు బంగారు వరంగల్‌ను నిర్మిద్దామని వరంగల్ నిండు సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడంతో వరంగల్ ప్రజలు జేజేలు కొట్టారు. రింగ్‌రోడ్‌కు భూమి పూజ చేశారు. వరంగల్ మహానగరంలో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి టెక్స్‌టైల్ పార్కును శాంక్షన్ చేయడం జరిగింది. వరంగల్ నగరానికి రింగ్ రోడ్ వేయడం చాలా సంతోషకరం. హైదరాబాద్ నుండి ఖమ్మం రోడ్డును రూ. 669 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నారు. అదే విధంగా ఇంకొకవైపు ఆరేపల్లి నుండి బొల్లికుంట రోడ్డును ఎప్పటికి కంప్లీట్ చేస్తారు.

10.20 ఉ. **శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):-** అధ్యక్షా, రాష్ట్రంలో పెరుగు తున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా ప్రధాన పట్టణాలకు ఔటర్ రింగ్‌రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతోబాటుగా రాష్ట్ర పరిధిలో ఉన్న రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు తేవడానికి కూడా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు మనందరికీ తెలిసిందే. ఈ రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రస్తుతమున్న రోడ్ల వెడల్పు చూస్తే స్టేట్ హైవే 100 ఫీట్లు ఉంటుంది. జాతీయ రహదారి 150 నుంచి 200 ఫీట్లు మారుతుంది. కాబట్టి ఈ రోడ్ల విస్తరణకు అవసరమైన భూసేకరణ ఒకవైపు నుంచి కాకుండా రోడ్డుకు ఇరువైపుల నుంచి తీసుకున్నట్లైతే ఏ ఒక్కరిపై భారం పడకుండా ఉంటుంది. ప్రధానంగా జగిత్యాల నుంచి కరీంనగర్, వరంగల్, కోదాడ వరకు విస్తరింప తలపెట్టిన జాతీయ రహదారికి సంబంధించి మిషన్ భగీరథ గురించి వేస్తున్న పైపులైన్‌లను దృష్టిలో పెట్టుకొని రోడ్డును ఒకేవైపు విస్తరించాలని ప్రయత్నం చేయడంతో అక్కడ పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే రోడ్డు విస్తరణకు కావలసిన భూసేకరణను రోడ్డుకు ఇరువైపుల నుంచి తీసుకోగల్గితే ఏ ఒక్కరిపై భారం పడకుండా న్యాయబద్ధంగా ఉంటుంది కాబట్టి ఈ జాతీయ రహదారి జగిత్యాల నుంచి కరీంనగర్, వరంగల్, కోదాడకు సంబంధించి ప్రత్యేకమైన దృష్టిసారించి రోడ్డు ఇరువైపుల నుంచి సమానంగా భూసేకరణ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ముఖ్య పట్టణాలన్నింటికి కూడా పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని ఔటర్ రింగు రోడ్డును ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ సంకల్పంతో మరియు ముఖ్యమంత్రిగారి చొరవతో 3,500 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారులుగా సాధించుకున్నాము. ఆ రహదారుల వెంట వెళ్లే అన్ని ముఖ్య పట్టణాలకు ఈ జాతీయ రహదారుల ద్వారానే వలయాకారంలో రింగురోడ్డు ఏర్పాటు చేసుకుని మిగిలిన ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతిపాదించి అన్ని ముఖ్య పట్టణాలకు విస్తరించిన జాతీయ రహదారులను ఆయా ముఖ్య పట్టణాలకు ఒక పక్కగా వలయ రహదారులను ఏర్పాటు చేస్తున్నాము. దాంట్లో భాగంగానే ఈ ముఖ్య పట్టణాలు కవర్ అవబోతున్నాయి. శ్రీనివాస్ గౌడ్ గారు అడిగినట్లుగా మహబూబ్‌నగర్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారిమీద ఒత్తిడి తీసుకొచ్చి అక్కడ ఉండే ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని రూ.96 కోట్లు మంజూరు చేశాము. ఆ ప్రాంతంలో ఒక పక్కన NH 167 ఉన్నది. ఏదో ఒక రకంగా దానిని కవర్ చేయాలని ప్రతిపాదించాం, ఆ రకంగానే భూసేకరణ చేస్తామని తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లోని ప్రధాన రహదారికి కూడా ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి రూ.30 కోట్లు మంజూరు తెచ్చుకున్నాము. సదరు టెండర్లు వివిధ కారణాలతో వాయిదా పడుతున్నాయి. నేషనల్ హైవేల ఇఎన్‌సిని కూడా ఢిల్లీకి పంపించి ఆ టెండర్లను ఫైనల్ చేసుకొని రమ్మని చెప్పాము. త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి పువ్వాడ అజయ్ కుమార్ గారు అడిగారు. అక్కడ కూడా రెండు నేషనల్ హైవేలు సూర్యాపేట – అశ్వారావుపేట, కోదాడ – మహబూబాబాద్ మంజూరయ్యాయి. ఈ రెండింటినీ ఒక పక్కన వలయ రహదారులుగా తీసుకొని రూ.206 కోట్లతో దానిని కూడా మంజూరు చేశాము. అలైన్‌మెంట్ ప్రపోజల్ గురించి వీరయ్య గారు కూడా అడిగారు. నిజంగా జాతీయ రహదారులు, ఔటర్ రింగురోడ్డుల వల్ల వాటి ప్రతిభ పెరగాలని, అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రయత్నం వల్లనే రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు ఆ చుట్టుపక్కల అభివృద్ధి చేయడానికి పూనుకుంటున్నారు. డిపిఆర్ పూర్తి కాగానే ఆ భూసేకరణ వివరాలను గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

అదే విధంగా రమేష్ గారు అడిగిన అంశానికి సంబంధించి మొన్ననే ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. ఆ రహదారులు కూడా ఈ పట్టణం మాదిరిగానే వరంగల్ పట్టణానికి కూడా 69 కిలోమీటర్లు అరుణాపురం, సింగాపురం మధ్య 17.7 కిలోమీటర్లు రూ. 669.50 కోట్లతో మంజూరు చేశాము. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ చేపట్టాం. సింగారం - ఆరేపల్లి క్రాస్ రోడ్డు 21.36 కిలోమీటర్లు, అదే విధంగా ఆరేపల్లి క్రాస్ రోడ్డు నుంచి కరుణాపురం వరకు 29 కిలోమీటర్లు, హైదరాబాదు - వరంగల్ NH -'163 జాతీయ రహదారిలో భాగంగా చేపట్టడం జరిగింది.

జీవన్ రెడ్డి గారు అడిగిన సమస్య వాస్తవానికి జగిత్యాల – కరీంనగర్ - వరంగల్ రహదారిలో ఏర్పడింది. మొన్ననే భగీరథ పైపులైన్‌లు రైట్ ఆఫ్ వే చూపించిన తరువాత ఇది ఫోర్‌లేన్

అవుతుందనే ఉద్దేశం లేకుండా కొంత చేసిన మాట వాస్తవం. రాష్ట్ర ప్రభుత్వం తరపున నెగోషియేట్ చేస్తున్నాము. అయినా అది కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక పక్కనే జాతీయ రహదారులకు భూసేకరణ చేయమని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మేం అభ్యర్థిస్తున్నాము. వాళ్ల ఉద్దేశంలో చెట్లు ఉన్నాయి కాబట్టి వాటిని నాశనం చేయొద్దనే ఉద్దేశంతో రోడ్డుకు ఒకవైపు నుంచే భూసేకరణ చేసి ఇంకొక పక్కన చెట్లు యథావిధిగా ఉంచమని ఆదేశించింది. దానిని కూడా రివైజ్ చేయమని జీవన్‌రెడ్డి గారు అడిగిన విషయం గురించి ఇబ్బంది ఉన్నదని భావించే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది. సదరు అంశం పరిశీలనలో ఉన్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MADAM DY.SPEAKER:- Q .No.12(2703)
Minister for Roads & Buildings.

## గ్రూప్ ఐఐ పరీక్షలలో అవకతవకలు

ప్రశ్న నెం. 12(2703)

సర్వశ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి), డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి :– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇటీవల నిర్వహించిన గ్రూప్ -II పరీక్షలలో అనేక అవకతవకలు జరిగాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) గతంలో గ్రూప్ -II పరీక్షలలో ఒ.ఎం.ఆర్ షీట్ కోడింగ్, డీకోడింగ్ వ్యవస్థ అమలులో లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) సదరు అవకతవకలపై హైకోర్టులో కేసును దాఖలు చేసిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు):–
అ) లేదండీ

ఆ) గతంలో టిఎస్‌పిఎస్ ఎటువంటి గ్రూప్ -II పరీక్షలను నిర్వహించనందున, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ కేసులను దాఖలు చేయడమయింది.

ఈ) ఆరోపణలన్నింటినీ నిరాకరిస్తూ కమిషను కౌంటరు అఫిడవిట్లు దాఖలు చేసింది. ఎంపిక చేసిన అభ్యర్థుల ధృవపత్రాలను తనిఖీచేసి, జాబితాను సమర్పించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులలో ఆదేశించింది. తదనుసారంగా, కమిషన్ ధృవపత్రాల తనిఖీని చేపట్టి జాబితాను సమర్పించింది.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ :-** అధ్యక్షా, గ్రూప్ -II కి సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా లక్షలాది మంది యువకులు ఏదైతే నీళ్లు, నిధులు, నియామకాల పేరిట ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వారికి ఉద్యోగాలు వస్తాయని వేచి చూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు మొట్టమొదటిసారి వచ్చిన అతి పెద్ద నోటిఫికేషన్ గ్రూప్ -II నోటిఫికేషన్. ఈ ప్రభుత్వం 2015 డిసెంబర్‌లో అంటే తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన ఏడాదిన్నర తరువాత అయినా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని 439 గ్రూప్ -II ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి సంబంధించి ఉన్నటువంటి వేకెన్సీస్ చూస్తే 439 కంటే ఎక్కువనే ఉన్నాయి. కాబట్టి ఖాళీలన్నింటిని ఒకేసారి భర్తీ చేస్తే ఎక్కువ మందిని అకామడేట్ చేయగల్గుతామని అటు విద్యార్థుల తరపున, యువకుల తరపున రాజకీయ పక్షాల తరపున మేం కూడా అనేక రకాల విజ్ఞప్తులు, ఆందోళనలు చేసిన తరువాత మళ్లీ 2016 సెప్టెంబర్ మాసంలో సుమారు 1032 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ రాగా లక్షలాధి మంది నిరుద్యోగులు అప్లై చేసుకున్నారు. దాదాపు 7 లక్షలా 89 వేల 108 మంది అప్లై చేసుకున్న నిరుద్యోగ యువకులు నా తెలంగాణ రాష్ట్రంలో నాకు ఉద్యోగం వస్తుంది, నేను ఆశించిన ఆకాంక్షలు నెరవేరుస్తాననే ఆలోచనతో 7 లక్షలా 89 వేల 108 మంది అప్లై చేసుకోగా దాంట్లో పరీక్షకు హాజరయింది దాదాపు 5 లక్షలా 17వేల మంది మాత్రమే. పరీక్ష రిజల్ట్స్ వచ్చే క్రమంలో జరిగినటువంటి అనేక అవకతవకలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావడం జరిగింది. సదరు విషయానికి సంబంధించి గౌరవ మంత్రిగారు సమాధానమిస్తూ ఎటువంటి అవకతవకలు జరగలేదని సమాధానమిచ్చారు. ఏపిపిఎస్సీకి సంబంధించిన అధికారి వాణి ప్రసాద్ సెక్రటరీ గారు రిటన్‌గా ప్రెస్‌నోట్ ఇచ్చిన డాక్యుమెంటును గౌరవ మంత్రి గారికి పంపిస్తాను. కోడింగ్, డీకోడింగ్‌లో గానీ లేదంటే వైటెనర్ ఉపయోగించడంలో గానీ కరెక్షన్‌లు చేయడంలో గానీ అవకతవకలు జరిగిన మాట వాస్తవమని అధికారికంగా ఏపిపిఎస్సీ కార్యదర్శి వాణి ప్రసాద్ ఇచ్చిన ప్రెస్‌నోట్‌ను సభాపతి గారి ద్వారా గౌరవ మంత్రిగారికి పంపిస్తున్నాను. ఈ అవకతవకల గురించి కోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. ఎనిమిది లక్షల మంది విద్యార్థులు అంటే ఎనిమిది లక్షల కుటుంబాలు నా కొడుక్కో, కూతురుకో ఉద్యోగం వస్తుంది, ఉద్యోగం వస్తే మా కుటుంబానికి ఆసరాగా ఉండటమే కాకుండా వారి జీవితాల్లో మార్పు వస్తుందని ఆలోచన చేసిన కుటుంబాలన్నీ వేచి చూస్తున్న సందర్భంలో Writ Petition No.3862/2017 దాఖలు కాగా దానికి ప్రభుత్వం తరపున కూడా రెస్పాండ్ అయి ప్రభుత్వం తరపున టిఎస్‌పిఎస్సీ సమర్పించిన కౌంటర్‌లో కూడా స్పష్టంగా రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 318 మరియు 320 ప్రకారంగా ఏవైతే రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు తీసుకోవాల్సిన చర్యలు ఉన్నాయో, నియమ నిబంధనలు ఉన్నాయో .......

**10.30 ఉ.** ఈ రోజు ఈ సివిల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ విధానంలో ఏజెన్సీలు పాటించవలసిన అనేక నియమనిబంధనలకు సంబంధించి 1925 సివిల్ సర్వీసెస్ యాక్టు ప్రకారమే టిఎస్‌పిఎస్సి

లేదా ఏ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయినా పని చేయవలసి ఉంది. అవన్నీ వయలేట్ అయ్యాయని, వయలేట్ జరిగిన మాట వాస్తవమని అడిషనల్ సెక్రటరీ టిఎస్‌పిఎస్‌సి సెక్రటరి గారు కౌంటర్ కూడా ధాఖలు చేసినప్పటికీ, ఇంత జరిగినప్పటికీ కూడా ఎలాంటి అవకతవకలు జరగలేదని, చాలా పారదర్శకంగా జరుగుతోందని, 8 లక్షల మంది అభ్యర్థుల జీవితాల్లో ఆందోళన లేదు, ఆవేదన లేదు, ప్రశాంతంగా ఉందని ఏరకంగా చెప్పగల్గుతారని ప్రశ్నిస్తున్నాను.

నేను మరియు ఇక్కడ ఉన్న అనేక మంది యువకులు బబ్లింగ్ విధానంలో పరీక్షలు రాశారు. ఏపిపియస్‌సి భవంతిలో టిఎస్‌పిఎస్‌సి మరియు ఎపిపిఎస్‌సిల కార్యాలయాలు ఉన్నాయి. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన ఓఎమ్ఆర్ షీట్ మరియు ఏపిపియస్‌సి ముద్రించే ఓఎమ్ఆర్ షీట్‌లు వేరువేరుగా ఉన్నాయి. పోటీ పరీక్షల ప్రపంచ చరిత్రలో ఓఎమ్ఆర్ షీట్ గతంలో ఈ విధంగా లేదు. నేను కూడా పోటీ పరీక్షలు రాశాను. (బబ్లింగ్ షీట్‌ను చూపిస్తూ) అభ్యర్థి పూర్తి వివరాలు ఒక వైపు మరియు మార్కులు మరొక వైపు ఉంటాయి. ఈరెండు వైపుల బార్ కోడ్ ఉంటుంది, మరియు డీవియేషన్ కూడా ఉంటుంది. నాణ్యత కానీ, భద్రత కానీ లేకుండా ఇచ్చిన ఓఎమ్ఆర్ షీట్‌లోనే అనేక అవకతవకలు జరగడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు కోర్టుకు వెళ్లిన మాట వాస్తవం. ఈ పొరపాట్లని గమనించి కోర్టు మొట్టికాయలు వేసిన తరువాత, ఈ మధ్య కాలంలో టిఎస్‌పిఎస్‌సి ద్వారా జరిగిన రెసిడెన్షియల్ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో గత తప్పులను దిద్దుకోవడం జరిగింది. గతంలో తప్పు జరిగిందనే విషయాన్ని గ్రహించి టిఎస్‌పియస్‌సి ఆ తప్పులను సరిదిద్దుకోవడం జరిగింది. టిఎస్‌పిఎస్‌సి కార్యాలయానికి అపోజిట్‌లో ఉన్న ఎపిపియస్‌సి వారు ఈ మధ్య కాలంలో రిక్రూట్‌చేసిన పరీక్షల్లో మాత్రం రెండు వైపుల బార్ కోడ్ డిజైడ్ చేసినవి ఉపయోగించడం జరిగింది. కేవలం బబ్లింగ్ విషయంలోనే కాకుండా కోడింగ్, డీకోడింగ్‌లో ఓఎమ్ఆర్ ట్యాంపరింగ్ అయింది. వైట్నర్ విషయంలో..... రిక్రూటింగ్ ఏజెన్సీలు నేను చెప్పిన నియమనిబంధనలను పాటించి, లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన ఈ ఏజెన్సీలు పాటించాల్సిన నియమనిబంధనలను తుంగలో తొక్కిన విషయం వాస్తవమని అధికారికంగా కోర్టుకి సమర్పించిన అఫిడవిట్‌లో ఉంది. దాని ప్రకారం ఓఎమ్ఆర్ ట్యాంపరింగ్ జరిగింది.

ఈ రోజు నా అదృష్టం కొద్ది స్త్రీమూర్తిగా మీరు సభలో ఉన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేప్పుడు నా తల్లులను, చెల్లెళ్లను, అక్కలను మంగళసూత్రం కూడా తీసేయమని తీసేశారు. పది రోజుల క్రితం శుభకార్యం చేసుకొని గోరింటాకు పెట్టుకొని పరీక్షకు వస్తే గోరింటాకు పెట్టుకున్నందున పరీక్షకు రానివ్వమని పరీక్షను రాయనివ్వలేదు. బూట్లు వేసుకొని వచ్చిన వారిని కూడా పరీక్ష రాయనివ్వకుండా పంపేశారు. కానీ, వైట్నర్‌ని మాత్రం ..

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :–** ప్రశ్నలు అడగండి. మంత్రి గారి నుంచి సమాధానం రావాలనుకున్న అంశాలకి సంబంధించిన ప్రశ్నలు అడగండి.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్:–** అధ్యక్షా, నిరుద్యోగ యువకుల గురించి మాట్లాడుతుంటే ఈ రకంగా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :–** సైలెన్స్ ప్లీజ్. సంపత్ గారు మీరు ప్రశ్నలు అడగండి.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్:–** అధ్యక్షా, నేను సొంత కవిత్వం ఏమీ చెప్పడం లేదు. మాట్లాడిన ఏ పదం అయినా, చెప్పిన గణాంకాలకు ఆధారాలు, డాక్యుమెంటరి ఎవిడెన్స్ ఉన్నాయి. ఈ శాఖకు సంబంధించిన మంత్రి గారు చాలా అనుభవజ్ఞులు, వారికి అన్ని డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌లను పంపిస్తాను. ప్రతి అంశానికి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది. ఏదీ తప్పుగా మాట్లాడటం లేదు. మా సొంత చెల్లి కూడా పరీక్షకు వెళ్ళింది. మంగళసూత్రం అంశం వచ్చినందున, మీరు ఛైర్‌లో ఉన్నందున చెబుతున్నాను. దాదాపు ఈ రకమైన అవకతవకలు జరిగాయని యావత్ విద్యార్థి లోకం, నిరుద్యోగ యువకులు, ప్రధాన ప్రతిపక్షంగా మేము అంటున్నాము. కోర్టుకు అధికారికంగా సబ్మిట్ చేసిన డాక్యుమెంట్‌లో ఉన్న తరువాత కూడా లేదని కప్పిపుచ్చుకుంటున్నారు. ఈ రోజు 29 రాష్ట్రాల్లోనూ ఇటువంటి రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఉన్నాయి. అవి బాగానే పనిచేస్తున్నాయి. కానీ, తెలంగాణలో మాత్రమే ఎప్పుడూ అవకతవకలు జరుగుతున్నాయనే కళంకం, మచ్చ మన రాష్ట్రానికి రాకూడదనే నా ఉద్దేశ్యం. ఎమ్‌సెట్ ఎగ్జామ్ నిర్వహణలో అవకతవకలు ఉండటం వల్ల మరలా పరీక్షను నిర్వహించడం జరిగింది. దీనిలో తప్పేమి లేదు.(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :–** సంపత్ గారు ఇప్పటి వరకు అదనపు ప్రశ్న అడగలేదు, అదనపు ప్రశ్న అడగండి.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ :–** అధ్యక్షా, ప్రభుత్వానికి కూడా ఈ మూడున్నర సంవత్సరాల్లో అనేక తప్పిదాలు చేసి సరిదిద్దుకోవడం అలవాటై పోయింది. 7 లక్షల 89 వేల నిరుద్యోగ యువకుల కుటుంబాలు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. ఈ విషయం కోర్టులో ఉంది. అఫిడవిట్‌లపై అఫిడవిట్‌లు సమర్పిస్తున్నాము. బాధితులు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. నిరుద్యోగుల కళ్లల్లో కాంతులు చూద్దామని, వారి జీవితాల్లో మార్పులు తీసుకువద్దామని, మళ్లీ రీఎగ్జామ్ పెట్టాలని రాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాన నేను రెండు చేతులు జోడించి ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** సంపత్ గారూ, సూటిగా మీరు ప్రభుత్వాన్ని ఏమి అడగాలనుకుంటున్నారో అది అడగండి.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్:–** అధ్యక్షా, ఎగ్జామ్ పారదర్శకంగా లేదు, భద్రతా లోపాలు, కోడింగ్ మరియు డీకోడింగ్‌లో

సమస్యలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కొత్త పోస్టులు కూడా క్రియేట్ అయినందున మొత్తం కలిపి 2000 పోస్టులకు రీఎగ్జామ్ పెట్టండి. 2000 మందికి గ్రూప్2 ఉద్యోగం వచ్చినట్లైతే ఎన్నో జీవితాలు బాగుపడుతాయి, యువకులకు న్యాయం చేసిన వాళ్లమౌతాము అనే విషయాన్ని గ్రహించాలి. ఈ మధ్య కాలంలో వచ్చిన పోస్టులను కూడా కలిపి రీఎగ్జామ్ పెట్టండి. ఎమ్‌సెట్ వరకు ఎన్నో తప్పిదాలు చేస్తున్నాము, కప్పి పుచ్చుతున్నాము, ప్రభుత్వానికి అలవాటు అయిపోయింది. తప్పులు చేయడం కప్పి పుచ్చుకోవడం ..

(మైక్ కట్ చేయడం జరిగింది)

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యుడికి మరియు వివిధ పార్టీలకి విజ్ఞప్తి చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ టి. రామ్‌మోహన్ రెడ్డి మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది)

**మేడమ్ డిప్యూటి స్పీకర్ :–** బిఏసిలో ప్రతి ప్రశ్నకు 9 నిమిషాల సమయం కేటాయించడం జరిగింది. మీ సమయమంతా మీ సభ్యుడే మాట్లాడటం జరిగింది.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :–** అధ్యక్షా, గౌరవ సభ్యుడికి మరియు వివిధ పార్టీలకి విజ్ఞప్తి చేస్తున్నాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** మంత్రి గారు ఒక్క నిమిషం .

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యుడికి మరియు వివిధ పార్టీలకి విజ్ఞప్తి చేస్తున్నాను. లక్షలాది మంది జీవితాలకు సంబంధించిన అంశం.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** మంత్రి గారు ఒక్క నిమిషం.. రామ్‌మోహన్ రెడ్డి గారు సూటిగా మీరు ప్రశ్న అడగండి.

**శ్రీ టి. రామ్‌మోహన్ రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ విద్యార్థులు అమరులు కారాదని, యూపిఏ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి నేతృత్వంలో మనందరం కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత ఈ లక్షా ఏడు వేల ఉద్యోగాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గారు శాసనసభలో చెప్పారు. ఈ లక్షా ఏడు వేల ఉద్యోగాలకు క్యాలెండర్ ..

(మైక్ కట్ చేయబడింది)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** సబ్జెక్ట్ డీవియేట్ అవడం కరెక్టు కాదు కదా.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడాలనే ఉద్దేశం లేదని గౌరవ సభ్యుడికి మరియు వివిధ రాజకీయ పార్టీలకి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి ప్రకటనను అనుసరించి, టిఆర్ఎస్ పార్టీ వాగ్దానానికి అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం ఖాళీలు ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేస్తామని ఏదైతే చెప్పామో ఆ పద్ధతిలోనే, ఏ ఆందోళన లేకుండా, ఏ హర్తాళ్లు, ధర్నాలు లేకుండా వచ్చినటువంటి ఖాళీలన్నింటిని పూర్తి చేయడానికి, భారతదేశంలోనే అత్యున్నతమైన సంస్థగా టిఎస్‌పిఎస్‌సికి అవార్డులు రావడం జరిగింది. కార్యక్రమం కూడా నిజాయితీతో, నిబద్ధతతో జరుగుతోంది .

(ట్రెజరీ బెంచీల నుంచి బల్లలు చరిచారు)

మన రాజకీయ అవసరాలకోసమో, మన మనుగడ కోసమో, మన భవిష్యత్తు కోసమో అటువంటి ఆరోపణలు ఆ సంస్థపై చేస్తే తెలంగాణ ప్రజలు, యువత సహించదని మనవి చేస్తున్నాను. అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఛాలెంజ్‌ని తెలంగాణ ప్రభుత్వం స్వయంగా స్వీకరిస్తుంది. ఇది కోర్టులో ఉన్న అంశం. దీనిపై డిస్కషన్‌కే తావు లేదు. కానీ, గౌరవ సభ్యులు అడిగినందున వాస్తవాలను మీ ముందు ఉంచాలని చెప్పి పరిమితంగా తీసుకున్నాము. ఏపిపిఎస్‌సిలోని అవకతవకలో కానీ ఇంకో కెపిఎస్‌సి మీద అవకతవకలో చెప్పాలనుకోవడం లేదు. ఇతర రాష్ట్రాల మీద నిందలు వేయాలనో, ప్రక్క రాష్ట్రాల్లోని అవకతవకలను బయట పెట్టాలనో ఈ రాష్ట్రానికి కోరిక లేదు. కానీ, ఒక్కటే ఛాలెంజ్ చేయదల్చు కున్నాము.

తెలంగాణ టిఎస్‌పిఎస్‌సి నిజాయితీగా, నిర్భీతిగా, నిబద్ధతతో పని చేస్తోంది. అవకతవకలు జరగలేదని చెప్పడానికి సాహసిస్తున్నాము. అటువంటిది జరిగితే ఈ ప్రభుత్వం భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెబుతుంది. గతంలో జరిగిన గ్రూప్2లో ఏమాత్రం అవకతవకలు జరగలేదు. కన్ఫ్యూజన్స్ ఉన్నాయి. కొంత మంది ఈ రాష్ట్రప్రభుత్వంపై అనేక రకములైన కేసులు వేసి అభివృద్ధి నిరోధకులుగా, అభివృద్ధి జరగకూడదని ఆశిస్తున్నారో దానికనుగుణంగా చేసిన రిట్‌పిటిషన్‌లు తప్ప, అభ్యర్థులు కాదు, సభ్యులు కాదు, పరీక్ష రాసినవారు కాదు. ఎన్ని లక్షల మంది పరీక్ష రాశారో వారందరికి వాళ్ల జవాబు పత్రాలకి సంబంధించిన కార్బన్‌లెస్ పేపర్ వాళ్ల దగ్గరే ఉంది. వాళ్లు మరలా వెరిఫై చేసుకోవచ్చు. కోర్టు ఆదేశించినందున కోర్టుకి వివరాలన్నింటిని దాఖలు చేశాము. కోర్టు కూడా మీరు పరిశీలన చేసుకోండి, వివరాలు సమర్పించండి అని చెప్పారు. ఆ లిస్ట్ కూడా సబ్మిట్ చేశాము.

**10.40 ఉ.** సభ్యులు సంపత్ కుమార్ గారు చెప్పినదాని ప్రకారం డీకోడింగ్ విధానం, పాత పేపర్ల అంశం ఆయనగారూ చూపించారు. నేను కూడా చూపిస్తున్నాను. (పాత సమాధానాల పత్రం సభకు చూపిస్తూ) పాత సమాధానాల పత్రం ఉన్నదాని ప్రకారం స్కాన్ చేసేటప్పుడు బయోడేటాను ఒకసారి, సమాధానాల షీట్‌ను ఒకసారి స్కాన్ చేసిన తరువాత డీకోడింగ్ చేయాల్సి వస్తుంది. కానీ, కొత్తగా వచ్చిన టెక్నాలజీ ద్వారా ఆ విధంగా కాకుండా, ఒకే పేపర్ మీద పైన బయోడేటా, క్రింద సమాధానాల పత్రం ఇచ్చాము. ఈ విధంగా చేయడం వలన ఒకేసారి స్కానింగ్ అయిపోతుంది. మాన్యువల్‌గా చేయాల్సిన అవసరం లేదు. టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను అవాయిడ్ చేయాలి. అత్యున్నతమైన ప్రమాణాలతో మానవునికి

సంబంధం లేకుండా స్కానింగ్‌లోనే రిజల్ట్ వచ్చేస్తుంది. యు.పి.పి.ఎస్.సి., నీట్‌వంటి అన్ని అభివృద్ధి చెందిన సంస్థలు భారత దేశవ్యాప్తంగా ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఉపయోగించాము. పాత పద్ధతి ద్వారా మనుషులు సమాధాన పత్రాన్ని చించాలి, ఆ ప్రక్క ఒకసారి, మరో ప్రక్క ఇంకో సారి స్కాన్ చేయాల్సినందు వలన నెలల తరబడి డిలే అవుతున్న కారణంగా కొత్త పద్ధతిని ప్రవేశ పెట్టిన మాట వాస్తవం. ఈ బయోడేటాకు సంబంధించి కొంత మంది విద్యార్థులు వైట్‌నర్‌తో దిద్దిన పేపర్ల విషయంలో హైకోర్టు మమ్మల్ని ఆదేశించింది. పరిపూర్ణంగా ఆ పేపర్లన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించింది. హైకోర్టు యొక్క ఆదేశాలకు అనుగుణంగా రికార్డులన్నింటినీ పరిశీలించి హైకోర్టుకు సమర్పించడం జరిగింది. కాబట్టి, ఆ సంస్థను గాని, గౌరవ సభ్యులను గాని అనుమానిస్తే తెలంగాణ యువత బాధ పడుతుంది. తెలంగాణ యువతకు మేలు జరగబోతోంది. హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన వెంటనే రిజల్ట్ ఇచ్చి యువతకు న్యాయం చేస్తాము. ప్రస్తుత టర్మ్‌లో లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. అందుకు అనుగుణంగానే 2015 నుండి ఆగస్ట్ 2017 సంవత్సరం వరకు 27,660 నోటిఫికేషన్లు ఇచ్చాము. ఇవి కాక పోలీసు శాఖలో 37,820, విద్యుత్ శాఖలో 13,000, విద్యా శాఖలో 12,500, సాంఘిక సంక్షేమ శాఖలో 12,436, వైద్య ఆరోగ్య శాఖలో 8347, సింగరేణి సంస్థలో 7,485, ఆర్టీసీ సంస్థలో 3,950, పంచాయతీరాజ్ శాఖలో 3651 పోస్టులను భర్తీ చేయబోతోంది. లక్ష పోస్టులను భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చింది కానీ, లక్షా పన్నెండు వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నాము. తెలంగాణ యువత ఏదైతే ఆశించిందో, ప్రభుత్వం ఏదైతే సంకల్పం చేసిందో, ఆ విధంగా ప్రతి ఖాళీని పూర్తి చేసి మా వాగ్దానాన్ని నిలుపుకునే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి, ఈ సంస్థను అనుమానించవద్దు. ఈ అంశం హైకోర్టులో ఉంది. కాబట్టి, హైకోర్టు ఆదేశానుసారం గ్రూప్–2 రిజల్ట్ ప్రకటిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం

ప్రశ్న నెం. 13 (2812)

సర్వశ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):– గౌరవనీయులైన ఇంధన, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద ప్రభుత్వం స్కాలర్‌షిప్ మొత్తాన్ని పెంచిన విషయం వాస్తవమేనా;

ఆ) రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

ఇ) ఇప్పటి వరకు దాని నిమిత్తం ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత;

ఈ) ఆ వివరాలేమిటి?

ఇంధన, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి):– అ) అవునండీ.

ఆ) పథకం క్రింద ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన విద్యార్థులు 496.

ఇ) ఇప్పటి వరకు ఎస్.సి.ల కోసం రూ.36.28 కోట్ల మొత్తాన్ని, ఎస్.టి.ల కోసం రూ.9.85 కోట్లను ఖర్చు చేయడమయింది.

ఈ)

| సంవత్సరం | విద్యార్థుల సంఖ్య | | మొత్తం (రూ.కోట్లలో) | |
|---|---|---|---|---|
| | ఎస్.సి. | ఎస్.టి | ఎస్.సి. | ఎస్.టి. |
| 2014-15 | 77 | 30 | 5.90 | 1.30 |
| 2015-16 | 142 | 42 | 11.39 | 2.75 |
| 2016-17 | 113 | 24 | 10.02 | 2.70 |
| 2017-18 | 41 | 27 | 8.97 | 3.10 |
| మొత్తం | 373 | 123 | 36.28 | 9.85 |

**శ్రీ గువ్వల బాలరాజు:–** అధ్యక్షా, ఓవర్‌సీస్ స్కీమ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థులు ఇతర దేశాల్లో చదువుకోవడం తెలంగాణ రాష్ట్రానికి, మాకు ఎంతో గర్వకారణంగా ఉంది. గతంలో 10లక్షల రూపాయలు మాత్రమే ఓవర్‌సీస్ పథకం క్రింద విద్యార్థులకు అందేది. ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదం వల్ల 20లక్షల రూపాయలు చెల్లిస్తూ, పేద విద్యార్థులు ఇతర దేశాల్లో చదువుకునే గొప్ప భాగ్యాన్ని కలిగించడం జరిగింది. అందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వివిధ రకాల పద్ధతుల ద్వారా యువత తల్లిదండ్రులు తమ ఆదాయాన్ని పెంచుకున్నప్పటికీ ఖర్చు కూడా అదే మాదిరిగా పెరుగుతోంది. కాబట్టి, ఇన్‌కమ్ లిమిట్‌ను పెంచే అవకాశమేమైనా ఉంటే ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా ఇతర దేశాల్లో డిగ్రీ చదువుకోవాలనుకునే విద్యార్థులకు 60శాతం కంటే తక్కువకు తగ్గించే అవకాశం ఏమైనా ఉందా? విద్యార్థులకు చదువుకునే శ్రద్ధ ఉన్నప్పటికీ గత పాలకులు, ప్రభుత్వాల కారణంగా మార్కుల శాతం విషయంలో కొంత వెనుకబడ్డారు. కానీ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల మధ్య చదువుకోవాలనే అపారమైన శ్రద్ధ కలిగింది. అయినప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం వలన పేదరికం అదే మాదిరిగా ఉంది. మార్కుల శాతం తగ్గించినట్లైతే ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. కాబట్టి, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను.

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 20లక్షల రూపాయలు అనేది చాలా మంచి కార్యక్రమం. దళితుల గురించి ఇంత గొప్పగా ఆలోచిస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులకు మా దళిత జాతి పక్షాన, ఈ శాసన సభ వేదికగా మీ ద్వారా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు అడిగినట్లుగా మార్కుల శాతం తగ్గించే విషయం ఆలోచించాలి. దానికి తోడుగా యు.కె., యు.ఎస్., సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా వంటి ఐదు దేశాలకు మాత్రమే పరిమితమై ఉన్నటువంటి స్కీమ్‌ను మిగతా దేశాలకు కూడా కొనసాగిస్తే దళిత విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుంది కాబట్టి, దానికి సంబంధించిన స్పష్టత ఏమైనా ఉన్నదా, ఈ విషయంపై భవిష్యత్తులో ఏమైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదా అనే విషయంపై కూడా స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి :–** అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలరాజు గారు, గాదరి కిషోర్ గారు అడిగినట్లుగా ఈ అంశం ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది. వాస్తవానికి గతంలో . . . . .

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):–** అధ్యక్షా, దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మైనారిటీలు అందరికీ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలంటే డబ్బులు సరిపోవు. గతంలో కూడా చాలా లిమిటెడ్‌గా 10లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. కానీ, స్కాలర్‌షిప్ పొందిన వారి సంఖ్య కూడా చాలా తక్కువగా ఉండేది. కానీ, ఇప్పుడు ఎంత మందికి స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలంటే అంతమందికి ఒక క్రైటేరియా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం గాని, ఏ రాష్ట్ర ప్రభుత్వం గాని ఇవ్వని విధంగా రూ.20లక్షలు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ఇస్తున్నాము. దళిత విద్యార్థులకైతే అంబేద్కర్ గారి పేరుతోనూ, బీ.సీ. విద్యార్థులకైతే పూలేగారి పేరుతోనూ, ఈ విధంగా రకరకాల పేర్లతో ఈ వర్గాలన్నింటినీ కవర్ చేయడం జరుగుతోంది.

**10.50 ఉ.** వీటికి మంచి ప్రోత్సాహం వుంది, చాలా మంది సంతోష పడుతున్నారు. కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో కొంతమంది అమ్మాయిలకు ఒకటి, అర మార్కులు తక్కువ వచ్చినప్పుడు, ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకున్నప్పుడు నేను స్వయంగా వాటిని మంజూరు చేయడం జరుగుతోంది. విద్యార్థులకు సంబంధించి particularly weaker sections వారి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

మరో విషయమేమంటే, నిరుద్యోగులకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెప్పారు.నేను ఆ ప్రశ్న గురించి మాట్లాడుతున్నాను. డెఫినెట్‌గా ప్రభుత్వంలో అవకాశం వున్నన్ని ఉద్యోగాలు కల్పిస్తాము. గతంలో ఎవరేమి చేశారనే విషయాలపై కాంగ్రెస్ పార్టీ చరిత్ర రికార్డులు కూడా వున్నాయి. ఎవరు ఎన్ని చేసిన రాష్ట్రంలో ఉద్యోగుల సంఖ్య దాదాపు నాలుగు లక్షల వరకు వుంది. 70 సంవత్సరాల చరిత్రలో అంతకు మించి ఏ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదు. మా ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు మాత్రమే అవుతోంది. నా రిక్వెస్ట్ ఏమిటంటే, గౌరవ సభ్యులు ఏ విషయాల్లోనైనా నిర్మాణాత్మకమైన పంథాల్లో సూచన చేస్తే డెఫినెట్‌గా ప్రభుత్వం వాటిని తీసుకోవడానికి సిద్ధంగా వుంది. కాని బాధ కలిగించే విషయమేమంటే, టి.ఎస్.పి.ఎస్.సికి ఛైర్మన్‌గా వున్న వ్యక్తి ఒక దళిత సోదరుడు, ఆయన ఓపెన్ యూనివర్సిటీలో పని చేసి అనుభవమున్న వ్యక్తి. ఆయన మన రాష్ట్రానికి తెచ్చిన గౌరవం ఏమంటే, India లో youngest State అయినప్పటికీ, యూ.పి.ఎస్.సి ఆయన ప్రతిభను, సంస్కరణలను గుర్తించి వారిని మొట్టమొదటిసారిగా అభినందించింది. గత చరిత్రలో ఆంధ్రప్రదేశ్‌కి ఎన్నడూ రాలేదు. Because of Prof. Ghanta Chakrapani's contribution he has been appointed as the Chairman of the UPSC Standing Committee.

(సభలో హర్షధ్వానాలు)

ఆయన్ని అభినందించడం పోయి, నిందిస్తే అది డీమోటివేషన్ కాదా అధ్యక్షా. ఇటువంటి చర్యలు దయచేసి వద్దండి. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేసే విషయంలో ఏదో మూట కట్టుకోవాలన్నట్లు, వాటికోసం సోనియా గాంధీ పేరు సభలో తీస్తూ అమరులు అని మాట్లాడడం, అవన్నీ పని చేసే కాలం కాదిది. అవన్నీ ఓల్డ్ పాలిటిక్స్, అటువంటి పాలిటిక్స్ ఇప్పుడు పనిచేయవు. ఈ రోజు సోషల్ మీడియా ద్వారా నిజాలన్నీ అందరికీ తెలుస్తాయి. ఏ విషయాలు ఎవరికీ తెలవకుండా లేరు. కనుక ఇప్పటికైనా ఇటువంటి ప్రయత్నాలు మానుకుని, ఒక పద్ధతిలో standardized గా, చక్కగా వ్యవహరిద్దాము. ఏ ప్రభుత్వంలోనైనా ఇంత పెద్ద వ్యవస్థను నడుపుతున్నప్పుడు ఎక్కడో ఒక దగ్గర, ఒక అధికారి వల్ల పొరపాట్లు జరుగుతాయి. వాటిని రెక్టిఫై చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. అంతే తప్ప ఇటువంటి విషయాలపై ప్రభుత్వాన్ని ఎత్తిచూపుతూ మాట్లాడే భాష ఏమిటి, ఈ విధంగా మాట్లాడితే గౌరవం లభిస్తుందా? ఎప్పుడైనా మంచిగా మాట్లాడేవారి విలువ వేరే వుంటుంది, ఇంకో రకంగా మాట్లాడే వారి విలువ వేరే విధంగా వుంటుంది. సభ్యులు గౌరవాన్ని, స్థాయిని పెంపొందించుకోవాలి. పార్లమెంటరీ డెమోక్రసీలో వారి స్టేచర్ పెంచుకునేందుకు చక్కటి మార్గాలు వుంటాయి, కాని ఈ విధంగా ఒక రోజుకో, ఒక పూటకో మాట్లాడితే ఆనందం వుంటుంది తప్ప, అది గొప్పదనం కాదు. గౌరవ మంత్రి గారు ఈ విషయాలు తెలియజేశారు, నేను మరల వాటిని చెబుతున్నాను. We are committed to fill up 1,12,000 vacancies in the Government. We are totally committed to that. గోల్కొండలో ఇండిపెండెన్స్ డే రోజు చెప్పినట్లు ఒక లక్షా, 12వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాము. ఉన్న వాటికంటే వెయ్యి ఉద్యోగాలు ఎక్కువ ఫిల్ చేస్తాము తప్ప తక్కువ చేయమని తెలియజేస్తున్నాను.

విద్య విషయంలో, స్కాలర్‌షిప్ విషయంలో ఆవాసీయ విద్య, నీతిఆయోగ్ వారు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. దానిని మన రాష్ట్రం మొదలుపెట్టి విప్లవం తెచ్చాము. మన రాష్ట్రాన్ని మోడల్ తీసుకుని, ఒక విద్యార్థిపై ఒక లక్షా, 20వేలు ఖర్చు పెట్టే క్వాలిటీ విద్యను అందిస్తున్నది. ఒక దళిత ఐ.పి.ఎస్ అధికారి ప్రవీణ్ గారు పని చేస్తున్నందున అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. దానిని మైనారిటీలో కాని, బి.సిలో కాని, ట్రైబల్స్‌లో కాని, ఇంప్లికేట్ తీసుకుని ముందుకు వెళుతున్నాము. చెప్పిన దానికి మేము కట్టుబడి వున్నామనే దానికి డెఫినెట్‌గా రేపో లేదా ఎల్లుండి ఎస్.సి, ఎస్.టి బిల్లు, స్పెషల్ కాంపోనెంట్ తెచ్చిన తరువాత ఎంత డబ్బును ఇచ్చాము, ఖర్చు చేశామనే విషయాలపై, పైసా పైసా లెక్కను చూపే దాదాపు లక్ష పేజీలు ఉండే పెన్ డ్రైవ్‌ను ఇవ్వబోతున్నాము. That is the commitment of the Government towards the weaker sections.

## హరిత హారం కార్యక్రమం

ప్రశ్న నెం. 14(2797)

సర్వశ్రీ మనోహర్ రెడ్డి దాసరి (పెద్దపల్లె), రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ), గువ్వల బాలరాజు (అచ్చంపేట):- గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు నాటిన మొక్కల సంఖ్య ఎంత;

ఆ) నాటిన మొక్కలను సంరక్షించడానికి తీసుకున్న చర్యలేమిటి;

ఇ) ప్రజలలో సదరు కార్యక్రమం గురించి అవగాహన కల్పించి, సదరు కార్యక్రమంలో వారు పాల్గొనేలా చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

అటవీ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- అ) సుమారు 81.32 కోట్ల మొక్కలు.

ఆ) (i) మొక్కలకు నీరు పోసి, సంరక్షించడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్లకు ట్రీ గార్డులను సమకూర్చడమవుతున్నది.

(ii) కార్యక్రమాన్ని పర్యవేక్షించడం కోసం గ్రీన్ బ్రిగేడ్లను కూడా ఏర్పాటు చేయడమయింది.

(iii)నాటిన మొక్కల మనుగడను పర్యవేక్షించేందుకు జియో–రిఫరెన్సింగ్ నిమిత్తం అధునాతన సాంకేతికతను ఉపయోగించడమవుతున్నది.

ఇ) సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారాన్ని చేపట్టడమయింది. స్థానిక స్థాయిలలో అవగాహన కల్పించేందుకు, ప్రజాప్రతినిధులు, హరిత రక్షణ కమిటీలు, స్థానిక స్టేక్ హోల్డర్లు, అధికారులతో మండల, జిల్లా స్థాయిలో సమావేశాలను నిర్వహించడమయింది. కళాజాత బృందాలు మారుమూల ప్రాంతాలలో కళాజాత కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

**శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:–** అధ్యక్షా, ప్రశ్నపై మాట్లాడేందుకు సమయాన్ని కేటాయించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు గొప్ప దార్శనికతతో తెలంగాణ అభివృద్ధిలో భాగంగా అన్ని వృత్తులు బాగు పడాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలనే దానికి ప్రకృతికి అవినాభావ సంబంధం వుంటుంది. కనుక ఆ ప్రకృతి సమతౌల్యం కొరకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా హరితహారం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మన రాష్ట్రంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని అమలు చేసే క్రమంలో, హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాల వారిగా ఎన్ని మొక్కలు నాటారు? వాటికి జియో–టాగింగ్ పూర్తి స్థాయిలో ఎంత వరకు జరిగింది? మొక్కల్ని కాపాడడానికి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలు ఏమిటి? జిల్లాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి? హరిత బ్రిగేడ్‌లు ఎన్ని ప్రారంభించారు? వీటిలో ఎన్ని చురుకుగా పని చేస్తున్నవి? ఇప్పటి వరకు నాటిన మొక్కల్లో న.రే.గా ద్వారా నాటిన మొక్కలెన్ని? వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికి వున్నాయి? న.రే.గా ద్వారా ఖర్చు పెట్టిన డబ్బులెన్ని? ఇతరత్రా ఇన్‌స్టిట్యూషన్ల ద్వారా ఖర్చు పెట్టిన డబ్బులెన్ని? బ్రతకని మొక్కలపై ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా, అనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.00 ఉ.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు మనోహర్ రెడ్డిగారు అడిగినట్లు, ఇప్పటివరకు ఎన్.ఆర్.ఇ.జి.యస్ నిధులు, రాష్ట్రప్రభుత్వం "కాంపా" నిధులు మొత్తం అన్ని కలిపి రెండు వేల ఎనిమిది కోట్ల రూపాయలు ఇప్పటి వరకు ఖర్చు చేయడం జరిగింది. ఈ రోజు ఎన్.ఆర్.ఇ.జి.యస్. ద్వారా సమారుగా పదమూడు వందల కోట్ల రూపాయలతో మొక్కలను నాటడం జరిగింది. రూరల్ డెవలప్‌మెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ల ద్వారా నాటిన మొక్కల్లో ఇప్పటి వరకు సుమారుగా 65శాతం మొక్కలు బ్రతకడం జరిగింది. ఎవెన్యూ ప్లాంటేషన్ ద్వారా 95శాతం మొక్కలు బ్రతికాయి. అలాగే బ్లాక్ ప్లాంటేషన్, హోమ్ షెడ్ ప్లాంటేషన్ వంటి రకరకాల ప్లాంటేషన్లు వేయడం జరిగింది. ఈ రోజు నెంబర్ వన్‌గా ఎవెన్యూ ప్లాంటేషన్ ఉన్నది. ఎవెన్యూ ప్లాంటేషన్‌ను రోడ్డుకు ఇరుప్రక్కల వేశాము. సుమారుగా 95శాతం మొక్కలు బ్రతికాయి. రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, మిగతా డిపార్ట్‌మెంట్‌లు, మా ఫారెస్ట్ శాఖ మూడు సంవత్సరాల్లో నాటిన మొక్కల్లో 65శాతం మొక్కలు బ్రతికి ఉన్నాయి. ఈ సంవత్సరం అన్ని డిపార్ట్‌మెంట్‌ల్లో 95శాతం ఈ కార్యక్రమాన్ని చేపట్టాము, వర్షాలు సక్రమంగా పడ్డాయి. 95శాతం ఈ సంవత్సరం మొక్కలు బ్రతికున్నాయని సర్వే రిపోర్టు ద్వారా తెలిసింది. ఈ సంవత్సరం ముప్పై నాలుగు కోట్ల మొక్కలను నాటాము. దానికి సమారుగా రూ.19కోట్లు నుంచి

రూ.20కోట్లు ఖర్చు అయింది. పూర్తి స్థాయిలో ముప్పై నాలుగు కోట్ల మొక్కలకు ఈ సారి జియోట్యాగింగ్ చేసి సభ్యులకు పంపిస్తాము. గౌరవ సభ్యులు జిల్లాల వారీగా ఎన్ని మొక్కలు నాటారు, ఏ మొక్క నాటారో వివరాలు అడిగారు, మన దగ్గర జిల్లాల వారీగా లిస్ట్ ఉన్నది. గౌరవ సభ్యులకు నేను ఈ లిస్ట్‌ను పంపిస్తాను.

గ్రామ పంచాయితీకి సంబంధించి గ్రామ హరిత రక్షణ కమిటీలు వేసుకున్నాము. ఈ రోజు సుమారు నలభై ఆరు వేల మందితో బ్రిగేడర్స్ నిర్మాణం చేసుకోవడం జరిగింది. గ్రామ హరిత రక్షణ కమిటీల ద్వారా వారు చక్కగా ఈ రోజు మొక్కల పరిరక్షణ చేస్తున్నారు. ఈ సంవత్సరం పెద్దఎత్తున , అన్ని కళాశాలలు ద్వారా, అనేక మీడియాల ద్వారా ప్రింట్ మీడియాల ద్వారా ఇప్పటికే ఈ కార్యక్రమం గురించి ప్రచారం చేస్తున్నాము. గ్రీన్ బ్రిగేడర్స్ ఎన్ని ఏర్పాటు చేశారని సభ్యులు సంఖ్య అడిగారు. నాలుగు లక్షల ఎనభై వేల మందితో గ్రీన్‌బ్రిగేడర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనా ఇటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంధ సంఘాలు అన్ని డిపార్ట్‌మెంట్‌లు కలిసి ఈ సంవత్సరం పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది. ప్రజలందరి సహకారం, నాయకుల సహకారం ఉంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ విస్తరణ అధికారుల ఖాళీల భర్తీ

ప్రశ్న నెం.15 (2811)

సర్వశ్రీ ఆరూరి రమేష్, ఆల్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), పుట్టా మధుకర్ (మంథని):– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వ్యవసాయ శాఖను పటిష్టపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) 2014, జూన్ 2వ తేదీ తరువాత రాష్ట్రంలో ఇప్పటివరకు నియమించబడిన వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులు, ఇతర సిబ్బంది సంఖ్య ఎంత;

ఇ) ఆ వివరాలేమిటి;

ఈ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన కొత్త వ్యవసాయ పాలిటెక్నిక్‌లు, వ్యవసాయ కళాశాలల సంఖ్య ఎంత? ఆ వివరాలేమిటి?

**వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):–** అ) రాష్ట్రంలో ఇది వరకే ఉన్నట్టి 1112 వ్యవసాయ విస్తరణాధికారుల పదవులకు అదనంగా ప్రభుత్వం 1526 కొత్త వ్యవసాయ విస్తరణాధికారుల పదవులను మంజూరు చేసింది. అదే విధంగా, మండల స్థాయిలో 114 వ్యవసాయ అధికారుల పదవులను రిక్రూట్ చేయడమయింది. వివిధ స్థాయిలలో, అవసరమైన పదోన్నతులను కూడా ఇవ్వడమవుతున్నది.

ఆ) ఏఇఓలు (1311), వ్యవసాయ అధికారులు (114), జూనియర్ అసిస్టెంట్లు (18), టైపిస్టులు (03)

ఇ) వరుసగా ప్రకటన నెం.19/2015, 04/2016 ద్వారా ఏఇఓ(గ్రేడ్II) పదవులను (311+1000) రిక్రూట్ చేయడమయింది. ప్రకటన నెం.11/2015 ద్వారా ప్రకటించిన (120) పోస్టులకు గాను వ్యవసాయ అధికారుల పదవులను (114) రిక్రూట్ చేయడమయింది.

ఈ) పాలెం (నాగర్ కర్నూల్), వరంగల్‌లలో 2 వ్యవసాయ కళాశాలలు, తోర్నల్ (సిద్ధిపేట), జమ్మికుంట (కరీంనగర్) సర్దార్‌పూర్ సిరిసిల్ల (రాజన్న సిరిసిల్ల), మల్తుమేడ (కామారెడ్డి) వద్ద 4 వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రుద్రూర్‌లో ఒక (1) ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను ఏర్పాటు చేయడమయింది.

MADAM DEPUTY SPEAKER:– Now, Question No.2837, Minister for Panchayat Raj:

## రోడ్డు వంతెనలతో చెక్ డ్యాముల అనుసంధానము

ప్రశ్న నెం.16 (2837)

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి), పుట్టా మధుకర్:– గౌరవనీయులైన పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లతో అనుసంధానం చేస్తూ వంతెనలను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, నిర్మిస్తున్న అట్టి చెక్‌డ్యామ్ వంతెనల సంఖ్య ఎంత; సదరు పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

ఇ) ఇందుకోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి క్రిష్ణారావు):–** అ) అవునండీ.

ఆ. నాబార్డు / సిఆర్ఆర్ / ఎస్‌డిఎఫ్ గ్రాంట్ల క్రింద పిఆర్ఇడి రూ.273.60 కోట్ల వ్యయంతో మొత్తం 105 చెక్‌డ్యామ్ మరియు వంతెనలను చేపట్టడం జరిగింది.

1. ఇందులో , 24 చెక్‌డ్యామ్‌లు పూర్తి అయ్యాయి,

2. మరో 33 చెక్‌డ్యామ్‌లు పూర్తి అయ్యాయి, అందులో వంతెనలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నవి.

3. మిగిలిన 48 చెక్ డ్యామ్ మరియు వంతెనల పనులు కొనసాగుతున్నాయి / వివిధ దశలలో ఉన్నాయి.

ఇ. వంతెన మరియు చెక్‌డ్యామ్‌పై ఇప్పటివరకు అయిన వ్యయం రూ. 62.41 కోట్లు.

**శ్రీ చల్లా ధర్మారెడ్డి:–** అధ్యక్షా, గతంలో తెలంగాణకు నిధులు, నీళ్లు, నియామకాలు ఏర్పాటు విషయంలో చాలా అన్యాయం

జరిగింది. నీటిని ఒడిసి పట్టే విషయంలో, చెక్ డ్యామ్‌లు కట్టే విషయంలో ఆ రోజు చాలా అన్యాయం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు ఉద్యమ సమయంలో గ్రామగ్రామాన తిరిగారు. ఆ సమయంలోనే ఎక్కడెక్కడ చెక్‌డ్యాంలు కట్టాలి, ఎక్కడెక్కడ నీటిని ఒడిసి పట్టాలనే ప్రణాళిక తయారు చేసుకున్నారు. ఈ రోజు నేలపై పడే ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకొని భూగర్భజల మట్టాన్ని పెంచాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రివర్యులు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో మిషన్ కాకతీయ పేరుతో రాష్ట్రంలో దాదాపుగా అన్ని చెరువులకు పూడికతీత కార్యక్రమాలు పూర్తి చేసుకొని నీటిని నింపుకోవడం జరిగింది. ఈ నెల 5,10 తారీఖు నాడు పత్రికల్లో వచ్చిన సమాచారం ప్రకారం దాదాపుగా 174 చెక్ డ్యామ్‌ల ద్వారా మేము నీటిని ఆపుతున్నామని, నిజామాబాద్ జిల్లాలో చెక్ డ్యామ్‌లు 8, మెదక్‌లో 33, మహబూబ్‌నగర్‌లో 9, నల్గొండలో 5, రంగారెడ్డిలో 10, అదిలాబాద్‌లో 63, కరీంనగర్‌లో 5, ఖమ్మం జిల్లాలో 29, వరంగల్‌లో 12, నిర్మిస్తున్నామని చెప్పడం జరిగింది.

మా నియోజకవర్గంలో కూడా చెక్ డ్యామ్‌లు, బ్రిడ్జ్‌లు కట్టాల్సిన అవసరం ఉన్నది. మా నియోజకవర్గాన్ని వెంటనే గుర్తించి బ్రిడ్జ్‌లు, చెక్‌డ్యాంలు కట్టాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందాక పంచాయితీ శాఖా మాత్యులు చెప్పిన విధంగా వారు టేకప్ చేసిన పనులు కొన్ని పూర్తి చేశారు, ఇంకా కొన్ని పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఇప్పుడు కడుతున్న చెక్‌డ్యాంలు, బ్రిడ్జ్‌లు ఎన్ని, కట్టాల్సినవి ఎన్ని, ఇంకా ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. వాస్తవంగా ఇది ఒక బృహత్తరమైన కార్యక్రమం. తెలంగాణ ప్రాంతం ఎడారి ప్రాంతం కాబట్టి చెక్ డ్యామ్‌లపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొవడం మూలానా, ప్రతి చెక్ డ్యామ్ ద్వారా మినిమమ్ 1 నుంచి 1.5 టిఎమ్‌సి, 2 టిఎమ్‌సిల వరకు వాటర్ నిల్వ చేసుకునే అవకాశం ఉందని, ఆ నీటిని వడిసి పట్టే ఆలోచనను ఇంకా ముందుకు తీసుకొని పోయి వచ్చే బడ్జెట్‌లో చెక్ డ్యామ్‌లకు ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని గౌరవ మంత్రి గారిని గౌరవ ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

11.10 ఉ. **శ్రీ దుర్గం చిన్నయ్యః–** అధ్యక్షా, బాసర దగ్గర రూ. 90 కోట్లతో గోదావరి పైన బ్రిడ్జిని నిర్మించడం జరిగింది. దాని పక్కన ఉన్న బద్వెల్లి గ్రామం దగ్గర చెక్ డ్యామ్ కట్టినట్లయితే అక్కడి ప్రజలకు లాభం జరుగుతుంది. అట్లాగే లక్సెట్టిపేట దగ్గర కూడా చెక్‌డ్యామ్‌ను నిర్మించాలని మంత్రి గారిని కోరుతున్నాను. మొత్తం 174 చెక్ డ్యామ్స్ మంజూరు చేయడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లో మంజూరు చేశామని మంత్రి గారు చెప్పారు. వాటి పనులు మొదలయ్యాయా? వాటిని ఎప్పటివరకు పూర్తి చేస్తారు?

**శ్రీ సున్నం రాజయ్యః–** అధ్యక్షా, వెంకటాపూరం మండలంలో వెదిరె గ్రామం దగ్గర చెక్‌డ్యామ్‌ను మంజూరు చేసినట్లయితే ఏడు వందల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా వెంకటాపురం మండలంలోని చెల్లవాగు వద్ద చెక్‌డ్యామ్‌ను నిర్మిస్తే బాగుంటుంది. ఈ రెండు చెక్‌డ్యామ్స్ గురించి మంత్రి గారు వెంటనే పరిశీలన చెయ్యాలని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావుః–** అధ్యక్షా, చెక్ డ్యామ్స్‌ను బ్రిడ్జిల దగ్గర నిర్మించాలని ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఎక్కడైతే పంచాయిత్ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి బ్రిడ్జిలున్నాయో, ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం, అక్కడ చెక్ డ్యామ్స్ కట్టించడం జరుగుతోంది. చెక్ డ్యామ్స్ నిర్మించడంతో, వాటర్ కన్జర్వ్ అయి, ఆ వాటర్‌ను డైరెక్ట్‌గా వాడుకోవడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటిసారి ఈ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఇప్పటివరకూ 24 చెక్‌డ్యామ్స్ కంప్లీట్ అయ్యాయి, మిగతావి ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా, అదనంగా, ఇంకా ఎక్కడెక్కడ నిర్మించే అవకాశం ఉందో చూసి చేస్తాము. మా దగ్గరకు ప్రపోజల్స్ వచ్చాయి. అవన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. ధర్మారెడ్డి గారు, చిన్నయ్య గారు చెప్పినట్లు బాసరలో, లక్సెట్టిపేటలో చెక్‌డామ్స్ అడగడం జరిగింది. సున్నం రాజయ్య గారు కూడా అడిగారు. గౌరవసభ్యులు ఎక్కడైతే చెక్‌డామ్స్ కావాలని కోరారో, ఎక్కడ అవకాశం ఉందో లేదో చూసి చేస్తాము. పంచాయత్ రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా వాటిని నిర్మిస్తాము. అవకాశం ఉన్న ప్రతి చోటా ఎంత ఖర్చు అయినా సరే నిర్మిస్తామని తెలియజేస్తున్నాను.

MADAM DY.SPEAKER:- Question No. 17(2787) is Postponed.

## భూసార పరీక్షా కేంద్రాలు

ప్రశ్న నెం. 18(2834)

సర్వశ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక), గువ్వల బాలరాజు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుకోడు), వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రైతుల భూములలో భూసార పరీక్షను ప్రభుత్వమే నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా, అందుకు గల కారణాలేమిటి;

ఆ) సదరు ఉద్దేశానికై ఏమేని కొత్త భూసార పరీక్ష ప్రయోగశాలలు, చిన్నతరహా ప్రయోగశాలలను ఏర్పాటు చేయడమయిందా;

ఇ) వ్యవసాయ భూముల మొత్తం విస్తీర్ణంలో భూసార పరీక్షను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):– అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, భూసార ఆరోగ్య కార్డు పథకం సైకిల్. II (అనగా 2017-18, 2018-19 ) క్రింద భూసార నమూనాలను, సాగుచేసిన భూముల క్రింద 2.5 హెక్టార్ల గ్రిడ్ నుండి మరియు వర్షాధార ప్రాంతాల క్రింద 10 హెక్టార్ల గ్రిడ్ నుండి సేకరించడమవుతుంది. సైకిల్ -II చివరి నాటికి రాష్ట్రంలో వ్యవసాయ భూముల మొత్తం విస్తీర్ణం కోసం భూసార ఆరోగ్య కార్డుల పంపిణీని పూర్తి చేయడమవుతుంది..

**శ్రీ పాయం వెంకటేశ్వరు:–** అధ్యక్షా, భూసార పరీక్షా కేంద్రాలకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతును రాజు చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్న సందర్భంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి, రైతుల మన్ననలను పొంది, ముందుకుపోతోంది కేసీఆర్ ప్రభుత్వం. భూమిని నమ్ముకున్న రైతుల భూములు ఏ రకమైనవో రైతాంగానికి తెలియజేయాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చొరవ తీసుకోవాలి. భూసార పరీక్షలకు సంబంధించి గత ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు భూసారం గురించి తెలిపింది. ఎరువులను తగ్గించుకోడానికి అదే విధంగా పెట్టుబడులు తగ్గించాలని, ఏ పంట ఎక్కడ వేసుకోవాలి అనే విషయాలు భూసార పరీక్ష ద్వారా తెలుస్తాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు సంతోషం. భూసార పరీక్షలు అనేవి చాలా కీలకమైనవి. అయిదు వేల ఎకరాలకు సంబంధించి ఒక ఏ·ఈ·ఓను నియమించడం జరిగింది. సిబ్బందిని బాగానే నియమిస్తున్నారు. భూసార పరీక్షలను వేగవంతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసింది. వారు ఏ రకంగా పనిచేయాలో శిక్షణ ఇచ్చారా? ఎన్ని ల్యాబ్స్‌ని ఇచ్చారు, ఇవ్వకపోతే ఎప్పటిలోగా ఇస్తారు? దీంట్లో కొన్ని చిన్న చిన్న ప్రాబ్లమ్స్ ఉన్నాయి. కరెంట్ ప్రాబ్లమ్స్, వాటర్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వాటిని అధిగమించడానికి ఏ విధమైన చర్యలు చేపడుతున్నారు? సాయిల్ టెస్టింగ్‌కి సంబంధించి సిబ్బంది సమస్య ఉంది. సిబ్బంది భర్తీకి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయ కమతాల భూములన్నీ ఎప్పటి లోగా భూసార పరీక్షలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు?

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, ఇది చాలా కీలకమైన కార్యక్రమం. రైతుకు దిగుబడి పెంచాలన్నా, పెట్టుబడి తగ్గించాలన్నా, మొట్టమొదటిగా రైతుకు తన భూమికి సంబంధించిన భూసార పరీక్షల వివరాలు తెలియాలి. మొన్న కేంద్రంలో మీటింగ్ జరిగినప్పుడు, అత్యధిక భూసార పరీక్షలు చేసి, రైతులకు కార్డులు అందజేసిన మొదటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కేంద్రమంత్రి గారు చెప్పారు. సాయిల్ టెస్టింగ్ అనేది రెండు సంవత్సరాలకొకసారి చేస్తారు. ఫస్ట్ సైకిల్ అంటే 2015-16, 2016-17 కి సంబంధించి పూర్తయ్యింది. 2017-18, 2018-19 కి సంబంధించి ఇంకా జరుగుతోంది. కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రైల్యాండ్ అయితే 10 హెక్టార్లకి ఒక టెస్టింగ్ చెయ్యాలి. అదే వెట్ ల్యాండ్ అయితే రెండున్నర ఎకరాలకు ఒక టెస్టింగ్ చెయ్యాలి. ఈ విధంగా రాష్ట్రంలో ఈ రెండు సైకిల్స్ కలుపుకొని తొమ్మిది లక్షల తొమ్మిది వందల డెబ్బై యూనిట్లు పూర్తయ్యాయి. ఇది రెండు సంవత్సరాల ప్రోగ్రామ్ కాబట్టి 2017-18 కి సంబంధించి నాలుగు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఏడు శాంపిల్స్, 2018-19 కి సంబంధించి నాలుగు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల శాంపిల్స్ తీసి రాష్ట్రంలో ఉన్న దాదాపు యాభై మూడు లక్షల రైతులకు భూసార పరీక్షా కార్డులు అందిస్తాము. గౌరవ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు ల్యాబ్స్ సంఖ్య గురించి అడిగారు. ఒకొక్క అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వద్ద 28 ల్యాబ్స్ ఉన్నాయి. ఇందులో కొన్ని పనిచేసేవి కావు.

**11.20 ఉ.** దీనికి తోడుగా దేశంలోనే మొట్టమొదటిసారిగా నేను స్వయంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రిగారిని కలిసి మేం 5వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమిస్తున్నాం, ఇది 10 ఎకరాలకు, రెండున్నర ఎకరాలకు అని కాకుండా ప్రతి ఒక్క రైతు భూమిని భూసార పరీక్ష చేయాలని వారిని కోరగా వారు కొత్తగా 2వేల మంది ఏఓలను భర్తీ చేస్తున్నారని తెలియజేయడంతోబాటు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి 2050 మినీ సాయిల్ టెస్టు ల్యాబులు మంజూరయ్యాయి. గౌరవ సభ్యులు అడిగినట్లుగా మా ఏఓలకు కూడా 2050లో సుమారు 2000 ల్యాబులు ఫిక్స్ అయ్యాయి. ఏ.ఓలందరికీ జిల్లా స్థాయిలో సాయిల్ టెస్టు గురించి ట్రైనింగ్ ఇప్పించాము. అతి త్వరలో మరొక 851 ఏఓ పోస్టులను భర్తీచేసి 2630 మందికి ల్యాబులు అందజేసుకొని ప్రతి ఒక్క ఏ.ఓ దగ్గర ఒక ల్యాబు ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్క రైతు భూమిని భూసార పరీక్ష చేసుకునేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అందజేస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ దుర్గం చిన్నయ్య:–** అధ్యక్షా, మా బెల్లంపల్లి నియోజకవర్గానికి కృషి విజ్ఞాన్ కేంద్రం మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు మొదలు పెట్టలేదు. దయచేసి ఎప్పటిలోగా పనులు మొదలు పెడతారనేది తెలియజేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారంగా కొత్తగా ఏర్పడిన జిల్లాలలో ప్రతి జిల్లాకొక కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేయగా కొత్తగా మంజూరు అయ్యాయి. కాబట్టి అతి త్వరలో పనులు మొదలు పెడతామని గౌరవ సభ్యుడికి తెలియజేస్తున్నాను.

MADAM DY.SPEAKER:- On the request of the Members Question No.19(2967) is postponed and Question No.20(2965) is also postponed. Question hour is over. Now Adjournment Motions.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1) శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతరులు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2) శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3) శ్రీ ఆర్. కృష్ణయ్య గారు మరియు శ్రీ సున్నం రాజయ్య గారు రైతుల రుణమాఫీ, పంటల గిట్టుబాటు ధర మరియు ఇతర సమస్యల గురించి ఇచ్చినవాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MADAM DY.SPEAKER:- Now, Zero Hour.

## జీరో అవర్

**శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):-** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించిన ప్రశ్న. మా బాల్కొండ నియోజకవర్గం నాన్ కమాండ్ ఏరియాకు సంబంధించిన సమస్య ఇది. మా రైతులు కష్టపడి కొత్త కొత్త పద్ధతులలో వ్యవసాయం చేస్తుంటారు. వారికి సాగునీరు అందిస్తే బంగారం పండిస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ కట్టడాన్ని రూ.1080 కోట్లతో శంకుస్థాపన చేయడం జరిగింది. కాళేశ్వరం మేడిగడ్డ నుంచి వరద కాలువ ద్వారా రోజుకొక టిఎంసి చొప్పున 60 రోజులు 60 టిఎంసిల నీటిని తీసుకొచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నింపడమే ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న మా బాల్కొండ నియోజకవర్గానికి సంబంధించి బాల్కొండ మండలంలో నాగాపూర్ గ్రామానికి ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, జలాల్‌పూర్ గ్రామానికి ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, చిట్టాపూర్ గ్రామానికి మరొక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము కావాలని అక్కడి ప్రజల నుండి డిమాండు ఉన్నదనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాము. కాబట్టి తొందరగా సదరు లిఫ్ట్ ఇరిగేషన్‌లను మంజూరు చేసి మా రైతుల బాధలు తీర్చాలని గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యులను కోరుతున్నాను. అట్లాగే మా నియోజకవర్గంలో కప్పలవాగు, పెద్దవాగు అనే రెండు వాగులు 68 కిలోమీటర్లు ప్రవహిస్తాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రతి వర్షపు నీటిబొట్టును ఒడిసిపట్టుకొని నిలువ చేసుకొని రైతులకు సాగునీరు అందించాలనే ఆలోచనలో ఉన్నందున ఆ రెండు వాగులపై మరియు వేల్పూరు మండలంలోని జాన్కంపేట వద్ద మోర్తాడ్ మండలంలోని పాలెం ధర్మారం వద్ద అట్లాగే ఏరుగడ్డ మండలంలోని కుర్తి వద్ద మూడు చెక్‌డ్యాంలను నిర్మించి, ఆ పెద్దవాగుపైన నీటిని నిల్వ చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి ఆ రెండు వాగులపైన 33గ్రామాలకు భూగర్భ జలాలు పెరగడంతోబాటు రైతులకు మేలు చేసినట్లవుతుంది. కాబట్టి, ఆ మూడు చెక్‌డ్యాంలను వెంటనే మంజూరు చేయాలని మీద్వారా ఇరిగేషన్ శాఖామాత్యుల వారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి (విద్య):- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రశాంత్‌రెడ్డి గారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి సంబంధించిన విషయాలు మరియు వాగులపైన చెక్‌డ్యాంల నిర్మాణాల గురించి చెప్పారు. వాటిని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామాత్యులకు తెలియజేయడం జరుగుతుంది.

**శ్రీ దొంతి మాధవరెడ్డి (నర్సంపేట):-** అధ్యక్షా, నా విజ్ఞప్తి వైద్య, ఆరోగ్య శాఖామాత్యులకు సంబంధించినది. నా నియోజకవర్గంలో 50 పడకల స్థాయి ఆసుపత్రి మాత్రమే ఉన్నది. ప్రతిరోజూ 120 నుంచి 130 మంది ఇన్‌పేషెంట్లు వైద్య సౌకర్యం పొందుతున్న సందర్భంలో మంత్రిగారు కూడా మా దగ్గరికి వచ్చినప్పుడు సదరు ఆసుపత్రి 200 పడకల స్థాయికి పెంచాలని కోరాము. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం మంజూరు చేయనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మంత్రిగారు వెంటనే స్పందించి 200 పడకల స్థాయి ఆసుపత్రిని మంజూరు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాధవరెడ్డి గారు నర్సంపేటలో ఉన్న రెఫరల్ ఆసుపత్రి స్థాయి పెంచాలని అడిగారు. గౌరవ ఆరోగ్య శాఖామాత్యులకు తెలియజేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ چیز لانا چاہ رہا ہوں کہ آج حیدرآباد شہر میں مچھروں کی بہتات ہے، اور جہاں تک حلقہ اسمبلی ملک پیٹ ہے، پورے کا پورا حلقہ موسی ندی سے متصل ہے جس کی وجہ سے سب سے زیادہ حلقہ اسمبلی ملک پیٹ متاثر ہے۔ آج شہر حیدرآباد میں کوئی گھر ایسا نہیں ہے جہاں viral diseases کی وجہ سے کوئی نہ کوئی گھر متاثر نہ ہو۔ تو میری آپ کے ذریعہ حکومت سے یہ ایک تجویز ہے کہ آپ اس پر صحیح اقدامات کریں۔ مچھروں کی بڑھتی ہوئی تعداد پر کنٹرول کیا جائے، اور GHMC اور ہیلتھ ڈپارٹمنٹ مل کر جنگی پیمانہ پر محلوں اور سلم علاقوں میں اگر ہیلتھ کیمپس قائم کریں تو اس کی وجہ سے عوام کو راحت ملے گی۔ مچھروں اور viral diseases کی وجہ سے وہاں بہت زیادہ برا حال ہے۔ تو حکومت کو اس کا نوٹ لیتے ہوئے اس پر اقدامات کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ لانا چاہتا ہوں۔

**శ్రీ కె. తారక రామారావు (పురపాలక శాఖ మంత్రి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని గౌరవ ఎక్సైజ్ శాఖా మంత్రిగారికి నివేదించడం జరుగుతుంది.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్):-** అధ్యక్షా, ఇది రవాణా శాఖామాత్యులకు సంబంధించిన అంశం. ఉప్పల్ బస్ టర్మినల్‌కి సంబంధించిన విషయంలో గత మూడు సంవత్సరాలుగా అనేక పర్యాయాలు మంత్రిగారిని ప్రత్యేకంగా జిల్లా సమావేశాలలో, నగర శాసనసభ్యుల సమావేశంలో మరియు పురపాలక

శాఖామంత్రిగారి సమక్షంలో కూడా కోరడం జరిగింది. ప్రతి నిత్యం లక్ష మంది ప్రయాణీకులు ఉప్పల్ బస్సు టర్మినల్ నుంచి నగరానికి వచ్చేస్తారు. నగర శివార్లలో బస్సులలో ప్రయాణం చేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే అనేక జిల్లాల నుంచి వచ్చేవారు ఉప్పల్ బస్సు టర్మినల్ నుంచి ప్రయాణం చేస్తారు. కాబట్టి దానిని విస్తరించడానికి సంబంధిత సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గత మూడు సంవత్సరాలుగా కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు దానిపైన ఎలాంటి ప్రయత్నం జరగలేదు. ఖచ్చితంగా ఉప్పల్ బస్సు టర్మినల్‌ను అభివృద్ధి పర్చడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఈరోజు నేను ఉప్పల్ నుంచి శాసనసభకు బస్సులో వచ్చాను. బస్సులు ఓవర్ క్రౌడెడ్‌గా ఉండటంతోబాటుగా సకాలంలో బస్సులు రావడం లేదు. జంట నగరాలలో బస్ షెల్టర్లను GHMC కడుతుందని, RTC కడుతుందని లేదంటే స్పాన్సరర్స్ ఉంటేనే కడతామని అంటే ప్రజలు ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపైన గౌరవ మంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి సారించాలని కోరడం కోసం ఈ అంశాన్ని లేవనెత్తానని తెలియజేస్తున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణాశాఖ మంత్రి ):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన అంశానికి సంబంధించి ఈమధ్యనే వారికి కూడా చెప్పాను. రాబోయే వారం రోజులలోనే సమావేశాలు నడుస్తున్నప్పుడే సంబంధిత అధికారులను పిలిపించి సమస్య పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

11.30 ఉ. **శ్రీ ఆర్. క్రిష్ణయ్య (ఎల్.బి.నగర్):-** అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులకు సంబంధించిన అంశం. కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల కాలంలో 1.20 లక్షల మంది ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే అంశం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే అంశం. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు మరియు త్రిపుర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానమే కొనసాగుతోంది. ఏ పద్ధతిలో పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తారని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని రిమార్క్స్ అడగ్గా గత ప్రభుత్వం ఇచ్చిన విధానాన్నే కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇది చాలా ముఖ్యమైన అంశం. ఉద్యోగుల్లో ఆత్మ విశ్వాసాన్ని, నమ్మకాన్ని నింపడానికి మరియు అంకితభావంతో పనిచేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉండటం వల్ల చనిపోయిన ఉద్యోగుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు, వాళ్లకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ సరిగ్గా పడటం లేదు. ఈ సి.పి.ఎస్.లో అనేక లోపభూయిష్టమైన విధానాలు ఉన్నందున ఈ విషయాన్ని మరొకసారి రివ్యూ చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** గౌరవ సభ్యులు శ్రీ ఆర్. క్రిష్ణయ్య గారు ప్రస్తావించిన కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానం గురించిన విషయాన్ని ఆర్థికశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి తదుపరి చర్యల కోసం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ తీగల కృష్ణారెడ్డి(మహేశ్వరం):-** అధ్యక్షా, ఇది ఆర్.టి.సి.కి సంబంధించిన విషయం. మా మహేశ్వరంలో గతంలో ఆర్.టి.సి. డిపోను నిర్మించినప్పటికీ బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆమనగల్లు రంగారెడ్డి జిల్లాలో కలుస్తున్నందున మా డిపోను పునరుద్ధరించి అధిక సంఖ్యలో బస్సులను నడుపుతూ మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసిన సమస్యను నోట్ చేసుకున్నాము తప్పకుండా తొందరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తాము.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షానికి 30 లక్షల ఎకరాల్లోని ప్రతి పంట దెబ్బతిన్నది. ఇందులో 10 లక్షల ఎకరాలు ఎర్ర తెగులు వచ్చి పంట బాగా దెబ్బతిన్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం కేవలం 27,000 ఎకరాల్లో మాత్రమే పంట దెబ్బతిన్నదని చెబుతున్నారు. కానీ, 30 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. రైతులకు మద్దతు ధర కూడా రావడం లేదు. రైతాంగం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. దళారులు క్వింటాల్ పత్తికి కేవలం రెండు, మూడు వేల రూపాయలు మాత్రమే చెల్లించవడం వల్ల అన్నదాతలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రతి క్వింటాలుకి మద్దతు ధర రూ.8000గా ఉండాలి. పంటల సమగ్ర సర్వే చేయాల్సిన అవసరం ఉంది. మా నియోజకవర్గంలో ప్రత్తి కొనుగోలు కేంద్రాలు లేవు. నా నియోజకవర్గంలోని ప్రత్తి కొనుగోలు కేంద్రాలను తీసేయడం వల్ల రెండు సంవత్సరాలుగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చర్ల మరియు దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతులు 20వేల ఎకరాల్లో ప్రత్తిని పండిస్తున్నారు. ఆ పండించిన పంటను ఎక్కడకు తీసుకువెళ్లి అమ్మాలనే అయోమయంలో గిరిజన రైతులు ఉన్నారు. తేమ ఉందని, పుచ్చిపోయిందనే కారణాలతో దళారులు క్వింటాల్ ప్రత్తిని 1500 నుంచి 2000 రూపాయలకే కొనుగోలు చేయడం జరుగుతోంది. భద్రాచలం లేదా దుమ్ముగూడెంలో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. రబీ పంటకు రుణాలు కూడా అందించాలి. రూ.27,000 కోట్ల రుణమాఫీకిగాను ప్రభుత్వం రూ.17,000 కోట్లనే చెల్లించడం జరిగింది. మిగిలిన రూ.10,000 కోట్లను చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** సున్నం రాజయ్య గారూ! మంత్రిగారు సమాధానం చెబుతారు.

**శ్రీ సున్నం రాజయ్య:-** స్వామినాథన్ మరియు జయంతీఘోష్ కమిటీల సూచనల మేరకు పంటలకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగు చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**డా. జె. గీత (జహీరాబాద్):-** అధ్యక్షా, మా నియోజకవర్గంలోని జహీరాబాద్ మండలంలోని డిడిగి అనే గ్రామం ఉంది. విద్యుత్‌శాఖ మంత్రి గారు ప్రస్తుతం సభలో కనబడటం లేదు. డిడిగి అనే గ్రామంలో చాలా విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. ఆ గ్రామానికి కొత్తగా ఒక బిల్‌కలెక్టర్ వచ్చారు. మీటర్ రీడింగ్ చూసి బిల్లులు రాయడం కూడా చేతకానటువంటి బిల్‌కలెక్టర్‌ని అక్కడికి పంపించడం మొదటి తప్పు. పూరిగుడిసె, చిన్నరేకులతో షెడ్ వేసుకున్న చాలా బీద కుటుంబానికి లక్షా ఐదువేల రూపాయల కరెంటు బిల్లు వచ్చింది. ఆ గృహాన్ని కూడా నేను సందర్శించాను. ఈ విషయాన్ని వింటే మీరందరూ కూడా షాక్‌కు గురౌతారు. ఆ గ్రామంలోని కుటుంబాలకు రూ.95000, లక్షరూపాయలు గరిష్ఠంగా లక్షాఐదు వేల రూపాయల కరెంటు బిల్లు వేయడం జరిగింది. బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేయడమే కాకుండా మీపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ఆ కుటుంబంలోని వాళ్లందరూ కూలీనాలీ చేసుకునేవారు. అధిక సమయం ఇంట్లో ఉండరు. కరెంటు వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ కరెంటు బిల్లు లక్షా ఐదువేల రూపాయలు రావడం చాలా పెద్ద పొరపాటు. విద్యుత్ శాఖ చాలా బాగా పనిచేస్తోందని ముఖ్యమంత్రి గారు సంతోషిస్తుంటారు. మెదక్ జిల్లా గతంలో ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం కిందికే వచ్చేది కావున ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నాను. ఈ విషయమై నేను ఉన్నతాధికారులతో కూడా మాట్లాడాను. ఈ విషయమై మనస్తాపం చెందిన బక్క చిక్కిన ముస్లిం రైతు గుండె నొప్పి వచ్చి చనిపోవడం జరిగింది. ప్రజలంతా తమకి బాగా ఎక్కువగా బిల్లు వచ్చిందని చూపించారు. ఈ అంశం వార్తాపత్రికల్లో కూడా వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. కరెంటు షాకుతో మరణించిన వారికే ఎక్స్‌గ్రేషియా ఇస్తాము కానీ ఈ విధంగా చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని చెబుతున్నారు. ఇక్కడ డైరక్టుగా కరెంటు షాకు కొట్టకుండా కరెంటు బిల్లు ద్వారా షాక్ కొట్టింది. కరెంటుకి సంబంధించిన విషయం కావున తప్పనిసరిగా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు (పరిశ్రమల శాఖ మంత్రి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని పూర్తిగా పరిశీలించి, పర్సనల్‌గా మానిటర్ చేసి గౌరవ మంత్రిగారితో కూడా కలిసి ఎక్కడ పొరపాటు జరిగినా, బాధ్యులెవరైనా వారిపై చర్యలు తీసుకొని ఆ సమస్య పరిష్కారం అయ్యేలాగా ఆ కుటుంబానికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తాము.

**శ్రీ కె. విద్యాసాగర్ రావు (కోరట్ల):-** అధ్యక్షా, ఈసారి అధిక వర్షాల వల్ల మరియు వర్షాభావం వల్ల వరి పంటకు అగ్గి తెగులు రోగం సోకి పొలాలు మాడిపోతున్నాయి. దోమపోటు వల్ల కూడా రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. క్రాప్ లోన్ తీసుకున్న సమయంలోనే ఇన్సూరెన్స్ ప్రీమియంను వసూలు చేస్తున్నప్పటికీ ఇన్సూరెన్స్ అధికారులు ఎక్కడికి కూడా వచ్చి చూడటం లేదు. ఈ దోమపోటు వల్ల రైతులు ముందుగానే పంట కోస్తున్నారు. పంటలు కోసిన తరువాత ఇన్స్యూరెన్స్ అధికారులు వచ్చినప్పటికీ రైతులకు ఎటువంటి లాభం ఉండదు. ఇన్సూరెన్స్ అధికారులను త్వరగా పొలాల వద్దకు పంపించి, రైతులకు జరిగే నష్టాన్ని నివారించే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** గౌరవ సభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాము తగు చర్యలు తీసుకుంటాము.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** పాలేరు రిజర్వాయర్ ద్వారా రెండు తడులకు నీళ్లివ్వాలని మంత్రి గారిని కోరగా వారు నీటి విడుదల చేయడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో 25,000 ఎకరాల్లో స్టాండింగ్ క్రాప్ ఉన్నది. పాలేరులో ఈ రోజు నీటి లభ్యత లేని కారణంగా విడుదల చేసిన నీళ్లు కాల్వ చివరకు వెళ్లే పరిస్థితి లేదు. ఇరిగేషన్ శాఖ మంత్రి గారితో మాట్లాడి పాలేరు రిజర్వాయర్ నుంచి మరో వారం రోజుల పాటు నీళ్లందిస్తే 25,000 ఎకరాల్లో పంట వచ్చే అవకాశం ఉంటుందని మా జిల్లా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము. రైతుల విజ్ఞప్తి గురించి పూర్తిస్థాయిలో మంత్రిగారికి కూడా తెలుసు. మరో వారం రోజులపాటు నీళ్లివ్వకపోయినట్లైతే రైతులకు ఫలితం ఉండదు. కావున మా జిల్లా మంత్రిగారు తక్షణమే ఈ సమస్యపై స్పందించి స్టాండింగ్ క్రాప్స్‌ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా సాగునీటి శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.40 ఉ.**

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:-** అధ్యక్షా, కృష్ణా బోర్డుకు తెలంగాణ రాష్ట్ర ప్రతిపాదన పంపించాము. నిర్ణయం వచ్చినా రాకపోయినా, గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యులను సంప్రదించి సంబంధిత విషయమై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ ఎస్. రామలింగా రెడ్డి (దుబ్బాక):-** అధ్యక్షా, ఇది దుబ్బాక చేనేత కార్మికులకు సంబంధించిన అంశం. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల ధాష్టీకానికి వంద మంది కార్మికులు ఆత్మహత్యలకు గురయ్యారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలోని చేనేత కార్మికులు లెనిన్ వస్త్రాలు తయారు చేస్తూ నెలకు రూ.15వేల వరకు కూలి పొందుతున్నారు. వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని వారు చాలా రోజుల నుండి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నారు. ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచించి వారికి కొంత వర్కింగ్ క్యాపిటల్ ఇస్తే ఖచ్చితంగా 15 నుండి 20 వేల రూపాయలు సంపాదించుకుని, కోల్పోయిన చేనేత పునః వైభవాన్ని తెచ్చుకుంటారు. కాబట్టి, వారికి వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు రామలింగా రెడ్డి గారు దుబ్బాక చేనేత కార్మికుల సమస్యపై లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలించి, న్యాయం చేస్తాము.

**శ్రీ డా. జి. చిన్నారెడ్డి:–** అధ్యక్షా, ఇది ఎస్.సి సంక్షేమ శాఖామాత్యులకు సంబంధించిన ప్రశ్న. మాదాసి కుర్వ, మాదారి కుర్వ అనే కులస్తులు చాలా కాలంగా గొర్రెలు కాచుకొనే వృత్తిలో ఉన్నారు. తుంగభద్ర, కృష్ణ నదీ పరీవాహక ప్రాంతాల్లో గొర్రెలు కాచుకోవడం వీరి వృత్తి. "ఆర్టికల్ 338" ప్రకారం అలాంటి వాళ్లకు ఎస్.సి.ల్లో చేర్చాలని జాతీయ ఎస్.సి కమీషన్ ఆదేశం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో వీళ్లకు ఎస్.సి. సర్టిఫికెట్లు దొరుకుతున్నాయి. కానీ, దురదృష్టమేమంటే ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో కొత్తగా ఏర్పడిన నాలుగు జిల్లాల్లో వీళ్లకు ఎస్.సి. సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. జాతీయ ఎస్.సి. కమీషన్ ఆదేశించిన విధంగా ఆర్టికల్ 338 ప్రకారం మిగిలిన జిల్లాల్లో ఏ విధంగా అయితే ఎస్.సి. సర్టిఫికేట్స్ ఇస్తున్నారో అదే విధంగా వీళ్లకు కూడా ఎస్.సి. సర్టిఫికేట్ ఇవ్వాలని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, గతంలో కుర్వ కులస్తులు బి.సి. సర్టిఫికేట్లు తీసుకున్నారు. సమస్య ఎక్కడ వస్తుందంటే వారి వద్ద ఉన్న బి.సి. సర్టిఫికేట్లను వెనుకకు తీసుకుని ఎస్.సి సర్టిఫికేట్లు ఇవ్వమని అడిగినందున కొంత సమస్య వచ్చింది. ఈ సమస్య నా దృష్టిలో ఉంది. నేను సంబంధిత సోషల్‌వెల్ఫేర్ మంత్రి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ چیز لانا چاہ رہا ہوں کہ آج حیدرآباد شہر میں مچھروں کی بہتات ہے، اور جہاں تک حلقہ اسمبلی **ملک** پیٹ ہے، پورے کا پورا حلقہ موسی ندی سے متصل ہے جس کی وجہ سے سب سے زیادہ حلقہ اسمبلی **ملک** پیٹ متاثر ہے۔ آج شہر حیدرآباد میں کوئی گھر ایسا نہیں ہے جہاں viral diseases کی وجہ سے کوئی نہ کوئی گھر متاثر نہ ہو۔ تو میری آپ کے ذریعہ حکومت سے یہ ایک تجویز ہے کہ آپ اس پر صحیح اقدامات کریں۔ مچھروں کی بڑھتی ہوئی تعداد پر کنٹرول کیا جائے، اور GHMC اور ہیلتھ ڈپارٹمنٹ مل کر جنگی پیمانہ پر محلوں اور سلم علاقوں میں اگر ہیلتھ کیمپس قائم کریں تو اس کی وجہ سے عوام کو راحت ملے گی۔ مچھروں اور viral diseases کی وجہ سے وہاں بہت زیادہ برا حال ہے۔ تو حکومت کو اس کا نوٹ لیتے ہوئے اس پر اقدامات کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ لانا چاہتا ہوں۔

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు బలాలా గారు చెప్పిన సమస్యను ఆరోగ్య శాఖామంత్రి గారు, నేను కలిసి పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

جناب ٹی۔ راجا سنگھ (Janab T.Raja Singh): میڈم ڈپٹی اسپیکر! میرا سوال ہمارے بلدیہ کے منسٹر صاحب سے ہے۔ ابھی کچھ ہی دن پہلے بے موسم کی بارش کی وجہ سے بہت ساری سڑکیں خراب ہوئیں۔ میرے حلقہ اسمبلی میں تین چار بڑے بڑے نالے ہیں۔ بیگم بازار پولیس اسٹیشن سے لے کر سی پی ایس تک اس نالہ کی وجہ سے بارش کے اس پانی کا اثر ہوا۔ آج بیگم بازار پی ایس بھی اس نالہ کے پانی سے متاثر ہوا۔ یعنی اگر تھوڑی سی بھی بارش ہوئی تو اس نالہ کا پانی باہر نکل کر اس پولیس اسٹیشن میں دس فٹ تک جمع ہو جا رہا ہے۔ یہ مسئلہ اب سے نہیں، تین چار سالوں سے بڑھ گیا ہے، کیونکہ ایک تو اس نالہ پر قبضے بڑھ گئے اور دوسری چیز اس نالہ کی بالکل بھی desilting نہیں ہوتی۔ میں سمجھتا ہوں کہ جی ایچ ایم سی میں جتنی بدعنوانیاں ہو رہی ہیں، اتنی بدعنوانیاں کسی اور محکمہ میں نہیں ہو رہی ہیں۔ Desilting کے لئے فنڈس منظور ہوتے ہیں، کنٹراکٹر آتا ہے، desilting نہیں ہوتی، لیکن اس کو فنڈ تو منظور ہو جاتا ہے۔ یہ صورت حال ہے میڈم۔ اور ساتھ ہی ساتھ ہم نے جی ایچ ایم سی کمشنر کو بھی بلایا تھا، بیگم بازار سے سی پی ایس تک ہم نے ان کو پورا نالہ بتایا، اور نالہ پر کتنے قبضے ہو گئے، اور آج تک جو desilting نہیں ہوئی، یہ ہم نے کمشنر صاحب کو بھی بتایا۔ میڈم! ہمارے جو مسائل ہیں، وہ ہم کس کو بولنا؟ کیا کمشنر صاحب کو بولنا؟ ہم بار بار ہمارے منسٹر صاحب کو کال کر رہے ہیں، ان کو میسج بھیج رہے ہیں، اور ان کو ٹریٹ کر رہے ہیں، لیکن اگر کسی بھی طرح کا کوئی response نہیں آ رہا ہے تو ہم کیا کرنا؟ ہم منسٹر صاحب ہی سے پوچھنا چاہتے ہیں کہ اگر یہ مسئلہ پیش آئے تو ہم کس کو بولنا؟

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజాసింగ్ గారు వారి నియోజక వర్గంలో నాలాలు, వాటి పూడికతీత మరియు అధిక వర్షపాతం వల్ల ఉత్పన్నమైన సమస్యల గురించి చెప్పారు. తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ రవీంద్ర కుమార్ రమావత్:–** అధ్యక్షా, నేను అడగబోయే ప్రశ్న ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించింది. దేవరకొండ నియోజక వర్గంలో గత మూడు సంవత్సరాల నుండి వర్షాలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవడం లేదు. వర్షం ద్వారా కానీ, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గానీ డిండి రిజర్వాయర్‌లోకి 25ఫీట్ల వరకు నీళ్లు వచ్చాయి. డిండి రిజర్వాయర్‌ను మొత్తం 36ఫీట్ల వరకు నింపి, తద్వారా క్రింద వున్న కుంటలు, చెరువులు నింపితే కానీ త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేట్టు లేదు. ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా, హైయ్యర్ బోర్ల ద్వారా మంచినీటిని సప్లై చేస్తున్నాము. కాబట్టి, దేవరకొండ నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు డిండి రిజర్వాయరును నింపడం ద్వారా క్రింద ఉన్న చిన్న చిన్న చెరువులు, కుంటలు నింపితే గాని ఈ సమస్య పరిష్కారం కాదు. కాబట్టి, ఈ విషయమై గౌరవ మంత్రిగారు ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళతామని తెలియజేస్తున్నాను.

**శ్రీ చెన్నమనేని రమేష్ :–** అధ్యక్షా, గ్రామీణ పరిపాలనా వ్యవస్థలో సుంకర్ల పాత్ర గొప్పదని మనకి తెలుసు. గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి గౌరవప్రదమైన వేతనాలు పెంచి, గుర్తింపును ఇవ్వడం జరిగింది. కానీ ఈ మధ్య కాలంలో కొన్నిచోట్ల ఇసాదార్లు, అసల్‌దార్ల మధ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. అక్కడి మండల అధికారులు సమస్యను పరిష్కరించిన చోట బాగానే వుంది. కాని పరిపాలనా పరమైన విధానం లేక కొన్నిచోట్ల సమస్యలు వస్తున్నాయి. సమస్యలు జీతాలు పెంచిన కారణంగా వస్తున్నాయా లేక ఇతర కారణాల వస్తున్నాయా అనే విషయాన్ని ప్రక్కన పెట్టి, ఇది తెలంగాణ వ్యాప్తంగా వున్న సమస్య. ఒక నియోజక వర్గంలో

పరిష్కరించుకునేది కాదు. కాబట్టి, ఈ విషయమై మంత్రిత్వ శాఖ సమగ్రమైన పాలసీని తీసుకువచ్చినట్లైతే బాగుంటుంది. చరిత్రలో మొదటి సారిగా సుంకర్లకు వేతనాలు పెంచి గౌరవం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఇస్లాదార్లు, పట్టాదార్ల విషయంలో ఒకే విధానాన్ని ఏర్పాటు చేసినట్లైతే వారికి న్యాయం జరుగుతుందని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ ఎల్గనమోని అంజయ్య:–** అధ్యక్షా, వ్యవసాయ శాఖమంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. మా నియోజక వర్గంలో గత నాలుగైదు సంవత్సరాల నుంచి వర్షాలు లేక రైతులు పంటలు నష్ట పోయారు. ముఖ్యంగా మేసవి కాలంలో కురిసిన వర్షాలకు మొక్కజొన్న, పత్తి పంటల్ని వేశారు. మేసవిలో కురిసిన వర్షాల వల్ల మొక్కజొన్న పంట పాడైపోయింది. ప్రత్తి పంట కొద్దిగా నీళ్ల పదునుకు ఆగుతుంది కాబట్టి, రేగడి పొలాల్లో కొంత ప్రత్తి పంట కాపు కాసింది. ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు ప్రత్తి పండే పొలంలోని విత్తనాలు పడి మొలకెత్తాయి. కాబట్టి, ప్రత్తికి బోనస్ ధర ప్రకటిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఎన్నడూ లేని విధంగా వర్షాలు కురిసి నీళ్లు రావడం వలన షాద్‌నగర్‌లోని ప్రజలు సంతోషంగా ఉన్నారు.

**శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

11.50 ఉ. **శ్రీ ఇ. రవీందర్ రెడ్డి:–** అధ్యక్షా, ఇది నాయిని నర్సింహారెడ్డి గారికి సంబంధించిన ప్రశ్న. భవన నిర్మాణ కార్మికులు గత ఐదు రోజుల నుంచి నిరాహారదీక్షలు, ఆందోళన చేస్తున్నారు. వారి డిమాండ్స్‌లో స్వచ్ఛమైన డిమాండ్స్ కూడా వున్నాయి. కనుక కార్మికుల్ని పిలిపించి మంత్రి గారు మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే నియోజకవర్గాల్లోని మిషన్ కాకతీయ మరియు రోడ్ల నిర్మాణాల వంటి పనులన్నీ ఆగిపోయాయి. కనుక, భవన కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గారు కానీ, కార్మిక శాఖ మంత్రి గారు కానీ మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని మీ ద్వారా ఈ సందర్భంగా కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** గౌరవ సభ్యులు రవీందర్ గారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలిపి సమస్యను పరిష్కరిస్తాను.

**శ్రీ రెడ్యా నాయక్ (డోర్నకల్):–** అధ్యక్షా, 2015-16 సంవత్సరంలో సి.ఆర్.ఎఫ్., నాన్ సి.ఆర్.ఎఫ్ ఫండ్స్ క్రింద మంచినీటి బావుల్లో పూడిక తీయడానికి, లోతు తీయడానికి, అదేవిధంగా రైతుల దగ్గర వున్న బావుల్ని కిరాయికి తీసుకుని గ్రామాలకు త్రాగునీరు అందించే విషయమై, పనులు మంజూరై సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నది. నా నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులు విడుదల చేయాల్సి వుంది. కాని రెండు సంవత్సరాలుగా ఆ నిధులు విడుదల కాలేదు. ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు పనులు చేసి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ సి.ఆర్.ఎఫ్, నాన్ సి.ఆర్.ఎఫ్ నిధులు విడుదల చేయలేదని, బావులు కిరాయికి ఇచ్చిన రైతులు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారని అడుగుతున్నారు. పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. కనుక ఆ నిధుల్ని ఎప్పుడు విడుదల చేస్తారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

**శ్రీ జూపల్లి క్రిష్ణారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్థావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER:- The House is adjourned for tea break for 15 minutes.

(The House then adjourned at 11.53 AM, for 15 minutes)

12.10 మ. (తేనీటి విరామానంతరం సభ తిరిగి మ. 12.15 నిమిషాలకు ప్రారంభమైంది)

(అధ్యక్షస్థానంలో ఉపసభాపతి ఉన్నారు)

MADAM DEPUTY SPEAKER:- Please resume your seats. హరిత హారం పై లఘు చర్చ.

## లఘు చర్చ
## హరిత హారం గురించి

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని తీసుకున్నది. హరితహారం గురించి లఘుచర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ముందుగా డిప్యూటీ స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణకు హరితహారం అంటే తెలంగాణ రాష్ట్ర గుండెల మీద ఒక ఆకుపచ్చ తోరణం, ఒక మణిహారం లాగ చాలా గొప్ప ప్రయత్నంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చాలా సాహసోపేతంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. జీవపరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని, అవగతం చేసుకొని, ఈ రోజు తెలంగాణలో హరితహారం కార్యక్రమాన్ని మనం ప్రారంభించుకోవడం జరిగింది. ఎక్కడైన సరే, ప్రపంచ దేశాలు, ఖండాలకు దేశాలకు అతీతంగా, ఈ రోజు మానవాళిని శాసిస్తూ, ఒక భూతంలాగ, భూమి మీద ఉన్నటువంటి తాపం ఒక విలయ తాండవం చేస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తున్నది. గ్లోబల్ వార్మింగ్‌కు సంబంధించి దేశాలు, విదేశాలన్నీ కలిసి జరుపుతున్నటువంటి కాన్ఫరెన్స్‌లను మనం చూస్తే మనకు అవగతం అవుతుంది. రీసెంట్‌గా ప్యారిస్‌లో జరిగినటువంటి మీటింగ్‌లో దాదాపు 150 దేశాలు, కాగ్ 21 పేరుతో కాన్ఫరెన్స్ ఆఫ్

పార్టీస్, అంటే ఒకదేశం ఒకపార్టీగా ఆ చర్చలో పాల్గొన్నది. జరుగుతున్న గ్లోబల్‌వార్మింగ్‌ను అరికట్టాలంటే, ఏమి చేయాలనే ఒక దిశా నిర్దేశం కోసం ఒక కాన్ఫరెన్స్‌ను నిర్వహించుకోవడం జరిగింది. అభివృద్ధి వెనుకనే వినాశనం దాగి ఉంటుంది. మనిషి ప్రయోజనం వెనుక విధ్వంసం పొంచి ఉంటుందనేది జరుగుతున్నటువంటి క్రమంలో మనకు అర్థమవుతూ వస్తున్నది.

మనిషి మనుగడ సాగించడంలో మొదట అడవుల మీద బ్రతికినటువంటి పరిస్థితి ఉండేది. దాని తర్వాత వ్యవసాయాన్ని చేసుకోవాలనుకున్నప్పుడు అడవులను ధ్వంసం చేసి చదును చేసుకొని వ్యవసాయం దిశగా అడుగులు వేసిన పరిస్థితులు ఉన్నాయి. దాని తర్వాత అర్బనైజేషన్‌కు అలవాటు పడినప్పుడు, అర్బనైజేషన్ క్రమంలో పూర్తిగా ఎక్కడికక్కడ ఉన్న అరణ్యాలను ధ్వంసం చేసి, పల్లెల నుంచి పట్టణాలకు వలస వస్తున్నారు. పట్టణాలు పెరుగుతున్న క్రమంలో మొత్తానికి మొత్తం అడవులు ధ్వంసం అవుతున్నటువంటి క్రమం కూడా మన కళ్ల ముందు సాక్షాత్కారం అవుతున్నది. వీటన్నింటిని గమనంలోకి తీసుకొని ఎప్పుడైతే అర్బనైజేషన్ డెవలప్ అయి పారిశ్రామికీకరణ పెరిగిందో, పెరిగిన టువంటి పారిశ్రామికీకరణ ద్వారా అభివృద్ధితోపాటు వినాశనం, మనిషియొక్క ప్రయోజనంతోపాటు విధ్వంసం పొంచి ఉండటానికి కూడా కారణం అదే.

ఫ్యాక్టరీల ద్వారా విషవాయువు విసర్జిస్తూ ఉంటే, పెరిగిపోతున్నటువంటి గ్లోబల్‌వార్మింగ్‌ను తట్టుకోవడం కోసం ఏలాంటి ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని, గ్రీన్ హౌస్ వాయువులో విడుదల చేసేటటువంటి క్రమాన్ని కూడా పరిశీలించుకుంటే ఈ రోజు భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. గ్రీన్‌హౌస్ వాయువు విడుదలలో మొదటి స్థానంలో చైనా, రెండవ స్థానంలో అమెరికా మూడవస్థానంలో భారతదేశం ఉన్నది. కాగ్21 పేరుతో, ఆపరేషన్ గ్లోబల్‌వార్మింగ్ పేరుతో, ఎలాంటి చర్యలను చేపట్టడం ద్వారా ఒక చట్ట భద్రతను తీసుకొని రావచ్చనే ఒక నిర్ణయాన్ని వివిధ దేశాలకు చెందిన వారు ఆ రోజు అక్కడ ప్రదర్శించారు. పారిశ్రామికీకరణ తర్వాత గతంలో 0.69 శాతం ఉష్ణోగ్రత పెరిగితే, దాదాపు ఈ రోజు మరొక్క శాతం ఎక్కువ ఉష్ణోగ్రత పెరిగినట్లు కనపడుతున్నది. 21వ శతాబ్దం చివరికి 4.5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉన్నది. దీనితో మొత్తం మానవ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నది. వీటన్నింటిని గమనించిన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఏ ప్రయత్నం ద్వారా వీటన్నింటిని పరిష్కరించవచ్చు. ప్రకృతిలో వస్తున్నటువంటి విలయతాండవం అనుకోండి, ప్రకృతిలో సమతౌల్యం లోపించడం అనుకోండి, వీటన్నింటికి కారణాలేవి అని ఆలోచించిన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు తెలంగాణకు హరితహారం అనేటువంటి ఒకమంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వచ్చారు.

**12.20 ని.** ఒక యజ్ఞం లాగ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. యజ్ఞం చేస్తే అందులో చెక్కముక్కలు వేస్తాము. కాని హరితహారం అనే యజ్ఞం ద్వారా చెట్లను నాటాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. చైనాలో గ్రీన్ వాల్ ఆఫ్ చైనా పేరుతో 4500 కిమీ మొక్కలు నాటే ప్రయత్నం చేశారు. బ్రెజిల్‌లో, అమేజాన్ నదీ తీరంలో, వన్ బిలియన్ ట్రీస్ ఫర్ అమేజాన్ పేరుతో మొక్కలను నాటారు. తెలంగాణ హరితహారం పేరుతో మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి నాంది పలికారు. ముఖ్యమంత్రి గారు జూలై 3, 2015 న మొదటి విడత హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, చిలుకూరు బాలాజి టెంపుల్ ప్రాంగణం నుండి ఆ కార్యక్రమాన్ని మొదలుపెట్టి, ఆ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు. అయిదు సంవత్సరాల కాలంలో మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలను నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మేరకు, దాన్ని పూర్తి చెయ్యాలని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. మనకు అవగాహన ఉంది. అడవి 33 శాతం ఉంటేనే, ప్రకృతి సమతుల్యత సాధ్యం అవుతుంది, లేదంటే ప్రకృతి విలయతాండవం చేసే అవకాశం ఉంది. రష్యాలో మనిషికి సగటున4461 చెట్లు, అమెరికాలో 716 చెట్లు, చైనాలో 102 చెట్లు ఉన్నాయని ఒక సంస్థ తన నివేదికలో పేర్కొంది. ఇప్పుడు మొత్తం భూమి మీద, మనిషికి సగటున 422 చెట్లు సంఖ్య ఉంది. భారతదేశంలో సగటున మనిషికికేవలం 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. కాబట్టి ఆ పరిస్థితి నుండి బయటపడడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారు. స్పష్టమైన అవగాహనతో అందరితో చర్చించి సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి నాంది పలికారు. అశోకుడు చెట్లు నాటించాడని హిస్టరీలో చదివాము. అశోకుడి నుండి కేసీఆర్ గారి వరకూ మధ్యలో ఎవరి పేరూ విన్న దాఖలాలు లేవు. అయిదు సంవత్సరాల కాలంలో 230 కోట్ల మొక్కలను నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత, అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేసి స్పష్టమైన ప్రణాళికతో మొదటి విడతలో చిలుకూరు బాలాజి ఆలయ ప్రాంగణం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భాన్ని, ముఖ్యమంత్రి గారిని, చరిత్ర మరచిపోదు. అందుకు ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు తీసుకున్న నిర్ణయంలో భాగంగా, అటవీ ప్రాంతంలో ఇన్ని మొక్కలుండాలి, జీహెచ్ఎంసీలో ఇన్ని మొక్కలుండాలి, హెచ్ఎండీఏ పరిధిలో ఇన్ని మొక్కలుండాలని కూలంకషంగా చర్చించి ఆ దిశగా మొక్కలను నాటాలని ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. వంద కోట్ల మొక్కలను అటవీ ప్రాంతంలో, 120 కోట్ల మొక్కలను అటవీయేతర ప్రాంతంలో, పది కోట్ల మొక్కలను హెచ్ఎండీఏ ప్రాంతంలో, ఏడు కోట్ల మొక్కలను జీహెచ్ఎంసీ ప్రాంతంలో నాటాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్తున్నారు. అయిదు సంవత్సరాల కాలంలో 230 కోట్ల మొక్కలను నాటాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దానితోపాటు ప్రతి గ్రామంలో నలభై వేల మొక్కలను, ప్రతి నియోజకవర్గంలో నలభై లక్షల మొక్కలను నాటాలని టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తోంది. మూడవ విడత కార్యక్రమానికి సంబంధించి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్న సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను. మొదటి విడతలో పదహారు కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండవ విడతలో, ఉమ్మడి నల్గొండలో జూలై 8, 2016లో రికార్డ్ స్థాయిలో లక్షా యాభైవేల మొక్కలను నాటారు. అబ్దుల్లాపూర్‌మెట్ నుండి కోదాడ చివరి గ్రామం వరకూ లక్షా యాభై వేల మొక్కలను నాటాలని ముఖ్యమంత్రి గారు భావించి, ఆ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, లక్షా యాభై వేల మొక్కలను నాటించారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, 31.67 కోట్ల మొక్కలను, రెండవ విడతలో, నాటాలని ప్రయత్నం చేసి ముందుకు వెళ్లిన సందర్భాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మూడవ విడతలో భాగంగా, జూలై, 12/2017లో కరీంనగర్‌లో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి హాజరై, హరితహారం గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పారని తెలియజేస్తున్నాను. అనుకున్నటువంటి టార్గెట్‌ను రీచ్ అవడానికి, రెండున్నర సంవత్సరాల కాలంలో 47.98 కోట్ల మొక్కలను నాటి ముందుకు వెళ్లారు. మూడవ విడతలో నలభై కోట్ల మొక్కలను నాటే విధంగా టార్గెట్ పెట్టుకొని ముందు ముందుకెళ్తున్న పరిస్థితిని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. గడచిన ముప్పై అయిదు సంవత్సరాల నుండి చూస్తే, 3.17 లక్షల హెక్టార్లలో మాత్రమే మొక్కలు నాటి, అటవీ పునరుద్ధరణ కోసం జరిగిన ప్రయత్నాన్ని చూశాము. కాని ఈ మూడు సంవత్సరాలలో 4.37 లక్షల హెక్టార్లలో ప్లాంటేషన్ జరిగింది. కేవలం మూడు సంవత్సరాలలో, ఒక మహోద్యమం లాగ, ఒక కల్పనతో ఇంత పెద్దఎత్తున చెట్లను నాటారు. ఈ యజ్ఞంలో నేను కూడా భాగం అయినందుకు ఆనందంగా ఉందని మరొకసారి ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**12.30 మ.** ప్రధానంగా మొక్కలకు సంబంధించి మనందరికీ తెలిసిన ప్రకారం మొక్కలు మన జీవిత కాలంతోబాటు చివరి వరకు కలిసొచ్చే ఒక సహవాసం, ఒక జీవనం, ఒక స్నేహితం దానితో ముడిపడి ఉంటాయి. మనం చిన్నప్పుడు ఊగే ఊయల నుంచి ముసలి తనంలో మూడవ కాలుగా ఉపయోగపడే కట్టె దగ్గరి నుంచి చని పోయిన తరువాత మనను పేర్చే పాడె, కాష్టం వరకు చెట్లు మనతో కలిసి ప్రయాణం చేస్తాయి. అందువల్లనే గతంలో ప్రతి ఒక్కరి ఇంటి ముందు చెట్లను పెంచుకునేవారు. చెట్లను చూసుకొని ఆనందపడే పరిస్థితి గతంలో ఉండేది. మా అమ్మమ్మ గారి గ్రామమైన నల్గొండ జిల్లా పక్కన ఉండే బుద్ధారం గ్రామానికి వెళితే వారి ఇంటి ముందు రెండు పెద్ద వేపచెట్లు ఉండేవి. ఆ రెండు వేపచెట్లను చూసుకొని ఎప్పటికైనా సరే ఈ రెండు చెట్లను కట్‌చేస్తే ఇంటికి కావలసిన దర్వాజలు, దూలాలు వస్తాయని ఆనందించేవారు. కానీ ఇప్పుడు ఎక్కడ కూడా ఆ పరిస్థితి కనబడటం లేదు. దీని గురించి వివిధ దేశాలలో ఏ రకమైన పద్ధతిని అనుసరిస్తున్నారనే విషయం చూసినట్లైతే చైనా లాంటి దేశంలో ఇంటి నిర్మాణానికి కావలసిన పర్మిషన్‌కు వెళితే అక్కడి నిబంధనల ప్రకారం నిర్మాణానికి ఇచ్చిన పర్మిషన్ ప్రకారం ఇంటి నిర్మాణం చేసిన తరువాత మిగిలిన ఖాళీ స్థలంలో ఇన్ని చెట్లు పెడితేనే ఇంటికి పర్మిషన్ ఇస్తామనే నిబంధన పెట్టుకున్నారు. అవసరమైతే అర్బనైజేషన్ అవుతున్న సందర్భంలో అర్బన్‌లో బాగా ఇబ్బందికరమైన పరిస్థితులు కనబడుతున్నాయనుకున్నప్పుడు ఆ గ్యాప్‌లను ఫుల్‌ఫిల్ చేయాలనుకుంటే మనం కూడా నూతన చట్టాలను తీసుకొచ్చి అర్బన్ ఏరియాలలో గానీ, టౌన్‌లలో గానీ, గ్రామాలలో గానీ ఆ సందర్భానికి అనుగుణంగా నూతన చట్టాలను తీసుకొచ్చి మొక్కలను కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. కాబట్టి దాని గురించి కూడా ఆలోచన చేస్తే బాగుంటుంది.

నా తుంగతుర్తి నియోజకవర్గానికి పక్కనే బార్డర్‌గా ఉన్న పాత వరంగల్ జిల్లాలో అడవుల శాతం ఎక్కువ కాబట్టి మిగతా నల్గొండ జిల్లాతో పోల్చి చూస్తే నా నియోజకవర్గంలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదవుతున్నందున నా నియోజకవర్గ ప్రజలు కొత్తగా చెట్లు నాటాల్సిన అవసరమేమిటనే నెగ్లిజెన్స్ వారిలో కనబడుతున్నది. అలా కాకుండా రాష్ట్రంలో ఎక్కడ సమస్య వచ్చినా సదరు సమస్య నాది అని భావించినప్పుడే భాగస్వాములమవుతామనే విషయాన్ని పక్కనబెట్టి సమస్య రాకముందే ముందుగానే పసిగట్టి ఆ సమస్య భవిష్యత్ తరాలను అణచివేయకముందే మేల్కొని, మనకు మనమే హరితహారంలో భాగస్వాములమై ముందుకు సాగితే వంద శాతం తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా, ఒక పచ్చని తోరణంగా ఈ భారత దేశానికే ఒక తలమానికంగా కనబడుతుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

గత ప్రభుత్వాలు చెట్ల గురించి ఏడాదికి కేవలం రూ.13 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నేటివరకు రూ.1717 ఖర్చు చేయడం జరిగింది. మూడు సంవత్సరాలకు కలిపి రూ.1717 కోట్లు ఖర్చు పెడుతున్నామంటే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ముందుకు సాగుతున్నదనేది అర్థమవుతున్నది. ప్రకృతి వలన వచ్చిన విలయతాండవాన్ని అరికట్టడం కోసం ఏ విధంగా ప్రయత్నం చేస్తున్నామనేది మనం అర్థం చేసుకోవచ్చు. హరితహారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం ఖర్చు చేసిన డబ్బు సగటున రూ.400 కోట్లు ఒక సంవత్సరానికి అంటే గతంలో ఏడాదికి రూ.13 కోట్లు ఖర్చు చేయడం నుంచి ఇప్పుడు సంవత్సరానికి రూ.400 కోట్లు అంటే దాదాపుగా 30 రెట్లు ఎక్కువ ఖర్చు పెడుతున్న పరిస్థితి మనందరికీ కనబడుతున్నది. ప్రధానంగా గతంలో ఉండే ఫారెస్టు డిపార్ట్‌మెంటుకు సంబంధించిన మ్యాన్‌పవర్ గానీ, మిషినరీ గానీ పెంచడం ద్వారా వారికి బాధ్యతలు అప్పజెప్పడమే కాకుండా అడవులను పెంచాలి వాటి ద్వారా మానవాళికి ఇబ్బంది కలుగకుండా చూడాలి అనే బాధ్యతను అప్పజెప్పడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వారి

అవసరాల నిమిత్తం కావలసిన ఎంప్లాయ్‌మెంట్, మిషినరీ లేదంటే వెహికిల్స్ గురించి గానీ ఆలోచన చేసి ఎవరూ అడకపోయినా హరితహారం ప్రాధాన్యతను గౌరవ ముఖ్యమంత్రి గారు గమనించి అటవీశాఖ అవసరాల నిమిత్తం గతంలో ఉండే 28 ఫారెస్ట్ డివిజన్‌లను ఇప్పుడు దాదాపు 37కి పెంచిన పరిస్థితిని మరొక్కసారి మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా రేంజీల సంఖ్య కూడా దాదాపు 106కి పెంచడంతోబాటుగా దాంట్లో ఉన్న సెక్షన్‌లకు సంబంధించి 406 నుంచి 831 పెంచడం జరిగింది. బీట్లకు సంబంధించి ఎక్కడైతే బీట్ సెంటర్లు ఉన్నాయో ఆ బీట్ల సంఖ్యను కూడా 1428 నుంచి దాదాపు 3132 వరకు పెంచారంటే ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్ మొత్తం అభివృద్ధికి ఒక నాంది అని తెలియజేస్తూ ఇది కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం చేసుకున్న డివిజన్లతోబాటు ఉద్యోగుల సంఖ్యను కూడా పెంచుకోవాల్సిన అవసరముంటుంది కాబట్టి, కొత్తగా 214 పోస్టులను పెంచి 67 రేంజ్ ఆఫీసర్లు, 90 సెక్షన్ ఆఫీసర్లు, 1857 బీట్ ఆఫీసర్లు మరో 44 ఇతర పోస్టులు, మొత్తం 2014 పోస్టులను మంజూరు చేసి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది.

అడవులు అంతరించి పోతున్న తరుణంలో అలా కాకుండా మనం ఒక నిర్ణయం తీసుకొని చెట్లను నాటించాలనే ప్రయత్నం చేస్తున్నాము. అదే సందర్భంలో ఉన్నటువంటి చెట్లను నరికి దానిమీద వ్యాపారం చేస్తున్నవారు, వివిధ రకాల కలపను అక్రమంగా ఎగుమతి, దిగుమతి చేస్తున్నవారిని అరికట్టాల్సిన బాధ్యత మన మీద ఉంటుంది. అలాగైతేనే మనం ఎంచుకున్న కార్యక్రమం పూర్తి సాఫల్యం దిశగా పోతుంది. లేకపోతే ఇది మధ్యలోనే వదిలేసే పరిస్థితి ఉంటుంది కాబట్టి దానిమీద సీరియస్‌గా ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో దాదాపు 15వేల కేసులు సంవత్సరానికి నమోదైతే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటన్నింటిని అరికట్టే ఇంకా చట్టం అమలును కఠినతరం చేసిన తరువాతే సంవత్సరానికి కేవలం 5వేల కేసులు మాత్రమే నమోదవుతున్నాయి. వారికి సంబంధించిన కేసుల విషయంలో, ఎంప్లాయ్‌మెంట్ విషయంలో, డివిజన్‌ల విషయంలో ఉన్నటువంటి అవగాహనతోనే వారికి కావలసిన వాహనాలు దాదాపు 237 గతంలో ఉంటే 2143 వాహనాలను కొత్తగా తీసుకొని డిపార్ట్‌మెంటును అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నది. తద్వారా ఈ హరితహారం అనే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడానికి ఇవన్నీ దోహదపడతాయనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

అదే సందర్భంలో NREGS నుంచి నిధులు రాబట్టే అవకాశాన్ని కూడా ఉపయోగించుకునే విధంగా వారు ఏర్పాటు చేసుకున్న నర్సరీలు ఇప్పటివరకు 5వేల గ్రామాలకు అంటే ప్రతి రెండు గ్రామాలకు కలిపి ఒక నర్సరీ ఏర్పాటు చేసే విధంగా ముందుకు పోతే, ఈ ఏడాది నుంచి అవసరమనుకుంటే కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలను కలుపుకొని అవకాశముంటే, 10వేల వరకు నర్సరీలను ఏర్పాటుచేసుకొని ఎక్కడికక్కడ వారికి కావలసిన ప్లాంటేషన్‌కు మనం అవకాశమిస్తే, గ్రామాలలో కూడా రైతులందరూ ముందుకొచ్చి హరితహారంలో భాగస్వాములవుతారని ఆశిస్తున్నాను. మొక్కలను గ్రామ పంచాయతీలకు పంపించి వాటిని అక్కడ ఉండే రైతులకిచ్చి ప్లాంటేషన్ చేసుకోమని చెప్పినప్పుడు మాత్రం గ్రామ పంచాయతీల వరకు ట్రాన్స్‌పోర్టేషన్ చేసుకునే విషయంలో కొంచెం గందరగోళం నెలకొన్నది. ఎందుకంటే వారు మొక్కలను తెచ్చుకోవాలంటే ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు వారి జేబులో నుంచి పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని సర్పంచులు వాపోతున్నందున దానికి సంబంధించి గ్రామ పంచాయతీకి XIV ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చిన నిధుల నుంచి ఖర్చు చేసుకునే అవకాశమిస్తే ఇంకా ఎఫెక్టివ్‌గా ఇది ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీలవుతుంది. వారు కూడా పూర్తిస్థాయిలో ఇన్‌వాల్వ్ అవుతున్న విషయాన్ని గమనించుకొని ఇలాంటి ప్రతిపాదనలను దయచేసి గమనంలోకి తీసుకోవాలని మరొక్కసారి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇచ్చిన చెట్లను నాటుకోవడం, నాటిన తరువాత వాటికి కావలసిన సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని వాటిని పెంచే పరిస్థితి కనబడాలి. కేవలం పేపర్ల మీదనే ఇన్ని లక్షల మొక్కలు నాటాం, అన్ని లక్షల మొక్కలు నాటాం అని కాకుండా నిజంగా నాటిన మొక్కలన్నింటిని కాపాడుకొని సర్వైవల్ పర్సెంటేజీని పెంచుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం చేస్తున్న ప్రయత్నంలో దాదాపుగా సగానికి పైగా అంటే సర్వైవల్ 81.57 పర్సెంటేజీగా కనబడుతున్న విషయం మనం గమనంలోకి తీసుకోవాలి. చెట్లు పెరగాలంటే సకాలంలో వర్షాలు రావాలి, ఒకవేళ ఎండాకాలంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతే ఎట్లా వాటిని రక్షించుకోవాలనే సమస్య తలెత్తినప్పుడు కూడా ట్యాంకర్లను ఏర్పాటు చేసుకొని చెట్లు చనిపోకుండా చూడాలి. ఈరోజు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 3,200 ట్యాంకర్లను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి నాటిన మొక్కలన్నింటిని కాపాడుకునే ఒకగొప్ప ప్రయత్నాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని మరొకసారి సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

**12.40 మ.** వీటితో బాటుగా ఈ సారి మూడవ విడత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాటిన మొక్కలను కాపాడుకోవడానికి గ్రీన్ బ్రిగేడియర్ పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ డిపార్టుమెంట్‌లకి సంబంధించిన వాళ్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు అందరిని ఇన్‌వాల్వ్ చేస్తూ వాళ్లు, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క యూనిట్‌కి బ్రిగేడియర్‌లా పనిచేస్తూ వాటిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని మా నియోజకవర్గానికి సంబంధించి నేనే బ్రిగేడియర్‌గా పని చేస్తూ, మిగతా అందరిని కూడా ఇన్‌వాల్వ్ చేస్తూ ముందుకు పోయే ప్రయత్నం చేస్తున్నాను. ఎక్కడైతే మొక్కలు నాటుతామో, ఆ నాటిన మొక్కలను

సర్వైవ్ అయ్యే విధంగా, ఎక్కడ చిన్న సమస్య వచ్చినా, అవసరమైతే మనం ముందుకు పోయి పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలి. ఖాళీ బోరుబావుల్లో పిల్లలు పడుతున్నారని బోర్లను ఎక్కడా కూడా వేయాల్సిన అవసరం లేదని నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి రోజూ ప్రతి మనిషికి 100 లీటర్ల చొప్పున సరఫరా చేస్తాం కాబట్టి, బోర్లు అవసరం లేదని అన్నా కూడా హరితహారం మొక్కలకి సంబంధించిన రక్షణ విషయంలో బోర్‌లకు పర్మిషన్ ఇవ్వాలని స్పెషల్‌గా రిక్వెస్ట్ చేస్తే, ప్రభుత్వం సానుకూల దృక్పథంతో బోర్లు వేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చింది. వ్యక్తిగతంగా కాకుండా కొన్ని ప్రాంతాల్లో ఇనిస్టిట్యూషనల్‌గా ఏర్పాటు చేసిన ప్లాంట్స్ అనగా గౌడ సామాజిక వర్గానికి సంబంధించి నందన వనాల ఏర్పాట్ల విషయంలో వారికి బోర్‌వెల్ ఇచ్చి, నియోజకవర్గ వ్యాప్తిగా వాటిని కాపాడుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిగతా సహచర శాసనసభ్యుల దగ్గర జరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా జరగాలని ఆశిస్తున్నాము.

మొక్కలను రక్షించుకోవాలనే నేపథ్యంలో 4 లక్షల 79 వేల 244 మంది గ్రీన్ బ్రిగేడియర్‌లను ఏర్పాటు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ముందుకుపోతోందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా మా దగ్గర ప్రత్యేకంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి ప్రతి శుక్రవారం గ్రీన్ డే పేరుతో ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ, ప్రజలందరూ అందరూ కూడా అవకాశం ఉన్నట్లైతే ఆ రోజు గ్రీన్ టీ షర్ట్ గానీ, షర్ట్ గానీ వేసుకొని వారి ఇంటి ముందున్న మొక్కలను కాపాడుకునే విధంగా గ్రీన్ డే పేరుతో ఇచ్చిన మొక్కలన్నింటిని పెంచుకునేందుకు ఎక్కడా ఇబ్బంది కలగ కుండా ఉండే ప్రయత్నానికి నాంది పలికే విధంగా ఒక మంచి నిర్ణయం తీసుకొని ముందుకు సాగుతున్నాము.

వానలు వాపస్ రావాలి, అడవులకు వానరాలు వాపస్ చేరాలి అని కేసీఆర్ గారు చెబుతున్న కాన్సెప్ట్. తద్వారానే ఈ రోజు గ్రామాల్లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి ఉంటుంది. లాస్ట్ టైమ్ సెషన్‌లో సహచర సభ్యులు రసమయి బాలకిషన్ గారు మాట్లాడుతూ, కోతులకి సంబంధించిన విషయాలని ప్రస్తావించి జరిగిన సంఘటలను దాదాపు అందరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోజు ఏ నియోజకవర్గానికి గానీ, ఏ ఊరుకు గానీ పోయినా కూడా ఆ సమస్య చాలా తీవ్రతరంగా కనిపించే పరిస్థితి కనబడుతోంది.

నా నియోజకవర్గం తుంగతుర్తిలో కూడా కోతులు పంటల మీద పడి, ఇండ్ల మీద పడి పెడుతున్న ఇబ్బందిని చివరిసారి సెషన్‌లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తే వారు కూడా నా పేరు ప్రస్తావిస్తూ రిప్లై చెప్పిన సందర్భం కూడా చూస్తున్నాము. గ్రామాల్లోకి వెళ్లినప్పుడు ఆ కోతులని పట్టుకోవాలని, అది చేయాలని, ఇది చేయాలని ప్రజలు మాకు కంప్లైంట్ చేస్తున్నారు. మీరు పట్టుకోవచ్చు కదా, మీరు పట్టుకొని ఏదైనా చేయవచ్చు కదా అంటే కోతులని దేవునిలా పూజిస్తాం, హనుమంతుడు కాబట్టి మేము ఏమీ చేయము, మీరే చేయాలి సార్ అంటున్నారు. పాపం మాత్రం మాకు తాకొద్దు ప్రజాప్రతినిధులకు తాకినా ఏమీ కాదనే ధోరణిలో ఉన్న పరిస్థితి మాకు ఎదురౌతోంది.

కోతులను ఇండ్ల దగ్గర నుంచి బయటకు పంపించేందుకు కొండెంగలను తీసుకొచ్చి పెట్టినప్పటికీ కూడా ఆ కోతులన్ని కలిసి కొండెంగను చంపే పరిస్థితి ఉందే కానీ, కొండెంగలు మాత్రం కోతులను ప్రక్కకు పంపించే పరిస్థితి కనబడటం లేదు. ఇది ఒక్క ఊరిలోని పరిస్థితి కాదు. అధ్యక్షా నల్లగొండ పట్టణంలో మా ఇంట్లోకి కోతి వచ్చి నా రెండు సంవత్సరాల బాబుతో ముచ్చటపెట్టి పోతున్న పరిస్థితి. మా బాబు వచ్చి డాడీ కోతిని చంపేయనా అని అడుగుతున్నాడు. నేను బయపడి ఇంటికి చుట్టూ గ్రిల్ ఏర్పాటు చేసుకున్నాను. నల్లగొండ లాంటి పట్టణంలోనే అలాంటి పరిస్థితి ఉంటే గ్రామాల్లో ఉండే పరిస్థితిని దయచేసి అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఉన్న పరిస్థితి తీవ్రతను సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి మనం చేస్తున్న గొప్ప ప్రయత్నాన్ని ఏ విధంగా సాగిస్తున్నామో దాంట్లో ఇంకా అందరం మమైకమయ్యే విధంగా, ప్రజాప్రతినిధులతో బాటు, అధికారులతో బాటు, అందరం కలిసి వచ్చి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగస్వాములం అయ్యే విధంగా ముందుకుసాగాలని కోరుకుంటున్నాను.

ఈ రోజు చెట్టు కూడా దానికదే మనందరిని గుర్తు చేసే విధంగా అనేక విషయాలు చెప్పే పరిస్థితి కనబడుతోంది. నీడనిచ్చే గూడు నేనే, నువ్వు కట్టే బట్ట నేనే, ఆయువు నేనే, ప్రాణ వాయువు నేనే, కాడె నేనే, పాడె నేనే, నిన్ను కాల్చే కట్టె నేనే, నేనే తరువని, నీ బ్రతుకు తెరువని దయ చేసి నన్ను అర్థం చేసుకొని కనువిప్పు కాంచరా, ఒక మొక్కైనా నాటరా అని చెప్పి మొక్క అడుగుతున్న పరిస్థితి మన కళ్ల ముందర కనబడుతోంది. చివరగా ఒకే ఒక్క విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చి ముగించే ప్రయత్నం చేస్తాను. రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ఒక మాట చెప్పారు. నేను ఉడతను పెంచుకున్నాను. అది వెళ్లిపోయింది, పక్షిని పెంచుకున్నా పారిపోయింది. చెట్టును పెంచుకున్నా ఆ రెండు వచ్చి చెట్టు మీద చేరాయి. మూడూ నా దగ్గరే ఉన్నాయి. కాబట్టి ఈ రోజు సమాజం చెట్ల ఆవశ్యకతను గుర్తించి, భవిష్యత్ తరాల అవసరాలను గుర్తించి ఒక యజ్ఞం లాగా, యాగం లాగా ముందుకు సాగుతున్న హరితహారం కార్యక్రమం తెలంగాణకు మణిహారం లాగా మిగిలిపోతుంది. ఆ మణిహారం లాగా మిగిలిన పోయే కార్యక్రమంలో, ఇంత అద్భుతంగా ముందుకు సాగుతున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో మేము కూడా నిలబడి భాగస్వామంతో ముందుకు పోదామని, చరిత్రలో నిలిచే పోయే అంశాల్లో మన అందరం కూడా కలిసి భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న 230 కోట్ల మొక్కలను నాటే యజ్ఞంలో కలిసి కట్టుగా ముందుకు పోదామని మీ అందరికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల్):–** అధ్యక్షా, ధన్యవాదాలు. తెలంగాణలో ఉన్నటువంటి 24 శాతం పచ్చదనాన్ని 33 శాతానికి పెంచడానికి హరితహారం అనే కార్యక్రమం తీసుకొని గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. తెలంగాణా వ్యాప్తంగా 5 సంవత్సరాల్లో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంలో భాగంగా అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, సామాజిక అడవుల క్రింద 120 కోట్ల మొక్కలు, అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలో కూడా 10 కోట్ల మొక్కలను నాటాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొంది. ఈ యొక్క మంచి సంకల్పం, ఈ పథకం లక్ష్యాలన్నీ కూడా చాలా మంచివి. అయితే, గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ హరితహారం యొక్క తీరే లక్ష్యం లేనటువంటి హారంగా మారినట్లు కనబడుతోంది. మొక్కుబడిగా, తప్పనితంతుగా హరితహారం కొనసాగుతున్న తీరు మనకు ఈ రోజు కళ్లకు కట్టినట్లు కనబడుతోంది. పర్యావరణం కాపాడుకోవడం కోసం కాంక్రీట్ జంగిల్ నుంచి ఉపశమనం కోసం మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది. అయితే అది జరగాల్సిన తీరు సరిగ్గా లేదనేది మా బాధ.

(కొంత మంది అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను మధ్యలో మాట్లాడలేదు. దయ చేసి మధ్యలో కామెంట్ చేయకండి, తరువాత మైక్ తీసుకొని మాట్లాడండి. మధ్యలో మాట్లాడాలంటే నేను మిమ్మల్ని అనాల్సి వస్తుంది. అది వేరే జరుగుతుంది. సబ్జెక్టు డైవర్ట్ అయిపోతుంది.

దయచేసి మధ్యలో మాట్లాడకుండా చూడాలని ఛైర్‌ని కోరుతున్నాను. పెద్ద లక్ష్యాలు పెట్టుకున్నంత మాత్రాన పథకాలన్నీ విజయవంతం అవుతాయని భావించరాదు. ఇంతకు ముందే ముఖ్యమంత్రి గారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, మనం ఎన్నో అనుకుంటాము, వాటిలో కొన్నింటిలో పొరపాట్లు జరుగుతాయి, కొన్ని సక్రమంగా జరగవు, సక్రమంగా జరిగే విధంగా చూసుకుంటామని చెప్పారు. ఏదైనా విమర్శ వస్తే దానిని సద్విమర్శగా తీసుకోవాలని, మరే విధంగా ఆలోచించకూడదని కోరుతున్నాను.

ఈ రోజు నిర్దిష్టమైన లక్ష్యాలు, జవాబుదారితనం, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇలాంటి పథకాలు విజయం సాధిస్తాయి. కానీ, ఈ రోజు అందుకు భిన్నంగా నాలుగు గోడల మధ్యన కూర్చోని భారీ లక్ష్యాలు పెట్టుకొని జనాన్ని, ఇటు ప్రభుత్వాన్ని సంసిద్ధం చేయకుండానే హరితహారం కొనసాగిస్తున్నారు. వందల కోట్ల ప్రజా ధనం ఈ రోజు మంచినీళ్లలాగా ఖర్చు పెడుతున్నారు. 230 కోట్ల మొక్కలు వచ్చే సంవత్సరం వరకు నాటాలని ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం పూర్తౌతుందా, ఇలాంటి ప్రయత్నం ప్రపంచంలో ఎప్పుడూ జరగలేదు, ఎక్కడా జరగలేదు అని మనం చాలా గొప్పగా చెప్పుకుంటున్నాము. ఆ విషయంలో తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలని మేమంత కోరుకుంటున్నాము. అయితే ఈ గొప్పలు చెప్పుకోవడం వరకే మిగిలిపోతోంది. వాస్తవంగా ఇదొక తంతుగా మిగిలిపోతుందే తప్ప వాస్తవంగా క్రింది స్థాయిలో మనం అనుకున్న తీరులో కొనసాగడం లేదనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు గ్రహించాలని కోరుతున్నాను. గత మూడు సంవత్సరాల్లో 40 కోట్ల మొక్కలు పెడుతామని చెప్పినప్పటికీ, 32 కోట్లే పెట్టగా ఇంకా 8 కోట్ల మొక్కలు నాటే బ్యాలెన్స్ ప్రోగ్రాం కొనసాగుతోంది. దాదాపు ఇప్పటికే 81 కోట్ల 53 లక్షలు నాటామని చెబుతున్నారు. 2,000 కోట్లు ఖర్చు పెట్టామని ఇంతకు ముందు మంత్రి గారు చెప్పడం జరిగింది. సభ్యులేమో 1,500 కోట్ల రూపాయలని చెప్పారు. రూ.2000 కోట్లు ఖర్చైందో లేక 1500 కోట్ల రూపాయలే ఖర్చైందో కూడా క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు జూలై 3, 2015న చిలుకూరు బాలాజీ టెంపుల్‌లో ఒకమంచి లక్ష్యంతో పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**12.50 ప.** అయితే, ఆ సంవత్సరం 40కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం ఉంటే 15 కోట్ల 86లక్షల మొక్కలు నాటడం జరిగింది. అంటే వర్షాలు సరిగ్గా కురవలేదు కాబట్టి, పూర్తిగా మొక్కలు నాటలేకపోయాము. అంటే మనకు ఉన్నటువంటి ప్రకృతి వల్ల మనం అనుకున్న స్థాయికి చేరుకోలేకపోయాము. అదే విధంగా రెండవ సంవత్సరం కొంచెం వర్షాలు బాగా పడ్డాయి. కాబట్టి, 31కోట్ల 67లక్షలు మొక్కలు నాటాము. రెండవ విడత హరితహారం కార్యక్రమం ద్వారా ఒకే రోజు లక్ష మంది 163 కిలో మీటర్ల పొడుగున విజయవాడ జాతీయ రహదారి వెంట మొక్కలు నాటి రికార్డు సృష్టించామని మనం గొప్పగా చెప్పుకున్నాము. కానీ, ఇప్పుడు అక్కడ ఎన్ని మొక్కలు ఉన్నాయి. ప్రైవేటు కంపెనీల్లోనూ, సొంతంగా ఇళ్లలో నాటిన మొక్కలు తప్ప బయట ఉన్న మొక్కలు ఎన్ని బ్రతికాయి, మిగతా మొక్కలు ఎక్కడికి పోయాయనే విషయంపై ముఖ్యమంత్రి గారు దృష్టిసారించాలని కోరుతున్నాను. ఇప్పుడు కొనసాగుతున్న మూడవ దఫా హరితహారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు కరీంనగర్ జిల్లాలో ప్రారంభించి లక్షమొక్కలు నాటుతామని చెప్పారు. కానీ, మానేరు ఒడ్డున ఎన్ని మొక్కలు నాటారు, నాలుగు నెలల తరువాత ఎన్ని మొక్కలు బ్రతికాయి? సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు నాటిన మొక్కలే ఎండిపోయినట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయి. అక్కడి వారు కంప్లైంట్ చేసిన మేరకు ఎనిమిది మంది మీద కేసులు కూడా పెట్టినట్లు వార్తల్లో వచ్చింది. అక్కడికి వెళ్లి ఇన్‌స్పెక్షన్ చేస్తే అక్కడి చెట్లను తీసినట్లు ఆనవాళ్లు లేవని రిపోర్ట్ వచ్చింది. అంటే ముఖ్యమంత్రిగారు నాటిన మొక్కను పెంచడంలోనే ఇంత నిర్లక్ష్యం ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా నాటిన మొక్కల పరిస్థితి ఏమిటనేది నా అభిప్రాయం తప్ప వేరే ఉద్దేశం లేదు. హరితహారం కార్యక్రమం ప్రారంభమైన రెండేళ్లలో జాతీయ, రాష్ట్ర, పంచాయితీ రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కల్లో 95శాతం బ్రతికాయని అంటున్నారు. ఇది వాస్తవమా, నిజంగా ఆ పరిస్థితి ఉన్నదా? ఇక్కడ ఉన్న

ఎమ్.ఎల్.ఏలు అందరం మన నియోజక వర్గాల్లో తిరుగుతూ ఉంటాము. కాబట్టి, మనం వాస్తవాలను చెప్పాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. నిరుపయోగ భూముల్లో 79శాతం, ఖాళీ స్థలాలు, పోరంబోకు భూముల్లో 53 శాతం మొక్కలు మాత్రమే బ్రతికినట్లు మనకు ఉన్న సమాచారం. ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మొక్కలు గ్రౌండ్‌లో నిజంగా బ్రతికి ఉన్నాయా? ఆ విషయాన్ని నిరూపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకుంటామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. నాలుగు లక్షల తొంభైవేల మందితో గ్రీన్ బ్రిగేడ్ ప్రారంభించి మొక్కలు నాటుతున్నామని ప్రభుత్వం చెప్పింది. గ్రీన్ బ్రిగేడ్ వంటి ప్రకటనలన్నీ కేవలం కాగితం పైన లెక్కలకే పరిమితమౌతున్నాయి. నిజంగా చిత్తశుద్ధితో అమలు చేసి ఉంటే, ప్రభుత్వ యంత్రాంగంలోని అధికారులకు జవాబుదారీతనం ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదని నేను భావిస్తున్నాను. గత మూడేళ్లుగా మనం హైదరాబాదులో కూర్చుని కేవలం లెక్కలు మాత్రమే పంపితే చాలు అనే అలసత్వం ఉండబట్టే హరితహారం కాస్త అపహాస్యహారంగా మారిందని నేను భావిస్తున్నాను. సామాజిక అడవుల క్రింద నాటనున్నటువంటి 120కోట్ల మొక్కల్లో ప్రతి ఏడాది 40కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రతి సంవత్సరం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 40లక్షల మొక్కలను, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40వేల మొక్కలను నాటాలని ప్రణాళిక కూడా సిద్ధం చేసింది. వాస్తవంగా ఏమి జరుగుతోంది? మొక్కలు ఎక్కడ తెచ్చారు, ఎక్కడ నాటారో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. హరితహారం ముఖ్య ఉద్దేశం కేవలం అటవీ విస్తీర్ణాన్ని పెంచడమే కాకుండా సహజసిద్ధమైన అడవులను పరిరక్షించడం కూడా. అడవులు తరిగిపోతున్నాయి, ఆక్రమణలకు గురి అవుతున్నాయి, అటవీ ప్రాంతం తరిగిపోతోంది కాబట్టి, దీనిని 24 నుండి 33 శాతానికి పచ్చదనాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలను పునరుజ్జీవింప చేయడం, అటవీ భూములు దురాక్రమణలకు గురి కావడం, వృక్షాల నరికివేతను నిర్మూలించడం వంటివన్నీ వీటిలో ఉన్నాయి. మళ్లీ తెలంగాణ అడవులకు పూర్వ వైభవం తీసుకువస్తామని ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్తున్నారు. కాళేశ్వరం, పాలమూరు, రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల కోసం 10 వేల ఎకరాల వరకూ అటవీ భూమి ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం మార్పిడి జరుగుతోంది. మరల ఇంత అడవిని ఏ విధంగా పునరుద్ధరిస్తాము? డబుల్ వేస్, ఫోర్ వేస్, సిక్స్ వేస్‌కి సంబంధించిన రోడ్ల విస్తరణలో కూడా వేలాది పెద్ద చెట్లను నరికివేయడం జరుగుతోంది. వాటికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏ విధమైన ఆలోచన చేస్తోంది? హరితహారం పేరిట పెద్ద ఎత్తున 9వేల ఎకరాల గిరిజనుల భూములను లాక్కోవడం జరిగింది. కాబట్టి, ఆ గిరిజనులను ఏ విధంగా ఆదుకుంటారో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈరోజు చెప్తున్నది ఒకటి, వాస్తవం వేరుగా ఉంది. అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల తరువాత అటవీ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించి ఈమధ్యనే నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంత పెద్ద పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు ప్రభుత్వంలో సరైన సిబ్బంది లేకుండా పథకాల లక్ష్యాలు సాధించలేమన్న సంగతి ప్రభుత్వానికి అర్థం కాలేదా అని నేను అడుగుతున్నాను. కొత్తసిబ్బంది వచ్చే సరికి మన టైం అయిపోతుంది. మనం ఏ విధంగా ఈ లక్ష్యాలను చేరుకుంటామనేదే ప్రశ్న. పర్యావరణం కాపాడుకోవాలి, పచ్చదనాన్ని పెంచాలి అనే విషయాల్లో ఎవరికీ అభ్యంతరాలు లేవు. కానీ, భారీ లక్ష్యాలను పెట్టుకుని కేవలం లెక్కలు రాసినంత మాత్రాన లక్ష్యాలను చేరుకోలేము. నిర్దిష్టమైన లక్ష్యాలకు తోడు చిత్తశుద్ధితో అమలు చేస్తేనే, జవాబుదారీతనం ఉంటేనే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నాను. హరితహారంలో పాల్గొనే ఉపాధి హామీ కూలీలకు ప్రతి నెలా జీతాలు చెల్లించడం లేదు. నాకు ఈరోజు ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. తోటి శాసన సభ్యులు వెంకట్ రెడ్డి గారు నల్గొండ జిల్లాకు సంబంధించి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. నర్సరీల్లో సంచులు నింపిన దగ్గర నుండి మొక్కలు పంపిణీ చేసేంత వరకూ మొక్కలు నాటే కూలీలకు ఇంతవరకూ డబ్బులు ఇవ్వలేదని, నర్సరీల నిర్వహణ కోసం నియమించిన సిబ్బందికి అంటే టెక్నికల్ అసిస్టెంట్లకు, టెలిఫోన్ ఆపరేటర్లకు, వన సేవకులకు ఏడు మాసాల నుండి జీతాలు లేవని, నర్సరీల నిర్వహణ కోసం లీజుకు తీసుకున్న రైతుల భూములకు కూడా ఎలాంటి పరిహారం ఇప్పటి వరకూ అందలేదని, ఒక్క నల్గొండ జిల్లా పరిధిలోనే ఉన్న నర్సరీలకు దాదాపు కోటి పది లక్షలు ఉన్నాయని, ఈ రకంగా ఒక్కొక్క జిల్లాలో కోటి, కోటిన్నర, రెండు కోట్ల వరకూ బకాయిలు ఉన్నాయి. ఈ బకాయిలన్నీ ఎప్పటిలోగా చెల్లిస్తారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకూ పని చేసిన వాళ్ల కూలీలు రాక మళ్లీ పనిలోకి రావడానికి ముఖం చాటేస్తున్న పరిస్థితి ఏర్పడింది. నర్సరీల్లో వాస్తవంగా పెంచుతున్న, నాటుతున్న మొక్కల లెక్కలకు పొంతన లేదు. మూడేళ్లలో ప్రభుత్వం సోషల్ ఆడిట్ ఏమైనా చేయించిందా, లోటుపాట్లను ఏమైనా గుర్తించిందా, గుర్తించిన లోటుపాట్లను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇప్పటి వరకూ ఖర్చు అయిన వందల కోట్ల రూపాయలకు, వచ్చిన ఫలితాలకు పొంతన ఏమైనా ఉందా, ఈ విధంగా ఉంటే హరితహారం వంటి పథకం ముందుకు పోతుందా అని అడుగుతున్నాను. పథకం లక్ష్యం మంచిదే. ఈ పథకం సరిగా అమలైతే ప్రతిపక్షంగా మేమంతా కూడా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, వాస్తవంగా ఏం జరుగుతుందో సభలో ఉన్న వారందరికీ తెలుసు. ఇప్పటికైనా ప్రభుత్వం సమీక్షించుకోవాలని కోరుతున్నాను. కాగితాల్లోనేమో భారీ లెక్కలు ఉన్నాయి. కానీ, ఎన్ని మొక్కలు బ్రతికాయనే విషయమై ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం జవాబుదారీతనంతో నిర్దిష్టమైన అంచనాలు చేయాల్సినటువంటి అవసరం ఉందని కోరుతున్నాను. కోట్లాది మొక్కలు నాటడం అంటే

ఆషామాషీ వ్యవహారం కాదు. మొక్కలను నాటడం, వాటిని పెంచడం అనేది చిన్న పిల్లలను సాకడంతో సమానమనే విషయం ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. హరితహారం పేరుతో మూడేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న ప్రహసనం మాత్రం నవ్వులపాలుకు గురవుతోంది. చిన్న ఉదాహరణ ఏమంటే మంత్రి వచ్చిండు, పొద్దున్న చెట్టు పెట్టిపోయిండు, మేక వచ్చి మేసి పోయింది, సాయంత్రం వచ్చి మంత్రి మేకను తిన్నాడు అనే విధంగా ఈ హరితహారం కార్యక్రమం ఒక ప్రహసనంగా, ఎక్కిరింపుగా మారిపోయింది. ప్రభుత్వం అధికారికంగా చెప్తున్న లెక్కల ప్రకారం మొత్తం నాటిన మొక్కల సంఖ్య ఎనభై ఒకటిన్నర కోట్లు. ఎనభై ఒకటిన్నర కోట్ల మొక్కలు నాటితే తెలంగాణ ఏ విధంగా ఉండాలి? అడుగు పెట్టే చోటు లేకుండా మొత్తం ఎక్కడ చూసినా పచ్చగా కనపడాలి. కానీ, వాస్తవంలో ఏమి జరిగింది? పెట్టిన మొక్కలు ఎన్ని, బ్రతికినవి ఎన్ని, కాగితాల్లోని లెక్కలకు, వాస్తవంగా బయట పరిస్థితులకు పొంతన ఉందా? 2వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనం ఈ పథకం కోసం ఖర్చు పెట్టారు. పెట్టిన ఖర్చుకు సోషల్ ఆడిట్ ఉందా, అధికారులకు సిబ్బందికి జవాబుదారీతనం ఉంటే, రాసిన లెక్కలకూ, బ్రతికిన మొక్కలకూ పొంతన ఉంటే ఖచ్చితమైన లెక్కలను శాసన సభ ముందు ప్రభుత్వం పెట్టాలని నేను కోరుతున్నాను. ఎక్కడెక్కడ మొక్కలు పెట్టారు అనే విషయమై జియో ట్యాగింగ్ కూడా చేశామని చెప్తున్నారు. ఈ విషయమై అందరితో సభా సంఘం వేసి పరిశీలించి ఎన్ని మొక్కలు బ్రతికాయి, అనుకున్న లక్ష్యాన్ని వచ్చే సంవత్సరం వరకైనా చేరుకోగలుగుతామా, ఐదేళ్లలో ఇన్ని మొక్కలు నాటాలని అనుకున్నాము, మొక్కలు పెడుతున్నాము గాని, అవి బ్రతుకుతున్నాయా, లేదా అనే ఆలోచన ప్రభుత్వం చేయాలని నేను కోరుతున్నాను. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా సభా సంఘాన్ని ఒకటి వేయండి. ఎవరి ఇంటి ముందు నాటినా, షాపు ముందు నాటినా, రోడ్డు మీద నాటినా, ప్రతి గ్రామంలో నాటిన ప్రతి మొక్క రేపు చెట్టు అయ్యే విధంగా చేయాలి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని నిర్వీర్యం కాకుండా సభా సంఘాన్ని వేయాలని కోరుతున్నాను. 24శాతం ఉన్న హరితాన్ని 33 శాతం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ కార్యక్రమానికి మా అందరి సహకారం ఉంటుందని, వాటి లక్ష్యాలను కూడా ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ, ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**1.00 మ.** SRI AKBARUDDIN OWAISI:– Hon'ble Madam Deputy Speaker, at the outset, I would like to compliment the Telangana Government for taking up Haritha Haram as flagship programme in the year 2015. Before I go into the details, I would like to recall that in the erstwhile Andhra Pradesh, rejuvenation of forest was totally neglected though the National Forest policy announced in 1952 envisaged that 33% of the geographical area of the State should be under forest or green cover.

Madam, when I was going through the reply given by the Hon'ble Minister, I see that lot of unjust was done to the people of State of Telangana but when we see this, we find that even the trees and forests were not spared.

درختوں کے معاملہ میں بھی تلنگانہ کے ساتھ ناانصافی کی گئی۔ ہرے پودوں کو بھی ختم کیا گیا اور جنگلات کا بھی خاتمہ کیا گیا۔

The national forest policy revised in 1988 also focused on extending the forest cover to 33% of the geographical area but, however, it was neglected in Andhra Pradesh and the result is that the forests in Telangana State cover only 26.90 lakh hectares which work out to only 24% of the total geographical area of the State.

According to the official statistics, once upon a time out of forest area in Telangana, dense forest covered 25% is modest forest covered 50% and the remaining 25% of forest land constituted trees and small bushes.

Over the last few decades, the dense forest land in Telangana has dwindled and only 1% of the total forest was covered whereas 29% is general forest and the remaining 70% waste land has little green cover due to various factors. It is evident that earlier rulers neglected forest conservation and rejuvenation and allowed encroachment of forest land in Telangana. From 1980-2014, the planting of new trees was limited to only 3.17 lakh hectares. In these 34 years, about 35.3 crore trees were planted. However, during this period, 2.94 lakh hectares of forest land was encroached in Telangana region in the erstwhile united Andhra Pradesh. Due to this encroachment, forest cover and dense forest virtually disappeared from many areas like Adilabad, Khammam and Warangal and the consequences of this deforestation was recurrence of deficit rainfall leaving the spell of drought.

After the formation of Telangana State, the TRS Government under the leadership of Sri

K. Chandrasekhar Rao has taken up Haritha Haram programme as flagship programme. This is the biggest programme among all the other states in the Country. The overall objective of the programme is to plant and rejuvenate 230 crore plants including 130 crore plants outside forest area, 10 crore plants in HMDA and GHMC area and another 100 crore plants within the forest area.

Madam Deputy Speaker, as per the Official statistics, the target was planting 38.63 crore plants in 2015-16 and that target was raised to 40 crore plants in 2016-17 and 2017-18 amounting to total target of 118.63 crore plants in three years. The achievement was however, planting of 76.32 crore plants, which worked out to 64% of overall target for the 3 years. Of course, only 15.86 crore saplings could be planted in 2015-16 due to deficit rainfall and drought conditions, which affected planting of saplings in many areas. However, due to good rainfall, in 2016-17 as many as 31.67 crore saplings were planted. As per the data that was uploaded on the Haritha Haram Official Website as on 30th October, 28.79 crore saplings were planted during the year 2017-18.

Madam Deputy Speaker, curiously the dashboard of Haritha Haram Official Website and Telangana Forest Department Website show different figures. The data on the TTHK district wise planting, progress report shows that 34.05 crores saplings have been planted this year achieving almost 85% of the annual target. There are three figures over there. We do not know which figure to believe. There is a gap of 5.26 crore plants in the same website of Haritha Haram. It is not a small gap. This needs to be clarified.

I would like the Hon'ble Chief Minister saab to tell us about the survival rate of the plants for the last 3 years i.e., 2015-16, 2016-17 and so far this year. Planting the saplings is not the only aspect of the programme. Watering and protecting the plants are the other aspects of the programme. There have been reports that in some places the plants withered away due to lack of water supply and there have been reports that in some places some plants were eaten by cattle, sheeps and goats. What are the protective measures that the Government plans to have?

The Government has also started geo tagging of the planted saplings from this year and we are told that 28.7 lakh saplings are planted and only about 2.76 lakh sites have been referred but the number of saplings which were geo tagged have been shown as 27. 77 crore. This also needs to be clarified.

Madam Deputy Speaker, the data shows that 25 other departments like GHMC, HMDA, Rural Development, NREGA, etc., have taken up Haritha Haram programme. Some departments are doing well but the Forest department has to pick up momentum as it has been assigned overall target of 100 crore plants out of 230 crore plants of the entire Haritha Haram programme.

Madam Deputy Speaker, when I talk about the forests one point which I would like to bring to your notice is that Haritha Haram Programme right from Panchayat level, Collectorate and revenue officials, all of them should participate in that.

1.15 మ. But, what is happening? The Forest Department has been given the responsibility to look after this. In this process, the Forest Department Officials instead of protecting the Forest area, they are busy in this work. Therefore, we are losing the forest cover in the State and I will submit the entire details. The GHMC and the HMDA are also lacking behind in achieving the set targets under the Haritha Haram. As per the available data, during the last four years i.e., 2014-17, the Government has spent Rs.2,800 crore exclusively on this programme. What is the year-wise allocation and actual expenditure? What is the year-wise allocation and actual expenditure of Harith Haram during the years 2015-16 and 2016-17 and also so far this year? This is an enormous amount, when compared to Rs.130 crore, which was spent by the Forest Department for the past 10 years i.e., during the period from 2004-2014. Madam, Rs.2,800 crore is not a small amount.

When the Hon'ble Chief Minister and the Minister for Forests would be giving the reply I would like to know the break-up of Rs.2,800 crore. Out of Rs.2,800 crore, how much of amount has been spent on purchasing of the saplings or small plants?

چھوٹے پودے خریدنے کے لئے کتنے پیسے خرچ ہوئے؟

How much of amount has been spent for organizing the function? How much of amount has been spent towards publicity of this programme? How much of amount has been spent on the Officials, who are working extra hours on this programme? Over the last two years, some corrective steps have been taken in this regard while planting some of the varieties, which have been better survival chances and also growing in thick areas. Haritha Haram programme has been conceded under the National Forest policy, which envisages the minimum of 33% of total geographical area, under Forest area and also maintain environmental stability in the ecological balance, essential for subsistence of all lives viz., Human, Animals and Plants etc.,. However, due to deforestation and degradation of the Forest, it is a very serious fall on the wildlife in the State of Telangana.

Madam, when I talk about wildlife I would like to make some suggestions and request the Government that the first and foremost thing is that the Government should appoint an Advisory Committee for Haritha Haram and it should not be confused with the typical Committees. I further request that the retired Forest Officials, Ecologists, Environmentalists, Sociologists, Community Leaders, Scientists etc., should guide this Committee to perform the activities of planning and implementation of Haritha Haram programme. We have a Committee, but it consists of Government Officials. But, I want the retired Officials from all walks of life to be included in this Committee. So that, they could look into the matter of planning and implementation part of Haritha Haram and also monitoring and scrutinizing of the work under Haritha Haram and submit a progress report and suggest recognition for meritorious people with Haritha Mitra Award and also suggest for punishment for negligent Officers. Haritha Haram forest conservation is a massive movement and it should be enrolled with Forest protectors, launching of Toll-free numbers, usage of technology i.e., Cell phones, Android cell phones, e-mail, SMS call-back facility, and various other applications, which are available in the market.

Apart from that, the Government should also take an initiative to stop encroachment of forest areas. Constantly checking of degradation of forest areas has to be there and this is the most important thing. If this is not done the Telangana State continues to lose forest produce in a rapid pace.

ایک طرف ہم green cover کو increase کرنا چاہتے ہیں، دوسری طرف ہمارا جو forests available کا green cover ہے، that we are losing. اس کو protect کرنے کے لئے اور encroachments کے لئے بھی ہم کو دیکھنا پڑے گا۔

In 2015 alone, 16,800 Hectares of land was encroached. In toto 23% of the forest area is under encroachments and 28% is degraded and only 49% is standing as forest area. We are losing the retrieve forests. So, give recognition and incentives to the Forest Officials, who were protecting the forest lands from encroachments and announce benefits to the retired Forest Officials for protecing the forest lands from the encroachers. The Government should also announce incentives to those who surrenders encroached forest lands. This is what we need. The Government should also strengthen the social forestry staff. There should also be forest restoration programmes. The restoration of forest also include plantation but, there are several other things yet to be done in order to protect the forests. When we are doing a lot of plantation, I would like to come on record and say that we are losing the forest area under the name and style of green cover.

ہمارے پاس تلنگانہ میں پہلے شیر دکھائی دیتے تھے۔ آج ہمارے شیر ہماری ریاست سے چلے گئے۔ اور شیروں کو مارا جارہا ہے۔ وہ شیر کیوں چلے گئے؟

Bamboos نہیں ہیں۔شیر کے لئے bamboos ہوتا ہے۔اور اس کو کاٹا جارہا ہے۔درختوں کو کاٹا جارہا ہے۔اور ہم اپنے forest area کو برابر نہیں دیکھ رہے ہیں۔ہمارے پاس wildlife sanctuaries بھی بہت سارے تھے۔ہمارے پاس leopards and tigers تھے، آج ان کی poaching ہورہی ہے اور جنگلات کم ہو رہے ہیں۔اس کے اوپر بھی ہم کو غور کرنا چاہئے اور دیکھنا چاہئے کہ ہم کس طریقہ سے ہمارے wildlife کو protect کرسکتے ہیں۔ہم صرف green cover کی بات کرتے ہیں، صرف environment کی، global warming کی اور deficient rainfall کی بات کرتے ہیں،

We are losing bamboos in the forest areas. but, we are not talking with regard to protection of wildlife. We should also protect the wildlife through this Haritha Haram programme.

Before concluding, just I would like to bring three or four points i.e.,

اور وہ points یہ ہیں:۔ ایک تو میں کہوں گا کہ یہاں پر ہمارے پاس حیدرآباد میں Nehru Zoological Park ہے۔میر عالم تالاب کا پورا پانی زو میں آجارہا ہے۔جتنے پرانے درخت ہیں، وہ ختم ہو جارہے ہیں اور جانور پریشان ہیں۔اس زو پارک کے مسائل کو ہم کس طریقہ سے حل کرسکتے ہیں، اس پر ہمیں غور کرنا چاہئے۔

There are two Tiger Reserves, seven sanctuaries and three National Parks in the Telangana State covering an area of 6,00,000 Hectares.

اس کو ہم کس طریقہ سے protect کرسکتے ہیں؟ اس پروگرام میں اس کو بھی شامل کرنا چاہئے۔

After formation of Telangana State there is only one Zoological park.

میڈم! زو کے بارے میں میں آپ سے کہوں گا کہ نظام سرکار نے ہماری اسمبلی کے بازو پبلک گارڈنس میں زو بنایا تھا۔پبلک گارڈنس بھی مشہور تھا۔آج وہ بھی neglect ہورہا ہے۔اس کے اوپر بھی میں حکومت کی توجہ چاہتا ہوں اور امید کرتا ہوں کہ اس کو بھی دیکھا جائے گا، کیونکہ چاہے زو ہونے دیجئے یا پبلک گارڈنس ہونے دیجئے، یہ 150 hectares کے اوپر اتنا وسیع ہے۔اور زو کے بازو میر عالم تالاب بھی ہے۔اس تالاب پر بھی ہم کچھ کرسکتے ہیں۔وہ پروگرام بھی neglect ہورہا ہے میڈم۔تو میں امید کرتا ہوں کہ اس تعلق سے بھی غور کیا جائے گا۔

Now, I am coming to the twin-cities of Hyderabad and Secunderabad where the GHMC has taken Haritha Haaram Programme on a large scale. But, the survival rate of the plants is very low. I will give one classical example that in the Government sector, we have instances where the Discom, Transco and R&B Departments move ahead in cutting down age old trees.

میڈم، ابھی میری colleague نے بھی کہا کہ سڑکیں بناتے وقت ہم دیکھتے ہیں کہ محکمہ برقی والے آکر پورے درختوں کو کاٹ دیتے ہیں۔اتنے برس کے بعد درخت اگتا ہے، آنے کے بعد اس کو بالکل ہی بے دردی کے ساتھ ختم کردیا جاتا ہے۔میڈم! میں conclude کرنے سے پہلے ایک اہم مسئلہ پر حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ بنجارہ ہلز میں اور جوبلی ہلز کے پاس چرپان پیلس کا جو پارک ہے جس کو بعد میں کے بی آر پارک کا نام دیا گیا تھا، وہاں پر Walkers' Association اور دوسرے environment protection کے جو NGOs ہیں، ان سارے لوگوں نے احتجاج کیا کہ اتنے درختوں کو کاٹ کر GHMC کی جو سڑک آرہی ہے اور جو فلائی اوور آرہا ہے، اس کو نہیں کرنے کی بات کی گئی۔ایک طرف ہم پودے لگارہے ہیں اور دوسری طرف درختوں کو کاٹ رہے ہیں، یہ صحیح نہیں ہے میڈم۔میں سی ایم صاحب سے اس مباحث میں یہ موقع حاصل کرتے ہوئے کہوں گا کہ وہ سارے NGOs جو احتجاج کررہے ہیں، آپ ان کو بلا کر ان سے بھی بات کیجئے۔

Before concluding, I would like to ask once again that what is the break-up of expenditure of Rs.2,800 crores on Haritha Haram programme including the expenditure on raising of seedlings in the Government nurseries and the procu-rement of seedlings from the private nurseries. I am only referring to the reply of the Hon'ble Minister for Forests where on it is stated that in 3,000 nurseries the seedlings were raised in the State.

1.20 మ.

یہ جو 3,000 نرسریوں کی بات کررہے ہیں، اس میں خانگی نرسریاں کتنی ہیں اور سرکاری نرسریاں کتنی ہیں؟ آپ نے خریدا ہے تو خانگی نرسریوں سے کتنا خریدا ہے اور سرکاری نرسریوں سے کتنا خریدا ہے؟ اور public functions میں plastic tree guards دئے گئے۔ان plastic tree guards کا حشر کیا ہوا؟ کہاں ہیں وہ plastic tree guards؟ یہ سارے expenditures، اور یہ ساری تفصیلات اگر فراہم کی جائیں گی تو میں ممنون رہوں گا۔

I would like to know the varieties at plants that have been planted in urban areas including the flowering varieties. Madam, I would also like to know the survival rate of the plants that have been planted during the years 2015-16 and 2016-17 and in the current year so far. It is a very important subject and I am very happy to state that the Government is taking very good measures under Haritha Haram Programme. We welcome the various steps taken by the Government and at the same time, I hope that the points which have been raised by me would be taken up seriously and I request the Hon'ble Minister to give an appropriate answer to the points raised by me. Before concluding, I thank you for giving me this opportunity.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, హరితహారం కార్యక్రమం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగానే ఈనాడు రాష్ట్రప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని తీసుకున్నందుకు మేము స్వాగతిస్తున్నాము. ముఖ్యంగా ఈనాడు ప్రపంచంలో ప్రకృతి సమతుల్యత లేని కారణంగా ఏ రకంగా అకాల వర్షాలు పడుతున్నాయో మనం చూస్తున్నాము. ఎండాకాలంలో వర్షాలు రావడం, చలి కాలంలో సరైన చలి లేకపోవడం ఈ విధంగా

ఉంటుంది. ప్రపంచ దేశాలన్నీ కూడా ప్యారిస్‌లో, వారం రోజుల పాటూ, రెండు డిగ్రీల భూతాపాన్ని ఏ రకంగా తగ్గించాలా అని చర్చించారు. ఏ రకంగా చెట్లను పెంచాలి, ఏ రకంగా ప్రకృతిని ఆరాధించాలి, ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఏ రకంగా ఆపాలి అనే దాని మీద అన్ని రాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా చొరవ చూపుతున్నందుకు నేను హర్షిస్తున్నాను. రూ. 2008.11 కోట్లు బడ్జెట్‌లో హరితహారం కార్యక్రమానికి సంబంధించి పెట్టుకున్నారు. నాలుగు సంవత్సరాలలో ఈ పని పూర్తి చేయాలని, 230 కోట్ల మొక్కలను నాటాలని అన్నారు. 2018 నాటికి ఇన్ని మొక్కలను ఏ రకంగా నాటుతామనేది ప్రశ్నార్థకంగా మారింది. నీటి కాలుష్యం, వాతావరణం కాలుష్యం ఎక్కువైపోయింది. ప్రకృతి వైపరీత్యాలు రాకూడదని, ద్వాపర యుగంలో రేపల్లెలో ప్రజలు ఇంద్రుడిని ఆరాధించేవారు. శ్రీకృష్ణ పరమాత్ముడు మీరు ఎందుకు ఇంద్రుడిని ఆరాధిస్తున్నారని అడిగితే, వారిని ఆరాధించకపోతే, వారు కోపించి ఏమైనా చేయగలరని ఆరాధిస్తున్నామని చెప్పారు. అప్పుడు శ్రీకృష్ణపరమాత్ముడు, మీరు ప్రకృతిని ఆరాధించండి, వసంతోత్సవం జరుపండి, ఇంద్రుడు ఏమైనా చేస్తే, నేను కాపాడతానని చెప్పారు. ఆ వసంతోత్సవమే ఈనాడు హోళీ పండుగగా మనం జరుపుకుంటున్నాము. ఇప్పుడు కూడా ఒక రాజకీయ నేపథ్యమున్న వ్యక్తికి పూజ జరుగుతోంది. ఈనాడు మనం చెట్టును, పుట్టను ఆరాధిస్తున్నాము. పురాణాలలో భరద్వాజ మహర్షి భృగుమహర్షిని అడిగారు.

**1.30 ని.** అయ్యా చెట్లలో చలనం ఉంటుందా అని అడిగితే వారు స్పష్టంగా చెప్పిందేమిటంటే చెట్లలో చలనం ఉండటమే కాకుండా చెట్లు వృద్ధి చెందుతాయి, చెట్లలో ప్రాణవాయువు ఉన్నది. చెట్లు సమాజ కళ్యాణానికి పనికొస్తాయని ఆనాడు మహాభారతంలో చెప్పిన విషయాన్ని మనం గుర్తెరగాలి. దానిని దృష్టిలో పెట్టుకొని జగదీశ్ చంద్రబోస్ అనే ఒక కలకత్తా శాస్త్రవేత్త భౌతిక శాస్త్రంలో, జీవ శాస్త్రంలో వారు శాస్త్రవేత్తగా ఉండి ఆనాడు కనిపెట్టింది మైక్రోస్కోప్‌కన్నా వెయ్యి రెట్లు ఇంకా కిందికి దిగి క్రెస్టోగ్రాఫ్ అనే దానిని కనిపెట్టి చెట్ల వేర్లలో ఉండే జీవనాడితో చెట్లు మాట్లాడతాయని ప్రూవ్ చేసిన జగదీశ్ చంద్రబోస్ గారిని కూడా మనం మరవకూడదు. ఈ మహానుభావుడు జీవ శాస్త్రం మీద ఆనాడు పరిపూర్ణమైన అవగాహనతో దానిపైన రీసర్చ్ చేసిన వ్యక్తి.

ఈనాడు చెట్లకు సంబంధించి ప్రభుత్వం అందజేసిన నోట్ ప్రకారం రాష్ట్రంలోని 31 జిల్లాలలో 15 జిల్లాలలో 10 శాతం కంటే తక్కువ అటవీ విస్తరణ ఉన్నదని తెలిపారు. 33 శాతం అటవీ విస్తరణ ఉండాల్సిన చోట కేవలం 10 శాతం అటవీ విస్తరణ ఉన్నదని తెలిపారు. ఇప్పుడేమో 24 శాతం మన రాష్ట్రంలో అటవీ ప్రాంతం ఉన్నదని చెబుతున్నారు. ఈ లెక్కలు చూసినట్లైతే 10, 12 శాతం కంటే అటవీ విస్తరణ ఉన్నదని నాకే కాకుండా మన ముఖ్యమంత్రి గారికి కూడా అనుమానం ఉండొచ్చు. ఏ రకంగా మనం అటవీ విస్తరణ పెంచాలి, చెట్లను నాటాలి, చెట్లు కార్బన్‌డయాక్సైడ్‌ను స్వీకరించి ఆక్సీజన్‌ను మనకు అందజేస్తున్న దానిని మనం ఏ రకంగా కాపాడుకోవాలి అనే విషయంలో ఈనాడు రూ.230 కోట్లు అంటే అటవీ ప్రాంతంలో చెట్లు నాటించడానికి రూ.100 కోట్లు, మిగతా ప్రాంతాలలో రూ.130 కోట్లు అని చెబుతున్నారు. నాటే మొక్కలు సరైన సమయంలో నాటడం జరుగుతున్నదా అనేది ప్రశ్నార్థకంగా ఉన్నది. ఇప్పటివరకు నాటిన మొక్కలు ఎన్ని బ్రతికాయి? బాలరాజు గారి ప్రశ్నకు సమాధానంగా నాటిన మొక్కలలో 95 శాతం బ్రతికాయని మంత్రిగారు చెప్పారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయమే. గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి లెక్క చెప్పమనండి. ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం 40 లక్షల మొక్కలు నాటిస్తామని చెప్పారు. కానీ నా నియోజకవర్గంలో ఎక్కడా మొక్కలు నాటించిన దాఖలాలు లేవు. సంవత్సరానికి 40 లక్షల మొక్కలు అంటే మొత్తం మూడు సంవత్సరాలకు 1 కోటి 20 లక్షల మొక్కలు నాటించాలి. గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి మొత్తం 24 శాసనసభ నియోజకవర్గాలున్నాయి. ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి 1 లక్షా 20వేల మొక్కల చొప్పున లెక్కిస్తే ఎన్ని మొక్కలు నాటించాలనేది మనం కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, మేం సభ్యులకు ఇచ్చిన నోట్‌లోనే స్పెసిఫిక్‌గా ఉన్నది, వారు నోట్ చదవనట్లు ఉన్నారు. రాంచంద్రారెడ్డి గారి నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు నాటామని ఎక్కడా చెప్పలేదు. మేం ఇచ్చిన నోట్ చదివితే మొత్తం హైదరాబాదు నగరంలో ఎన్ని మొక్కలు నాటించామనేది స్పష్టంగా తెలుస్తుంది. నోట్ చదవకుండా స్వీపింగ్ రిమార్క్ చేస్తే ఎలాగండీ?

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, ఈ నోట్‌ను నేను మాట్లాడే ముందే ఇచ్చారు. రెండవదేమిటంటే ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు అని చాలా స్పష్టంగా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లోని రెండవ పేజీ ప్రకారం గత మూడు సంవత్సరాలలో అడవుల లోపల, వెలుపల పెద్దఎత్తున మొక్కలు ప్రభుత్వం నాటడాన్ని చేపట్టడమైంది. ప్రతి గ్రామ పంచాయితీకి సంవత్సరానికి 40 వేల మొక్కలు, అదే విధంగా ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సంవత్సరానికి 40 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించడమైంది. ముఖ్యమంత్రిగారు నన్ను నోట్ చదువుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌నే నేను చదివి వినిపిస్తున్నాను. ప్రభుత్వమిచ్చిన నోట్‌లో అసెంబ్లీ నియోజకవర్గమని స్పష్టంగా ఉన్నది.

అటవీ ప్రాంతాలలో అటవీ శాఖ చేసే పనులలో ఈ ప్రభుత్వం హరితహారం పేరుతో అన్ని శాఖలను అంటే అది పోలీస్ శాఖ కావచ్చు, జిహెచ్‌ఎంసి కావచ్చు, ఇంకా ఇతర శాఖలైన రెవెన్యూ శాఖ నుంచి మొదలుకొని అన్ని శాఖలకు ముఖ్యమంత్రిగారు చెట్లు నాటడానికి వారికొక టార్గెట్ ఫిక్స్ చేశారు. అటవీ శాఖ అన్ని శాఖలకంటే కూడా

చాలా చిన్న శాఖ. అటవీ శాఖ ఇన్ని రకాల శాఖలతో కో ఆర్డినేట్ చేసుకోవడానికి, వృక్ష సంపద పెంచడానికి కావలసిన మొక్కలను పెంచడానికి సుమారు 3వేల నర్సరీలలో 4 లక్షలా 79వేల 185 మంది సభ్యులు 30వేల 724 బృందాలు, అందులో పురుషులు 2 లక్షలా 63వేల 395 మంది కాగా, మహిళలు 2 లక్షలా 15వేల 790 మందిని కేటాయించి హరితహారం కార్యక్రమాన్ని చేస్తుంటే కూడా ఇప్పటివరకు 80 కోట్ల లక్ష్యాన్ని కూడా దాటలేదు. మరి మిగిలిన 230 కోట్ల మొక్కలను ప్రభుత్వం ఎప్పటిలోగా నాటించగలుతుంది. హరితహారం కార్యక్రమాన్ని మేం తప్పు పట్టడం లేదు. ఇది చేయాల్సిందే. చిన్న పిల్లలను ఏ రకంగా కాపాడుతామో ఆ రకంగా చెట్లను కూడా కాపాడాలి. హైదరాబాదు నగరంలో ఆరు మాసాల క్రితం వర్షాలు కురిస్తే వేల సంఖ్యలో వృక్షాలు పడిపోయి ట్రాఫిక్ జాం అయింది. నేను కలెక్టర్ ఆఫీసు నుంచి మా ఇంటికి వెళ్లడానికి నాలుగున్నర గంటల సమయం పట్టింది. అందువల్ల పచ్చి తురాయి చెట్లు పెట్టకుండా వేప, నేరేడు, కానుగ, రావి చెట్లను పెంచినట్లైతే ఉపయోగకరంగా ఉంటుంది. నాటిన చెట్లను ఎక్కువ శాతం బ్రతికించుకోవడానికి ప్రయత్నం చేయాలి. ప్రజాప్రతినిధులందరిని కూడా హరితహారంలో ఇన్‌వాల్వ్ చేయాలి.

హైదరాబాదు నగరంలో ఏ నియోజకవర్గంలో లేనన్ని పెద్ద పార్కులు కేబీఆర్, జలగం వెంగళ్‌రావు పార్కు వంటి పెద్ద పెద్ద పార్కులు నా నియోజకవర్గంలో ఉన్నాయి. కాబట్టి ఈ పార్కులను అభివృద్ధి పర్చడంతోబాటు ఇంకా చెట్లను నాటించాలని ఎన్నోసార్లు మునిసిపల్ కమీషనర్ గారితో కూడా మాట్లాడాను. రోడ్ నెం.45లో ఉండే పెద్ద పార్కును కూడా అభివృద్ధి చేయాలని చెప్పాను. ఈ ప్రభుత్వం జియో ట్యాగింగ్ ద్వారా 95 శాతం మేరకు పర్యవేక్షణ చేస్తున్నట్లుగా చెబుతున్నది.

**1.40 మ.** హౌస్ కమిటీవేసి పైసల లెక్కల మీద మాట్లాడాలని నేను అనడం లేదు. ఎన్ని మొక్కలు బ్రతికాయనే విషయమై హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు, ప్రజాప్రతినిధులు చెట్లు పెట్టడంతోబాటుగా చెట్లను కాపాడే బాధ్యత వారిదే అనడం లేదు. ఆవిధంగా చేయాలని కూడా అనడం లేదు. అధికారులు, ఉద్యోగులు ఏ విధంగా పనిచేస్తున్నారనే జవాబుదారి తనం మనపై ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇంతకు ముందు అక్బరుద్దీన్ ఒవైసీ గారు మాట్లాడుతూ, నెహ్రూ జూ లాజికల్ పార్క్ నుంచి వన్య ప్రాణులు ఏవిధంగా పారిపోతున్నాయని, చనిపోతున్నాయని చెప్పారు. ఈ రోజు మనం చెట్లు నాటుతున్నాము అని పబ్లిసిటీ చేసుకోవడం కాదు. నర్సరీల్లో ప్రైవేట్ నర్సరీలు ఎన్ని, ప్రభుత్వ నర్సరీలు ఎన్ని. ప్రైవేట్ నర్సరీల్లో మనం ఏ చెట్టుకు ఎంత రేటు పెట్టికొంటున్నాము దీనికి ఆడిట్ అవుతోందా, దీనిపై ప్రభుత్వానికి సరైన అవగాహన ఉందా, ఈనాడు దీనికి 1700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని ఈనాడు పేపర్‌లో ఈ రోజు వచ్చింది. ఈ మూడు సంవత్సరాల్లో రూ.1700 కోట్లు ఖర్చు చేసి హరితహారం ద్వారా 80 కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నారు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** రామ చంద్రారెడ్డి గారు ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** చాలా సంతోషం, చెట్లు బ్రతకాలనే మనం కోరుకుంటాము. ఈ నాడు గౌరవ ముఖ్యమంత్రి గారికి ఫామ్ ఉంది వారు కూడా అక్కడికి వెళ్తుంటారు. మనం ఎంత జాగ్రతగా మొక్కలు నాటినప్పటికి 20 శాతం మొక్కలు చని పోతుంటాయి. మళ్లీ నాటిన ఆ 20 శాతం మొక్కల్లో మరో 10 శాతం చనిపోతాయి. మళ్లీ పెట్టినదాంట్లో మరో 5 శాతం పోతాయి. ఇది సర్వసహజమైన భూతాపం వల్ల జరిగే సైకిల్ ఇది. కానీ, ఉదయం మంత్రి గారు మాట్లాడుతూ 95 శాతం మొక్కలు బ్రతికాయని మాట్లాడటం ఎంతవరకు నమ్మాలనేది క్వశ్చన్ మార్క్‌గా మారిపోతోంది. ఇక్కడ ఉన్న అందరూ కూడ వ్యవసాయం ఉన్నటువంటి వాళ్లే.

(బెల్)

ఈనాడు చెట్లను నాటాల్సిందే, చెట్లను పెంచాల్సిందే, చెట్ల ద్వారా వచ్చే ఫలసాయం లేకుంటే మనం బ్రతకలేము. సభ్యులు కిషోర్ గారు ఇంతకు ముందు మాట్లాడుతు చివరికి కాటికి పోయినా అదే మనకి పనికొస్తుందని చెప్పారు. మీరు కూర్చొన్న కుర్చీ కూడా అదే, మేము కూర్చొన్న టేబుల్ కూడా అక్కడ నుంచి వచ్చిందే. ఈనాడు ప్రపంచంలో, దేశంలో ఎక్కడా చేయని విధంగా మనం మొక్కలు నాటే పని చేస్తున్నామని చెప్పడం చాలా సంతోషం. ప్రపంచంలో ఎక్కడా జరగనటువంటిది తెలంగాణ రాష్ట్రంలో జరగాలని మేము కూడా కోరుకుంటున్నాము. కానీ, ఆ దిశగా మనం ప్రయాణించడం లేదు. 2008 కోట్ల రూపాయలు సామాన్యమైన డబ్బు కాదు. ఒక చిన్న రాష్ట్ర బడ్జెట్‌కు సమానం. హరితహారం కోసం ముఖ్యమంత్రి గారు రూ.2008 కోట్లు పెట్టడం హర్షించదగ్గ విషయం. ఇది సరిగ్గా జరుగుతుందా లేదా అని ఆత్మ పరిశీలన మనం చేసుకోవాలి. ఈ కార్యక్రమం సక్రమంగా జరిగేలాగా చూసినప్పుడే అందరి కల సాకరం జరిగిందనే భావనకు రావడానికి మనకు అవకాశం ఉంటుంది. 2019వ సంవత్సరం వరకు 230 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకొని నేటి వరకు 80 కోట్ల మొక్కలు మాత్రమే నాటాము. ఇంకా మనకు కేవలం ఒక సంవత్సరం మాత్రమే సమయం ఉంది. 230 కోట్ల మొక్కలు నాటాలనే మన లక్ష్యం పూర్తౌతుందా అనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు చెప్పాలి. దినమంతా బెత్తెడు నేర్చి, దీపం పెట్టిన తరువాత మొత్తం నేర్చుతాననే విధంగా ఉంది.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** రామచంద్రా రెడ్డి గారు త్వరగా పూర్తి చేయండి.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, నేను వాళ్లని, వాళ్ల పనిని శంకించడం లేదు. కానీ, మాటలపైనే అనుమానం వస్తోంది. చేసే దానిపైనే అనుమానం వస్తోంది. కాబట్టి, ఈ ప్రకృతి వైఫల్యాలు జరగకుండే ఉండే విషయంలో మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా

ఉండాలని, హరితాహారంలో ముందుండాలని మేము కూడా కోరుకుంటున్నాము. ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావాలని మేము కూడా కోరుకుంటాము. కాదని అనడం లేదు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** రామచంద్రా రెడ్డి గారు త్వరగా పూర్తి చేయండి.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, ఫారెస్ట్ డిపార్టుమెంట్‌కు సంబంధించి మీరిచ్చిన సమాచారంలో 50 శాతం ఉద్యోగులు తక్కువగా ఉన్నారని రాయడం జరిగింది. ప్రభుత్వం కూడా వాటిని శాంక్షన్ చేసిందని చెప్పారు. కాబట్టి వెంటనే, ఆఘమేఘుల మీద వాళ్లకి కావాల్సిన వసతులన్నీ కల్పించి, వాళ్ల ప్రయాణానికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి. ఫారెస్ట్ డిపార్టుమెంట్‌ను మిగతా డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేట్ చేయాలి. హైదరాబాదు బయోడైవర్సిటీ డిపార్టుమెంట్ ఇంఛార్జ్, మేనేజర్‌లు, జనరల్ మేనేజర్‌లు ఉన్నారు. రాష్ట్రంలో 25 శాతంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌లో ఏరకంగా ఎక్కువ మొక్కలను పెంచి డెవలప్ చేయాలనే ఒక పకడ్బందీ వ్యూహంతో ప్రభుత్వం ముందుకు సాగాలి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** రామచంద్రా రెడ్డి గారు ఒక్క నిమిషంలో త్వరగా పూర్తి చేయండి.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, రూ. 2008 కోట్ల రూపాయలతో ప్రభుత్వం చేపట్టే హరితహారం కార్యక్రమాన్ని మేము స్వాగతి స్తున్నాము. జరగాల్సిన పని సక్రమంగా జరగడం లేదనేది మా బాధ. ఆ కార్యక్రమం సక్రమంగా జరగాలని ప్రభుత్వానికి మేము సూచన చేస్తున్నాము. మంచి మంచి చెట్లు నాటాలి. పండ్లు ఇచ్చే చెట్లను నాటండి. పూర్వం నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్, డిస్ట్రిక్ట్ హైవేస్, గట్లపై ఎక్కడ చూసినా కానీ చింత, మామిడి చెట్లు పెట్టేవారు. దానితో ఆ గ్రామపంచాయితికి ఆదాయం వచ్చేది అది ఇప్పుడు పోయింది. అలాంటి చెట్లు పెట్టే సంప్రదాయం ఈనాడు లోపించింది.

(మైక్ కట్ చేయబడింది)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** మీకు 11 నిమిషాలు కేటాయిస్తే 20 నిమిషాల సమయం మాట్లాడారు, ఒక్క నిమిషంలోపూర్తి చేయాలని చెప్పినప్పటికీ మీరు పూర్తి చేయలేదు. ఒక నిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, కాబట్టి ఇలాంటి నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్, డిస్ట్రిక్ట్ హైవేస్‌పై గానీ, డిస్ట్రిక్ట్ హైవేస్‌ని స్టేట్ హైవేస్‌తో ఇంటర్ లింక్ చేయాలనీ, ముఖ్యమంత్రి గారు ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నారు. అక్కడ అన్ని పండ్ల చెట్లను నాటాలి. పండ్లు వస్తే ఎవరైనా తింటారు. ఎవరు తిన్నా మంచిదే. ప్రోటీన్ ఉన్న పండుతో అన్ని రకాల లాభాలు వస్తాయి. ఇలాంటి చెట్లను నాటాలని, పొలాల గట్లమీద కూడా చెట్లు నాటినట్లైతే పొలం గట్లు కూడా బాగుంటాయి. పొలానికి మంచి వాతావరణం ఉంటుంది. కాబట్టి వాటిపైనా ఈ ప్రభుత్వం శ్రద్ధ వహించాలని, ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని, ఈ ప్రభుత్వానికి సూచన చేస్తు, 230 కోట్ల మొక్కలను 2019వ సంవత్సరం లోపల నాటడానికి వ్యూహం ఖరారు చేసి ముందుకు సాగాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** కృష్ణయ్య గారు మీకు కేటాయించిన సమయం ఆరు నిమిషాలు.

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య:-** ఇది ముఖ్యమైన అంశం అధిక సమయం ఇవ్వండి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** మీరు మాట్లాడండి.

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య:-** అధ్యక్షా, ఈ రోజు హరితహారం చాలా ముఖ్య అంశం. ఈ విషయమై అసెంబ్లీలోనే కాకుండా రాష్ట్ర ప్రజలకు కూడా చైతన్యం కల్పిస్తూ, పని చేస్తున్న ప్రభుత్వ సంకల్పాన్ని మనందరం ప్రశంసించాలి. ఒకప్పుడు 50-60 శాతం ఉన్న చెట్లు ఈ రోజు 24శాతానికి తగ్గాయి. దీని వల్ల వచ్చే దుష్ఫలితాలను గురించి ప్రజలందరిని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం మనం మొదటి దశలో ఎలాంటి చెట్లను నాటాలి,ఎక్కడ నాటాలి, ఎట్లా పెంచాలి, ఎట్లా రక్షించుకోవాలి, చెట్ల వల్ల ఉపయోగం ఏమనే అంశంపై ప్రజలందరిని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం మంచి సంకల్పంతో చెట్లు నాటుతున్నారు. చెట్లు నాటే విషయంలో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. హరితహారం కింద నాటే టేకు, జామ, మామిడి చెట్లు మొదలైనవి బాగానే ఉన్నాయి. దీర్ఘకాలికంగా ఒడిదుడుకులు వచ్చినా, నీటి ఎద్దడి వచ్చినా తట్టుకుని బహువిధాలుగా ఉపయోగపడే రావి, వేప, చింత, మామిడి మొక్కలను నాటాలి. ఈ చెట్లు తేవడంలో కొంత మేరకు ఇబ్బంది కలుగవచ్చు. అటవిశాఖ అధికారులను చెట్లను ఇవ్వమంటే తొందరగా పెరిగే చెట్లను ఇస్తున్నారు. కానీ, తొందరగా పెరిగే చెట్లు గాలి, తుఫాను వచ్చినప్పుడు విరిగిపోతున్నాయి. చింత, రావి, వేప, మామిడి చెట్లు మంచి గాలితో పాటుగా దీర్ఘకాలికంగా నీటి ఎద్దడిని తట్టుకొని సమాజానికి అవసరమైన మంచి గాలిని ఇస్తాయి. అలాంటి మొక్కలను నర్సరీ ద్వారా పెంచి సప్లై చేస్తే బాగుంటుందనేది నా సూచన.

**1.50 మ.** రెండవ విషయానికి వస్తే, చెట్లను కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యమైన అంశం. ప్రభుత్వం మంచి సంకల్పంతో ఉచితంగా మొక్కలు ఇస్తోంది. చెట్ల పట్ల ప్రజలు పూర్తి అవగాహనతో లేరు. వారు చెట్ల ఉపయోగాలను అర్థం చేసుకునే స్థితిలో లేరు. జంతువులకు సంబంధించి వన్య ప్రాణి సంరక్షణ చట్టం ఏ విధంగా ఉందో, అదే విధంగా చెట్లను రక్షించేందుకు కూడా ఒక కఠినతర చట్టం తీసుకురావాలి. ఈత, తాటి, మామిడి, చింత వంటి కొన్ని చెట్లను నరకడానికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారి పర్మిషన్ తీసుకుంటారు. ఆ విధంగా ప్రతి చెట్టూ నరకడానికి ప్రభుత్వం యొక్క పర్మిషన్ తీసుకునే విధంగా కఠినతరం చేసినట్లైతే ప్రజల్లో కొంత భయం ఉంటుంది. చెట్లు నరకడానికి ముందుకు రారు. ఇది సమాజానికి ఉపయోగపడే అంశం.

మూడవ విషయానికి వస్తే, ప్రభుత్వం మొక్కలను ఇచ్చి ప్రోత్సహిస్తుంది, అనేక రకాలుగా చెట్టు ప్రజలకు ఉపయోగ పడే విధంగా ప్రయత్నం చేస్తోంది. మొక్కలను నాటేటప్పుడు పోరంబోకు భూములతోపాటు ప్రైవేటు భూములను కూడా మనం ప్రోత్సహిస్తున్నాము. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో అటవీ శాఖ అధికారులను పంపి మొక్కలను ఏ విధంగా పెంచాలి, ఏ విధంగా కాపాడుకోవాలి అనే విషయాలపై ప్రజలకు చిన్నపాటి ట్రైనింగ్ ఇవ్వాలి. రోడ్ల ప్రక్కన ఉన్న మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయడం, అటవీ భూములకు ఫెన్సింగ్ వేయడం వంటి విషయాలపై ప్రజలకు ప్రభుత్వం ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈరోజు చాలా మంది సభ్యులు చాలా సూచనలు చేశారు. ఇంకా కొన్ని ముఖ్యమైన సూచనలు ఏమంటే, అడవి వల్ల ఉపయోగాలేమిటి అనే విషయాన్ని ప్రజలందరూ అర్థం చేసుకుని సామాజిక స్పృహను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చాలా ముఖ్యమైన ఓజోన్ పొర రోజు రోజుకు తరిగిపోతోంది. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా, భూతాపాన్ని తగ్గించడం ద్వారా వర్షాలు ఎక్కువ పడతాయి, వేడి తగ్గుతుంది, గాలిలో తేమ పెరుగుతుంది, భూసారాన్ని కాపాడుకోగలుతాము, భూగర్భ జలాలను కాపాడుకోగలుగుతాము, తుఫానులు మరియు ప్రళయాలు వచ్చినప్పుడు కాపాడుకోవడానికి అడవులు తోడ్పడతాయి. అంతకు మించి చెట్ల ద్వారా వచ్చిన మందులు గాని, పండ్లు గాని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉంటుందనే విషయాన్ని మీడియా ద్వారా, పత్రికల ద్వారా, టి.వి. చర్చల ద్వారా ప్రజలను అవగాహనాపరులను చేయాల్సిన అవసరం ఉంది. చెట్ల వల్ల వచ్చే లాభాలేమిటి అనే విషయాలపై చర్చ జరిగినప్పుడే ప్రజల్లో ఆశక్తి, సంకల్పం పెరిగి చెట్లు పెంచుకోడానికి ముందుకు వస్తారు. కాబట్టి, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాను. మనం నాటిన ప్రతి మొక్కకూ నీళ్లు పోయాలంటే చాలా ఇబ్బంది. కాబట్టి, నీటి ఎద్దడిని తట్టుకునే రావి, టేకు, చింత చెట్లను, పండ్లను ఇచ్చే చెట్లను, తుఫానులకు, గాలులకు పడిపోకుండా ఉండే చెట్లను వేసినట్లైతే చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గట్లు, అడవి భూములు, ప్రభుత్వ భూముల్లో చెట్లను పెంచాలి. బంజరు భూములను అటవీ భూములుగా తీసుకుని చెట్లు పెంచితే బాగుంటుంది. లేకపోతే ఆ భూములన్నీ అదే విధంగా ఉంటాయి. ఆ భూముల్లో ఉండే చెట్లను ఎవరూ పట్టించుకోరు. ప్రపంచ మానవ మనుగడకు అవసరమైన వాతావరణాన్ని, భూతాపాన్ని, ఓజోన్ పొరను పరిరక్షించుకోడానికి చెట్ల పెంపకమనేది అనివార్యము. అనివార్యమైన చెట్ల పెంపకాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ప్రోత్సహించాలి. యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, గ్రామ పంచాయతీల ద్వారా ఈ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనే విధంగా చూడాలి. ప్రజల్లో సోషల్ అకౌంటబిలిటీని, రెస్పాన్సిబిలిటీని పెంచాలి. . . .

(మైక్ కట్ చేయబడింది.)

**శ్రీ కె. జానా రెడ్డి:-** అధ్యక్షా, ఏ విషయాన్నైనా క్లారిఫై చేయడానికో, సూచన ఇవ్వడానికో సబ్జెక్ట్ మీద చర్చ జరుగుతున్న సందర్భంలో సభ్యులకు గాని, ప్రభుత్వానికిగాని తెలుస్తుందని మాకు వచ్చిన ఆలోచనను మీ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంటే, కనీసం ఆ విషయం ఏమిటని మీరు తెలుసుకోడానికి ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. అయినప్పటికీ నేనొక సూచన చేస్తున్నాను. రేపటి సబ్జెక్ట్ ఏమిటనేది ఇప్పటి వరకూ అజెండా లేదు. మాకు అజెండా 2 లేక 3 రోజుల ముందే ఇవ్వకపోతే సభ్యులు ఏ విధంగా చర్చ చేస్తారు, సభ్యులు సమాచారం ఎప్పుడు సేకరించుకోవాలి అనే విషయం అర్థం చేసుకోండి.

**మేడమ్ డిప్యూటి స్పీకర్:-** కృష్ణయ్య గారు, ఒక్క నిమిషం మాట్లాడి పూర్తి చేయండి.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, ప్రధానంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలను నాటుతోంది. నాటిన మొక్కలు ఏ విధంగా, ఎందుకు దెబ్బ తింటున్నాయి, వాటికి గల కారణాలేమిటనే విషయం ప్రభుత్వం ఆలోచించాలి. ఈ విషయమై ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోవాలి. కొన్ని చోట్ల మేకలు మేస్తున్నాయి, కొన్ని చోట్ల చెట్లను కొట్టేస్తున్నారు, కొన్ని చోట్లనీళ్లు పోయలేక ఎండిపోతున్నాయి, కొన్ని మొక్కలు నాసి రకం కావడం వలన పెరగలేకపోతున్నాయి. ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాల్సిన అంశాలు.

**మేడమ్ డిప్యూటి స్పీకర్ :-** కృష్ణయ్య గారు, మాట్లాడిన అంశాన్నే మరల మాట్లాడుతున్నారు. కొత్త అంశం ఏమైనా ఉంటే మాట్లాడండి. ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ చిత్తు చిత్తుగా ఎందుకూ పనికి రాకుండా పోయింది. అటువంటి దేశం ప్రజల్లో సామాజిక స్పృహ, జాతీయ భావనలు, దేశ భక్తి పెంచడం వలన పట్టుమని పది సంవత్సరాల్లోనే ప్రపంచంలోనే గొప్ప దేశంగా అభివృద్ధి చెందింది. మన రాష్ట్ర ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురాకుండా ప్రభుత్వపరంగా ఎన్ని మొక్కలు నాటినా ఉపయోగం ఉండదు. కాబట్టి, మొక్కలను ఏ విధంగా నాటాలి, ఏ విధంగా పెంచాలి, చెట్ల వలన కలిగే ఉపయోగాలేమిటి అనే విషయాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, హరితహారం అనేది చాలా గొప్ప కార్యక్రమం. ఈ కార్యక్రమానికి మేము వ్యతిరేకం కాదు. ప్రకృతి బాగుండాలంటే పర్యావరణం ఉండాలి. ఒక నియోజక వర్గంలో 40 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడక్కడ నాటిన మొక్కలు బ్రతకకుండా ఉండే పరిస్థితి వస్తుంది. కాబట్టి, అక్కడ ఉండే అధికారులు గాని, సిబ్బంది గాని, ప్రజలుగాని మొక్కలు పెంచే బాధ్యత తీసుకుంటే మంచి వాతావరణం ఏర్పడుతుంది. నా

నియోజకవర్గంలోని గ్రీన్ భద్రాద్రి టౌన్‌లో ప్రముఖులందరూ ఒక కమిటీ వేసుకుని భద్రాద్రి మెయిన్ రోడ్డు నుండి రాముల వారి గుడి వరకు మూడు నుండి నాలుగు వందల మొక్కలను నాటడమే కాకుండా నాటిన మొక్కల చుట్టూ కంచెలు కూడా వేశారు.

**2.00 మ.** భద్రాచలంలో ఒక రోజు దారిలో వెళుతుంటే ఒక మొక్కను ఎవరో విరిచి వేశారని, ఆ మొక్కను సరిచేసేందుకు అక్కడ వున్న వాళ్ల ప్రయత్నాలు చేయడం నేను చూశాను. అదేవిధంగా ప్రభుత్వం చిన్నపిల్లలు, స్కూలు పిల్లలతో మొక్కల్ని నాటిస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఉపాధి హామి పథకం ద్వారా మొక్కలు పెంచే బాధ్యత ఇస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. చెరువు కట్టల వద్ద, స్కూల్ ప్రదేశాల్లో, రోడ్ల వెంబడి, కమ్యూనిటీ భవనాల్లో మొక్కలు పెంచే కార్యక్రమంలో తంగేడు చెట్లను ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా పండ్లు, ఫల సాయం ఇచ్చే మొక్కల్ని ఇచ్చే విధంగా చర్యలు చేపట్టండి. ఈ విధంగా చేస్తే అందరితో ఆదరణ, భాగస్వామ్యం లభిస్తుంది.

గిరిజనులు దాదాపు 30 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న భూముల్లో అక్కడక్కడ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు గిరిజనులు వేసుకున్న పంటను ధ్వంసం చేసి, వారిని కొట్టి హింసిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి గారు సాగు భూమి జోలికి రామని చెప్పారు. కాని ఆదిలాబాద్, సిరికొండ జిల్లాలో లక్ష్మీపురం గ్రామం, భూపాలపల్లి జిల్లాలో 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న గిరిజనుల్ని ఆ భూముల నుంచి ఖాళీ చేయించి మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నారు. ఈ విధంగా గిరిజనులు కన్నీరు కార్చకుండా, వారిని ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేసుకుంటే బాగుంటుంది. వారు సాగు చేసే భూములు కాకుండా, కొత్త పోడు భూముల్లో మొక్కలు పెడితే మాకు అభ్యంతరం లేదు. అదే విధంగా మొక్కలు పెంచే కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాముల్ని చేయాలి. 20 నుంచి 30 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న భూముల్లో మొక్కలు నాటకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. కనుక ముఖ్య మంత్రి గారు పెద్ద మనసుతో ఈ విషయాన్ని ఆలోచించాలని, ఎక్కడైనా ఈ విధంగా జరిగితే సరిజేసుకోడానికి అవకాశం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, "తెలంగాణకు హరితహారం" అనే కార్యక్రమంపై తమరు ఈ రోజు చర్చకు అనుమతించారు, సంతోషం. ఈ విషయంపై గౌరవ సభ్యులు గాదరి కిషోర్ కుమార్, శ్రీమతి డి.కె.అరుణ, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసి, శ్రీ చింతల రామచంద్రారెడ్డి, శ్రీ ఆర్.క్రిష్ణయ్య, శ్రీ సున్నం రాజయ్య చర్చలో పాల్గొన్నారు. అందరు కొన్ని అమూల్యమైన సలహాలు, సూచనలు చేశారు. కొందరు వారు మాట్లాడాల్సిన పద్ధతిలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కొన్ని స్థూలమైన అంశాలు తెలుసుకోవాల్సిన అవసరం వుంది. ఆ రకమైన జిజ్ఞాస, అవగాహనను సమాజంతోపాటు మనం కూడా కోల్పోయాము, కనుక ఈ రోజు ఇటువంటి దుస్థితిలో వున్నాము. సభ్యులు చెప్పిన మాటలు విని బాధ కూడా కలుగుతున్నది. మనం ఎక్కడ వున్నాము. ఏ విధంగా విషయాన్ని అర్థం చేసుకుని, ఆవిష్కరించుకుని వాటిపై బాధ పడేటటువంటి పరిస్థితి అధ్యక్షా. డెఫినెట్‌గా దానిలోంచి బయటకు రావాలి. యావత్ దేశానిదీ అదే పరిస్థితి, మనం దీనికి భిన్నం కాదు. లేని వద్ద లేని వాళ్లమే, కాని మనం వుండి కోల్పోయిన వారము. ముందుకు ఏమి జరుగుతుందని తెలియని ఒక కన్ఫ్యూజన్, ఎవరికీ పట్టనటువంటి విషయం. తత్‌ఫలితంగా ఈ రోజు ఏర్పడ్డ విపరీత పరిణామాలు cloud burst లాంటి వర్షాలు, global warming, మొన్న super power of the world, America లో మూడు నగరాలు లేకుండా పోయాయి. ప్రకృతి విపత్తులు వస్తే ఎవరూ ఏమి చేయలేము. అదే విధంగా మన వద్ద బెంగుళూరు, ముంబై, హైదరాబాద్, చెన్నైలో cloud burst అయి 27రోజులపాటు, పది ఫీట్ల నీటి లోతులో మునిగిపోయిన పరిస్థితులు చూశాము. ముంబై నగరంలో పక్కనే సముద్రం వున్నప్పటికీ కూడా మూడు మీటర్ల లోతు మునిగిపోయింది. ఈ విపరిణామాలు ఎందువల్ల వస్తున్నాయని చాలామంది శాస్త్రవేత్తలు, రచయితలు ఎప్పటికప్పుడు చెబుతున్నప్పటికీ, బాధ్యత వున్న ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించడం వల్ల, నేర పూరిత నిర్లక్ష్యవైఖరి వల్ల ఈ పరిస్థితులు వచ్చాయి. ఓ.వై.సి గారు మరియు ఇతర మిత్రులు కొన్ని విషయాలు అడిగారు. డి.కె.అరుణ గారు విమర్శనాత్మకంగా, వారికున్న విషయ పరిజ్ఞానాన్ని బట్టి వారు అడిగారు, తప్పులేదు. ఎందుకంటే వారికున్న పరిజ్ఞానమే అంత కనుక వారు అందులోనే వున్నారు. మొత్తం ఎక్స్‌పెండీచర్‌లో 2,800 కోట్ల రూపాయల ఖర్చులో కేంద్ర ప్రభుత్వ చట్ట నిబంధనల మేరకు 1307కోట్ల రూపాయలు నర్సరీల పెంపకానికి గానూ, నరేగా కార్యక్రమంతో టైఅప్ చేసుకోవడం జరిగింది. కాంపెన్‌సేటరీ అఫారెస్టేషన్ క్రింద మనం ప్రాజెక్టుల కోసం, రైల్వేలైను కోసం, ఇతర సామాజిక అవసరాలకు అటవీ భూమిని సేకరించే క్రమంలో ప్రత్యామ్నాయ భూములు వారికి ఇవ్వడంతోపాటు, ఇచ్చిన భూమిలో మరల చెట్లను పెంచేందుకు డబ్బు జమ చేస్తాము. ఆ విధంగా జమైన తెలంగాణ రాష్ట్ర డబ్బు 1500 కోట్ల రూపాయలు ఢిల్లీలో మురిగిపోతున్నది. ఈ డబ్బు వున్న విషయం కూడా చాలామందికి తెలియదు. సుప్రీమ్‌కోర్టు ఆదేశాల మేరకు సాధికారిక కమిటీ అనే ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ ఆదేశాల మేరకు 40వేల కోట్ల రూపాయల పైచిలుకు డబ్బులు ఢిల్లీ కెనాట్‌ప్లేస్‌లో ఒక ప్రైవేట్ బ్యాంక్‌లో మురిగిపోతున్నాయి. ఇది దుర్మార్గమని, ఇంత పర్యావరణాన్ని నష్టపోయి, పర్యావరణ అసమతుల్యానికి గురై ఇంత సతమతమయ్యే ఈ దేశంలో ఇది మంచిది కాదని ప్రధానమంత్రి గారికి మూడు నుంచి ఐదు సార్లు తెలిపాను. ఆ తదనంతరం గతంలో వున్న పర్యావరణ అటవీశాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ గారికి ఈ విషయాలు చెబితే వారు పార్లమెంట్‌లో చట్టాన్ని తెచ్చారు. కాని పార్లమెంట్‌లో ఆ బిల్లు పాస్ కావడానికే రెండున్నర సంవత్సరాల

సమయం పట్టింది. ఎందుకంటే, మన ప్రజాస్వామ్యం అలా వుంది. బిల్లు పాసైన తరువాత మార్గదర్శకాల రూపకల్పన జరగాలి. పర్యావరణం గురించి అబ్జెక్షన్ కాల్ఫర్ చేయాలంటే నలభై నుంచి నలభైఐదు రోజుల సమయం పడుతుంది. కాని ఆ గండం కూడా గట్టెక్కి, ప్రస్తుతం వున్న మంత్రి హర్షవర్ధన్ గారిని పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశాను. ప్రస్తుతం ఈ డబ్బు గవర్నమెంట్ లెక్కలోకి రావాలని ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ, ఆ విధంగా ఇవ్వలేమని అటవీ శాఖ మధ్య పంచాయతీ నడుస్తున్నందున, ఈ విషయం పెండింగ్‌లో వుంది. మూడున్నర సంవత్సరాల్లో పార్లమెంట్ కమిటీలో చర్చ జరగకపోవడం ఒక కారణమైతే, understanding of things లో విభేదాలు మరో కారణం కావడం వల్ల డబ్బులు రావడం లేదు. కాని సాధికారిక కమిటీ ప్రకారం మా రాష్ట్రానికి కొంత శాతం డబ్బు రావాలని నేను అడిగాను. ఏ రాష్ట్రం వారు ఈ ఫండ్స్ గురించి అడగరు, నేను అడుగుతున్నానని నన్ను ఒక పిచ్చివాడిలా చూశారు. we know the priority. అదే విధంగా ప్రధానమంత్రి గారికి, ప్రకాష్ జవదేకర్ గారికి నేను దాదాపు రెండు డజన్ల పైచిలుకు ఇచ్చిన లెటర్స్‌ల్లో ప్రతి దానిలో రిలీజ్ ఆఫ్ క్యాంపా ఫండ్స్ అని ఒక పాయింట్‌గా పెట్టాము. వ్రాసిన పేపర్స్ కూడా నా వద్ద వున్నాయి . మనకు 304 కోట్ల రూపాయలు రావాలి, మన రాష్ట్రం 396 కోట్ల రూపాయలు పెట్టాము. మొత్తం 700 కోట్ల రూపాయలు పెట్టాము. Rs.1307 crore was tied with NREGA and Rs.700 crores is spent out of State Government budget and CAMPA funds.

**2.10 ము.** ఈ మొత్తం ఖర్చు 2,800 కోట్ల రూపాయలు. దీనికి లెక్కలు ఉన్నాయా అని అంటారు, లెక్కా పత్రం లేకుండా రాజ్యం చేసిన వాళ్లకు అదే అలవాటు ఉంటుంది. ఆడిట్ కదా, లెక్కలున్నాయా అంటే లెక్కలు ఉన్నాయి. ఇది పబ్లిక్ ఫండ్. నరేగా తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం, యు.పి.ఏ ప్రభుత్వం. దాని మీద చాలా పగడ్బందీగా సోషల్ ఆడిట్ ఉంది. అది వాళ్లకు తెలుసు. దాని మీద చాలా ఆడిట్‌లు ఉన్నాయి. మల్టిపుల్ ఆడిట్‌లు ఉన్నాయి. దీని మీద నేను ఆదేశం ఇచ్చాను. పిసిసిఎఫ్ వారు, మనకు మనం లెక్కలు చెప్పడం కాదు. ఇది థర్డ్ పార్టీతో చేయించాలని అంటే, ఢిల్లీలో ఉన్నటువంటి అయోర, ఎకలాజికల్ సొల్యూషన్స్ లిమిటెడ్ అనేసంస్థ చేత థర్డ్ పార్టీ ఆడిట్ కూడా చేయించారు. ఈ రెండు రిపోర్టులు, ఖర్చుల వివరాలు తప్పకుండా రాబోయే వారం రోజుల్లో శాసనసభలో టేబుల్ మీద పెడతామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటి వారంలో హరితహారం సబ్జెక్టు మీద సమావేశాన్ని పెట్టుకున్నాము. అటవీ శాఖ వారితో నాలుగున్నర రోజులు నిరవధికంగా సమావేశాలు పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని చాలా కష్టపడి రూపకల్పన చేశాము. మాట్లాడటానికి, చెప్పడానికి ఏదైనా చెప్పవచ్చు. సున్నం రాజయ్య గారు, డి.కె. అరుణ గారు గిరిజనుల భూముల లాక్కున్నామని అన్నారు. గిరిజనుల భూములు ఎవరన్నా లాక్కుంటారా, రకరకాలుగా అడవులు విధ్వంసం అయ్యాయి. అడవులను రెస్టోర్ కావాలి. రెస్టోర్ కావాలంటే ఎంతో ప్రయత్నం జరగాలి. డి.కె. అరుణ గారు మాట్లాడుతుంటే నిజంగా నేనే స్టన్ అయ్యాను. వారు పదేళ్లుగా శాసన సభలో ఉన్నారు, ఇప్పుడు థర్డ్ టర్మ్‌లో కొనసాగుతున్నారు. గత 5 సంవత్సరాలు మంత్రిగా ఉన్నారు. ఈ రోజు వారు మాట్లాడిన మాటల్లో ఒక్క శాతమో, క్వాటర్ శాతమో వారు విజ్ఞత ప్రదర్శించి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. మాటలు కోటలు దాటుతాయి. కాలు తంగేళ్లు దాటవని అంటారు.

అక్బరుద్దీన్ ఓవైసీగారు కరెక్ట్‌గా చెప్పారు. తమరు ఈ రోజు మెదక్ జిల్లా నియోజకవర్గ ఎం.ఎల్.ఎ గా ఉన్నారు. అదే మెదక్ జిల్లా నర్సాపూర్ అడవుల్లో సినిమా షూటింగులు జరిగేవి. తమరి నియోజకవర్గమైన రామాయంపేట్‌లో ఎంతో పెద్ద అటవీ సంపద ఉండేది. మెదక్ నుంచి సిద్దిపేటకు రావాలంటే జనం భయపడేవారు. ఆ అడవులు ఇప్పుడు ఎక్కడకు పోయాయి. వాటిని ఎవరు మాయం చేశారు, టిఆర్ఎస్ వాళ్లు చేశారా, ఎవరు పుణ్యాం కట్టుకున్నారు. 1947 తర్వాత రాజ్యాన్ని ఇక్కడ ఎవరు ఏలారు, స్మగ్లర్లముఠాను ఎవరు పెంచి పోషించారు, అడవులు నాశనం అయితే ప్రేక్షక పాత్ర పోషించింది ఎవరు, ఇవన్నీ ప్రజలు చూడలేదా, ఇదంతా చరిత్ర కదా, మాటలు కాదు కదా, ఎవరి సాక్షిగా ఏ ప్రభుత్వాల సాక్షిగా ఈ రాష్ట్రంలో ఉన్న అటవీ సంపద తరిగిపోయింది. దానికి ఎవరు బాధ్యులు. ఈ రోజు ఎవరి మీద పడితే వారి మీద, ఎటుపడితే అటు మాట్లాడితే ఎలా? వాస్తవాలు ఏలా ఉంటాయంటే, 2004 నుంచి 2014వరకు ఈ రాష్ట్రంలో కొలువుదీరింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. ఇది ఆడిట్ లెక్క. ప్రభుత్వ బడ్జెట్. ఈ 10 సంవత్సరాల్లో వీరు కేటాయించి ఖర్చు పెట్టింది రూ.130కోట్ల రూపాయలు, అంటే ప్రతి సంవత్సరం సగటున రూ.13కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అది వారికున్న శ్రద్ధ, వారు కనుపరచిన శ్రద్ధ. అందువల్ల అడవులు ఇప్పుడు చాలా వైభవంగా ఉన్నాయి. మూడున్నర సంవత్సరాల్లో నానా తంటాలు పడి, నానా టైఅప్‌లు చేసి ఈ ప్రభుత్వం ఖర్చుచేసిన డబ్బు రూ.2800కోట్ల రూపాయలు. ఎవరి కమిట్‌మెంట్ ఏమిటో దీన్ని బట్టే ప్రజలు అర్థం చేసుకుంటారు. ఏమి జరిగిందో అర్థమవుతుంది. రూ.2800కోట్లకు ప్రతి నయాపైసా లెక్క చూపించి, శాసనసభ టేబుల్ మీద ఈ సమావేశంలోనే పెడతాము. Within week days థర్డ్ పార్టీ ఆడిట్ వివరాలు, నరేగా వివరాలు, క్యాంపా ఫండ్స్ వివరాలు, స్టేట్ బడ్జెట్ వివరాలు, ఖర్చు ఎక్కడెక్కడ పెట్టామనే వివరాలు టేబుల్ మీద పెడతాము. అరుణగారు మాట్లాడుతూ, రూ.2030కోట్లు పెడతామన్నారు, ఇంతే పెట్టారా, ఇంకెప్పుడు పెడతారు మూడున్నర ఏళ్లు గడచిపోయాయి అని అన్నారు. నోట్‌లో మేము స్పష్టంగా ఇచ్చాము. ఒక విషయం నేను స్పష్టంగా చెబుతాను. మొక్కలు పెంచడం అనేది వీధుల వెంబడి, రోడ్లుకిరువైపులా, హైదరాబాద్ సిటీలో, ఇళ్లల్లో, ఇంటివెనకాల పెడితే మొక్కలు కాదు. దానితో పర్యావరణ పరిరక్షణ జరగదు. ఆ పరిజ్ఞానం మనకు రావాలి.

జరగవలసినది ఫారెస్ట్ రిజువనేషన్, కోల్పోయినటువంటి అడవులు డీగ్రేడ్ అయిన ఫారెస్ట్‌ను మళ్లీ రెజువనేట్ చేయాలి.

ఖమ్మం జిల్లాలో ఉండే గోదావరి బెల్ట్‌ను అనుసరించుకొని, ఇల్లందు తాలూకా నుంచి, సమ్మక్క సారక్క వరకు, దేవాదుల ప్రాజెక్టు దాక ఉన్నటువంటి అడవి, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి అడవి తప్ప ఇంకెక్కడ అడవి లేదు. ఉంటే కూడా స్క్రబ్స్, బుషెస్, మామూలు పిచ్చి మొక్కలు తప్ప అడవులు లేవు. ఆ అడవి మళ్లీ పెరగాలి. దానికి సంబంధించి నేను కూడా బాధపడుతున్నాను. అనుభవాలు అట్లా ఉన్నాయి. లెక్కలు ఏ పార్టీ వాళ్లు చెప్పినా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు పేపర్ మీద సమాచారం ఇస్తారు. తెలంగాణలో అటవీ భూమి ఎంత ఉందని అడిగితే, 24శాతం అడవులు ఉన్నాయని అంటారు, 24శాతం ఉన్నదా, ఆత్మవంచన చేసుకుందామా, లేదు. కాగితం మీద ఉన్న 24శాతం. కానీ భూమి మీద లేదు. లేకపోవడానికి కారణమేమంటే మొత్తం ఆక్రమించేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చింది. అవగాహన పూర్వకంగా వాళ్లకు పట్టాలు ఇవ్వలేదు. వాళ్లకు చెప్పలేదు. ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం ఫారెస్ట్ యొక్క టైటిల్ మారదు. ఆ భూమి ఫారెస్ట్ నుంచి ఇతరులకు సంక్రమించదు. ఇతరులకు దాఖలు కాదు. ఆర్ఓఎఫ్ఆర్ అనేది అటవీ భూమిని అల్‌రెడీ వాళ్లు ఆక్రమించుకొని వాళ్లు నివసించే ప్రాంతంలో ఫారెస్ట్ లైక్ క్రాప్స్ అంటే ఆర్చెడ్స్ అంటే పండ్ల తోటలు లాంటివి పెట్టి వచ్చే ఫల సాయాన్ని తీసుకొని వాళ్లు బ్రతకాలి తప్ప భూమి మీద వాళ్లకు హక్కులు రావు. వాళ్లు ఇష్టం వచ్చినట్లు వ్యవసాయం అక్కడ చేయడానికి వీలు లేదు.

ఇటీవల భూపాలపల్లి జిల్లాలో ఒక ఘటన జరిగింది. దాని మీద రాజయ్యగారు సిపిఎం పార్టీ కావచ్చు, ఇంకొకరు కావచ్చు, భయంకరంగా అన్యాయం జరిగిందని చెప్పారు. గొత్తికోయలు అనే వాళ్లు మన రాష్ట్రమే కాదు. వాళ్లు ఇన్‌ట్రూడర్స్. మన రాష్ట్రంలోకి అక్రమంగా, అన్యాయంగా చొచ్చుకొచ్చారు. చొచ్చుకొచ్చి బ్రతకవచ్చు. రాజ్యాంగం ప్రకారం ఏ రాష్ట్రంలోని వారైనా ఏ రాష్ట్రంలోకి అయినా వెళ్లి బ్రతకవచ్చు. మామూలుగా వచ్చి పని చేసుకొని బ్రతికితే బాధలేదు. నిరంతరంగా వారి కార్యక్రమం ఏమంటే, రావడం అటవీ భూమి నరకడం. అందులో గుడిసెలు వేసుకొని నివశించడం. ఇంతకన్నా గొప్ప విప్లవం లేదు, ఇదే మహా ఉద్యమం అని లెఫ్ట్ పార్టీ వారు పోయి వాళ్లకు జెండాలు పట్టడం వంటివి చేస్తుంటారు. ఈ రాష్ట్రంలో ఇదో తంతులాగ తయారయ్యింది. అదే పద్ధతిలో అలాగే నరుకుతూ పోతే ఇంక ఏమి మిగులుతుందా? ఇవాళ మన గతి ఏమయింది. వీళ్ల వల్లనే కదా మనకు ఈ గతికి వచ్చింది. అదే పద్ధతిలో విచక్షణా రహితంగా ఈ పేరిట, ఆ పేరిట అడవులను నరుకుతూ ఉంటే ప్రభుత్వాలు బాధ్యత గల ప్రజాప్రతినిధులు కళ్లు మూసుకొని వ్యవహారం చేస్తుంటే ఇంకా ఎటువంటి విపరిణామాలు రావాలి. ప్రత్యామ్నాయ ఉపాధి లేదా, అడవులను నరుకుతేనే ఉపాధి ఉన్నదా, గొప్పనాయకత్వాలే ఉంటే గొత్తి కోయలకు వేరే దారి చూపించవచ్చు కదా. అనేక ఉపాధి కార్యక్రమాలు ఉన్నాయి. పని ఎక్కువగా ఉన్నది. మనుషులు తక్కువగా ఉన్నారు. అది చూపించకుండా వాళ్లకు వత్తాసు పలికి అందులోనే చిన్న సైజు రాజకీయాలు సృష్టిస్తున్నారు. ఇది పరంపరగా జరుగుతూ వచ్చింది కాబట్టి ఈ రోజు అటవీ సంపదను కోల్పోయాము. ఇది కూడా చరిత్ర, డిపార్ట్‌మెంట్‌లో ఉన్న మాట, నా కవిత్వం కాదు. దురదృష్టవశాత్తు 1980 నుంచి 2014 వరకు అంటే మనకు తెలంగాణ సంక్రమించే నాటికి 34సంవత్సరాల సుదీర్ఘ కాలంలో తెలంగాణ గత పది జిల్లాల్లో, ఇప్పుడున్న 31 జిల్లాల్లో వాళ్లు నాటిన చెట్లు 3.17కోట్లు మాత్రమే.

డి.కే.అరుణగారు చాలా గొప్పగా చెప్పారు. మంత్రి వచ్చిండు, మొక్క పెట్టిండు, మొక్క పెరిగింది, మేక మేసింది, మేకను మళ్లీ సాయంత్రం మంత్రి వచ్చి కోసుకొని తిన్నాడని చెప్పారు. 1980 నుంచి 2014 వరకు ఇదే కథ జరిగింది. ఆమె అలా మాట్లాడడంలో తప్పేమి లేదు. సోషల్ మీడియాలో వచ్చింది వాళ్ల చరిత్రే, మా చరిత్ర కాదు. పర్టీక్యులర్లీ వాళ్లు ప్రస్తావించినందుకు నేను దుఃఖపడుతున్నాను. ముఖ్యమంత్రి పోయారు బాగా బ్రహ్మాండంగా ఫోటోలు దిగారన్నారు. దయచేసి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. విజయవాడ హైవే మీదగా ఖమ్మం జిల్లాకు మిత్రులు అనేకసార్లు పోతుంటారు. I am challenging ఈ రోజంటే ఈ రోజు పోదాము. విజయవాడ హైవే మీద మొక్కలు నాటించడం కాదు. అనేక మార్లు రివ్యూ చేయడమే కాదు, ఆ తదనంతరం ఏదో పని నిమిత్తం నేను మళ్లీ ఖమ్మం పర్యటనకు బస్సులో పోతే, హెలికాప్టర్‌లో పోయే బదులు నేను కావాలని ఒన్లీ విజయవాడ హైవే మొక్కల పర్యవేక్షించడానికి బస్సులో పోయాను. చిన్నారెడ్డిగారికి తెలుసు మహబూబ్‌నగర్ హైవే మీద మొక్కలను నాటాము. మొక్కలను పెంచాలనీ సిన్సియర్‌గా ప్రయత్నం చేశాము. 81.45 కోట్ల మొక్కలను పెట్టామని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సభకు లెక్క ఇచ్చింది.

2.20 మ. అవెన్యూ ప్లాంటేషన్ గురించి పొద్దున్న జోగు రామన్న గారు వారిచ్చిన సమాధానంలో చెప్పారు. మొత్తం 5100 కి.మీ వరకూ అవెన్యూ ప్లాంటేషన్ చేశాము. వాటి రక్షణ కోసం 3100 ట్యాంకర్లు పెట్టాము. తద్వారా 90-95 శాతం సర్వైవల్ ఉందని చెప్పారు. He is right. ఆయన సభను తప్పుదోవ పట్టించలేదు. వారికి అర్థం కాకపోతే మేము ఏమీ చెయ్యలేము. వారు అవెన్యూ ప్లాంటేషన్ గురించి చెప్పారు. అధ్యక్షా, దీనికి multi pronged strategy కావాలి. అన్ని రకాల ప్రయత్నాలు జరగాలి. విద్యార్థులను ఇన్‌వాల్వ్ చెయ్యాలి, చిన్నప్పటి నుండి వారికి ఆ జిజ్ఞాస కలిగించాలి. ఎన్‌జీఓలను ఇన్‌వాల్వ్ చెయ్యాలి. ఆ ఎఫర్ట్ జరుగుతోంది. It is not that people are not involved. గ్రీన్ బ్రిగేడ్స్ పెట్టారు. లక్షల మంది సభ్యులను పెట్టారు. 34 సంవత్సరాలలో మూడు కోట్ల మొక్కలను పెట్టాము. మనం ఒక విషయం మరచిపోయాము. ఉన్న అడవులు పోయాయి. పచ్చదనం తిరిగి వాపసు రావాలంటే అందరికీ కమిట్‌మెంట్ ఉండాలి. ఒక ప్లెడ్జ్ తీసుకోవాలి.

హృదయవిదారకంగా ఉంది. నల్గొండ జిల్లా దామరచర్లలో ఫస్ట్ యుఎంపీపికి మనం అనుమతులు తెచ్చుకున్నాము. అన్ని అనుమతులు వచ్చాయి, భూములు తీసుకున్నాము. అవి ఏ భూములంటే, అటవీ భూములని అన్నారు. నేను హెలీకాప్టర్‌లో వెళ్లి తిరిగి చూశాను. కృష్ణా నది ఒడ్డున అటవీ భూములని చెప్పారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి సుమారు రూ. 300 కోట్లు కట్టాము. పని మొదలు పెడదామని చూశాము. పండ్ల తోటలు, బోర్లు, కరెంట్ స్థంబాలు అన్నీ ఉండేవి. ఇది ఎవరి పీరియెడ్‌లో పోయాయి. వాటిని పోగొట్టింది ఎవరు? మళ్లీ వాళ్లకు రిహాబిలిటేషన్ కల్పించాలి. వాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు. ఓసీలలోని పేద రైతులు కూడా ఉన్నారు. వాళ్లు ఆక్యుపై చేసుకొని ఉన్నారు. మళ్లీ రూ. 300 కోట్లు వాళ్లకు ఇచ్చాము. అక్కడ పెట్టవలసిన అవసరం ఏమిటంటే, నాగార్జునసాగర్ క్రింద టెయిల్‌పాండ్ క్రింద అష్యూర్డ్ వాటర్‌కి సంబంధించి అల్ట్రా పవర్ మెగా ప్లాంట్ పెట్టాలి. రేపు దాదాపు 9 వేల మె.వా. పవర్‌ప్లాంట్‌ను పెట్టుకునే పరిస్థితి ఉన్నప్పుడు అష్యూర్డ్‌వాటర్ కావాలి. నిపుణులు చెప్పారు కాబట్టి అక్కడ పెట్టాము. డబుల్ ది అమౌంట్ పే చేశాము. ఇటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి అటు ఆక్యుపెంట్స్‌కి ఇచ్చాము. వారిలో ఎస్సీ, ఎస్టీలున్నారు. వారిపై అజమాయిషీ చేయడానికి లేదు. అటవీ భూములు 24 శాతం ఉన్నాయని నేను మనవిచేస్తున్నాను. ఇది శాసనసభ్యుల ప్రతిఒక్కరి బాధ్యత. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఎంత ధనం సంపాదించి ఇచ్చినా మనం భవిష్యత్ తరాలకు, ఆ ధనం అనుభవించాలంటే బతకగలిగే పరిస్థితులుండాలి. లివబుల్ కండిషన్స్ ఉండాలి. ఇవ్వాళ నేను చెబుతున్నాను. I want to be on record. A day will come. హైదరాబాద్ లాంటి కాంక్రీట్ జంగిల్ మహానగరంలో కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అక్కడ వంద ఎకరాలు, ఇక్కడ వంద ఎకరాలు అక్వైర్ చేసి చెట్లు పెంచే పరిస్థితి వస్తుంది. If the same situation continues, రామగుండంలో, గోదావరిఖనిలో ఎండాకాలంలో ఎట్లా అయితే పిట్టలు చస్తాయో అట్లా మనుషులు కూడా చస్తారు. 48 డిగ్రీల ఎండ ఉంటోంది. Almost we are touching 48 degrees. ఏడెనిమిది సంవత్సరాలలో యాభై డిగ్రీలు దాటుతుందని చెబుతున్నారు. దానికి అనేకమైన కారణాలున్నాయి. దాంట్లో ప్రధానమైనది, ఈ గ్రీన్ కవర్ పెంపొందిస్తే చాలావరకూ నిరోధించవచ్చు. కాలుష్యం, ఎమిషన్స్ రిలీజ్ తగ్గించాలి. ఒక పక్క అన్ని స్టెప్స్ తీసుకుంటూనే వాటికి మించి దీనిని పెంచాలి. బహుముఖ వ్యూహం ఉండాలి. మనం అది తీసుకున్నాము. రాంచంద్రారెడ్డి గారు గమనించాలి. 230 కోట్ల మొక్కలు నాటాలన్న సంకల్పానికి గుండె కావాలి. ముప్పై నాలుగు సంవత్సరాలలో మూడు కోట్ల మొక్కలు నాటారు. ఏమి సార్, ఎట్లా చేద్దాము, ఎట్లా అవుతుంది అనే క్వశ్చన్స్, డౌట్స్, సందేహాలు ఉన్నాయి. 230 కోట్ల మొక్కలు నాటాలంటే ఎట్లా సార్? ఇది చిన్న విషయమా సార్ అన్నారు. అధ్యక్షా, నేను బ్లంట్‌గా ఒక మాట చెప్పాను. పెట్టిన అన్ని మొక్కలు బతకవు. పుట్టిన మనుషులే బతకరు. మంచో, చెడో అనేక కారణాల వల్ల చనిపోతాయి. తల్లివేరు అదరడం వల్ల కొన్ని మొక్కలు చనిపోతాయి, కీటకాల వల్ల కొన్ని మొక్కలు చనిపోతాయి. ముప్పై శాతం బతికినా గ్రేట్ రా నాయనా, మీరు పెట్టండి అని చెప్పి మొక్కలు పెట్టమని చెప్పాము. కోటానుకోట్ల మొక్కలు పెడితే పొయ్యేది ఏముంది? అందులో ఎన్ని బతికినా నయమే కదా అని నేనే స్వయంగా చెప్పాను. సర్వైవల్ రేటు ఎక్కడైతే ఎన్ష్యూర్ చెయ్యగలుగుతామో, అక్కడ మాక్సిమమ్ ఎఫర్ట్ చేసి చేస్తాము. ఎవెన్యూ ప్లాంటేషన్స్, ఇతర ప్లాంటేషన్స్‌ను గవర్నమెంట్ కాంప్లెక్సుల్లో మరికొన్ని చోట్ల పెడతాము. మిత్రులు వస్తామంటే నేను బస్ అరేంజ్ చేస్తాను. నా నియోజకవర్గమైన గజ్వేల్‌లో ముప్పై వేల ఎకరాల ఫారెస్ట్ ఉంది. వాన చక్కగా పడింది. నేను అక్కడున్న డీఎఫ్ఓ గారికి, సీసీఎఫ్ గారికి దండం పెట్టాను. నా నియోజకవర్గంలో ఫారెస్ట్‌ను rejuvenate చెయ్యమని చెప్పాను. లేదంటే కబ్జా అయిపోతుంది, ఎవరో వచ్చి కబ్జా చేస్తారు. అడ్డం వెళ్తే మళ్లీ అవస్థ. దాన్ని తీసెయ్యలేము. కాబట్టి మొక్కలు పెట్టమని చెప్పాను. ప్రధానమంత్రి గారు స్వయంగా అప్రీషియేట్ చేశారు. ప్రకాశ్ జవదేకర్ గారు నాతోపాటు నిజామాబాద్ జిల్లా మోతె గ్రామానికి వచ్చి మొక్కలు పెట్టారు. ఇది దేశానికే ఆదర్శమని, ఇక్కడే కాదు 14 రాష్ట్రాలలో చెప్పారు. ఇప్పటి పర్యావరణ మంత్రి హర్షవర్ధన్ గారు, పార్లమెంట్‌లో, ఆయన ప్రసంగంలో చెప్పారు. Telangana State is the applaudable and appreciable state as far as improving green cover is concerned అని పార్లమెంట్‌లో చెప్పారు. దేశవ్యాప్తంగా నాటిన మొక్కలలో, తెలంగాణకి సంబంధించిన మొక్కలు ఇరవై శాతమని పార్లమెంట్‌లో ప్రకటించారు. అది నేను ప్రకటించలేదు. These things are on record in the House of Parliament. ఈ మధ్యనే భారతదేశానికి సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ అయిన దాస్ గారు వచ్చి అప్రీషియేట్ చేసి వెళ్లారు. అన్ని పేపర్లలో వచ్చింది. మేము మొదలు ప్రారంభించిన నాడు ఒక్క నర్సరీ లేదు. డి.కె. అరుణ గారు మంత్రి, ముఖ్యమంత్రి ఫోటో కోసం, టీవీలలో పడడం కోసం మొక్కలు నాటుతున్నారని చెప్పారు. అరుణ గారు చెప్పారు. మేము ఏదో తప్పు చేసినట్లుగా చెప్పారు. డబ్బులు ఇవ్వడం లేదని, వారికి పిటీషన్ ఇచ్చారని చెప్పారు. అది తప్పు. ఈరోజు నాగా కింద డబ్బులివ్వాలి. నర్సరీలు పెట్టిన దగ్గర కూలీ ఇవ్వాలి, మొక్కకి డబ్బు ఇవ్వాలి. దానికి సంబంధించి రూ. 284 కోట్ల పనులకు రూ. 269 కోట్లు చెల్లించారు. రూ.15 కోట్లు మాత్రమే చెల్లించాలి. Everything has been paid. ఇవ్వకపోతే ఉంచుతారా? నర్సరీలలో పెట్టిన మొక్కలు రైతులు తీసి అవతల పడేయరా? నిజంగా ఒక లక్ష్యంతో పెట్టాము. 2014-15 లో 4149 నర్సరీలు పెట్టాము. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ విధంగా లేదు. 23 జిల్లాలున్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎవ్వరూ ఈ విధమైన ఆలోచన చెయ్యలేదు. వర్షం డెఫిసిట్ కారణంగా, నీటి లభ్యత తగ్గిన కారణంగా, బోర్లు ఎండిపోయిన కారణంగా ఇంకా ఎక్కువ జాగాను

పెంచి, నర్సరీల సైజును పెంచి 2015-16 లో 3500కు వాటిని కుదించాము. ఆ తరువాత కొందరు రైతులు సార్ అవి తీసెయ్యండి, పంట వేసుకుంటామని అన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో 2900 నర్సరీలున్నాయి. అక్బర్ గారు ఇతర మిత్రులన్నారు. వివరాలు తెలియదు కాబట్టి ఏదో అన్నారు. గవర్నమెంట్ ద్వారా కొనేవి ఎన్ని, ప్రైవేట్ ద్వారా కొనేవి ఎన్ని అని అడిగారు. ప్రైవేట్ నర్సరీల ద్వారా కొనేము అధ్యక్షా అవి చాలా తక్కువ. పట్టణ ప్రాంతాలలో, గృహాలలో పెట్టుకోడానికిచ్చే జామ, మామిడి, కరివేపాకు, కొన్ని ఫలాల చెట్లు ప్రైవేట్ నర్సరీల నుండి కొంటాము, అవి చాలా తక్కువ. కోట్లలో మొక్కలను ప్రైవేట్ నర్సరీల వద్ద నుండి కొనే ప్రశ్నే లేదు. లక్షలలో కొనే ముచ్చట లేదు. కొన్ని వేల మొక్కలను మాత్రమే అధ్యక్షా. ప్రజలను ఈ ప్రోగ్రామ్‌లో ఇన్‌వాల్వ్ చేయడానికి, వాళ్లను ఆకర్షించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా very few plants కొంటాము. హరితహారం ద్వారా నాటే మొక్కలన్నీ కూడా వంద శాతం గవర్నమెంట్ నర్సరీలలో పెంచే స్పీసిస్ అధ్యక్షా.

2.30 ప. కొన్ని వేల మొక్కలను నాటేందుకు ప్రజలను ఈ ప్రోగ్రాంలో రంజింపచేయడానికి, వారిని ఇన్‌వాల్వ్ చేయడానికి, వారిని ఆకర్షింపచేయడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా కొన్ని వేల ఫ్రూట్ బేరింగ్ మొక్కలు కొనుగోలు చేయడమే తప్ప మొత్తానికి మొత్తం హరితహారంలో నాటే మొక్కలన్నీ వంద శాతం ప్రభుత్వ నర్సరీలలో పెంచిన మొక్కలే. 1985లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వికారాబాద్ అనంతగిరిహిల్స్‌కి వెడితే ఆ గెస్ట్‌హౌజ్ నుంచి రావాలనిపించేది కాదు. అక్కడ పడుకుంటే ఆ అడవుల నుంచి వచ్చే అరోమా, సువాసన చాలా బాగుందనే ఉద్దేశంతోనే నిజాం సర్కార్ అక్కడ టి.బి శానిటోరియాన్ని ఏర్పాటు చేసింది.

There was a saying: "وقارآباد کی ہوا، لاکھوں مریضوں کی دوا" ۔ [illegible]

ఇప్పుడు ఆ పరిస్థితి ఉన్నది. నేను అటవీ శాఖ అధికారులను డెహ్రాడూన్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ పంపించడానికి ముఖ్య కారణం మళ్లీ వికారాబాద్ అనంతగిరిహిల్స్‌కు శోభ రావాలని we are putting our sincere efforts. హరితహారాన్ని అప్రిషియేట్ చేస్తారనుకుంటే దీనిని కూడా దుర్మార్గంగా మొక్కలను మేకలు తిన్నాయి, మేకలను మంత్రులు తిన్నారా అని మాట్లాడుతారా? కనీసం విమర్శ విషయంలోనైనా నిర్మాణాత్మకంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా మాట్లాడతారనుకుంటే చాలా చాలా తమాషాగా మాట్లాడారు. మేం నాలుగు గోడల మధ్యన ఈ ప్రోగ్రాంను అమలు చేస్తున్నామా? చింతల రాంచంద్రారెడ్డి గారైతే హౌస్ కమిటీ వేసి ఎన్ని మొక్కలు బ్రతికున్నాయో లెక్కబెట్టుకొని రావాలని అన్నారు.

(సభ్యులు శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారి నుంచి అంతరాయం)

రాంచంద్రారెడ్డి గారూ మీరు చెప్పిన విషయాలను నేను స్వయంగా నోట్ చేసుకున్నాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** రాంచంద్రారెడ్డి గారూ మీరు కూర్చోండి.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, ఒక నిమిషం!

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** జానారెడ్డి గారూ మాట్లాడండి.

**శ్రీ కె. జానారెడ్డి:-** ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యమంత్రి గారి సూచనతోనే, మేడమ్ డెప్యూటీ స్పీకర్ గారు అనుమతినిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి నా సూచనలు అందిస్తాను. హరితహారం సంకల్పం చాలా మంచిదనే అందరు సభ్యులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రిగారే సభకు తెలియజేసిన సలహా ఏమిటంటే విమర్శ, ప్రతి విమర్శ చేసుకోవడం కాదు, దీనియొక్క అవసరాన్ని, అత్యవసరాన్ని గుర్తించి ఒకరికొకరు మాట్లాడాల్సిన అవసరమున్నదని చెప్పారు, అందుకు నేను అభినందిస్తున్నాను. అదే విషయాన్ని ప్రభుత్వం కూడా గమనించి మాట్లాడాలని కోరుతున్నాను. ఎందుకంటే ఏ ప్రతిపక్ష శాసన సభ్యుడే గానీ మాట్లాడేటప్పుడు అందులో ఉండే లోటుపాట్లు లేదంటే ఆ మహా సంకల్పానికి వచ్చే ఇక్కట్లు, అది పరిపూర్తిగా సాగుతుందా లేదా అనే అంశాలు, ఆ తరువాత అది సక్రమంగా ప్రభుత్వం ద్వారా జరగాలని ప్రజలు ఆశిస్తున్నారనే విషయాలు, క్షేత్రస్థాయిలో మాకున్న అనుభవాలను ఈ ప్రభుత్వానికి తెలియజేస్తూ, సదరు మహా సంకల్పం ఏ విధంగా పూర్తవుతుందనేది మా ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం గమనించాలనేది నా విజ్ఞప్తి. అందుకనే సభ్యులెవరైనా మాట్లాడేప్పుడు కేవలం అంశానికి సంబంధించిన సారాంశాన్ని తీసుకోవాలి తప్ప విమర్శ, ప్రతి విమర్శ అని చెప్పిన ముఖ్యమంత్రిగారే ప్రతిపక్ష శాసన సభ్యులను విమర్శిస్తూ ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రతి విమర్శ చేయొద్దంటే ఇబ్బందిగా ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. అనంతరం మరొక పార్టీ అధికారంలోకి వచ్చాక నూతన పథకాలతోబాటు పాత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను కూడా కొనసాగిస్తాయి. అందువల్లనే ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాలను చెప్పిన తరువాత అందులో ఉండే లోటుపాట్లను ప్రతిపక్ష సభ్యులు చెబితే ఇంకా గణనీయంగా ముందుకు సాగడానికి అవకాశముంటుంది, ప్రజలు కూడా అభినందిస్తారు.

NREGA అనే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ గతంలో సదరు పథకం కింద మొక్కలు నాటేందుకు అనుమతి ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం అదృష్టం బాగుండి నర్సరీలకు NREGS క్రింద కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకే రూ.1300 కోట్ల నిధులు వచ్చాయి. అంతకు ముందు కూడబెట్టిన డబ్బులతోబాటు ముఖ్యమంత్రిగారి కృషివల్ల రూ.300 కోట్లు వచ్చాయి. అందుచేతనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ ప్రభుత్వానికి అవకాశమొచ్చింది. ఈ ప్రోగ్రాంను చాలా ప్రాధాన్యతతో పూర్తి చేయడంతోబాటు అందులో ఉన్న లోటుపాట్లను గమనించమని

చెప్పడానికి మాత్రమే మేం చెప్పాం తప్ప మరొక ఉద్దేశ్యం మాత్రం కాదు.

చివరగా మొక్కల సంరక్షణకు సంబంధించి ముప్పై నాలుగున్నర లక్షల మంది సభ్యులను బృందాలుగా ఏర్పాటు చేశామని చెప్పారు. వారు ఏ విధంగా పని చేస్తున్నారు. అంటే స్వచ్ఛందంగా పని చేస్తున్నారా? రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తారు? మొక్కలను కాపాడటానికి ఏ విధమైన సలహాలు ఇస్తారు? దాని మార్గదర్శక సూత్రాలు ఏమిటి? ఎక్కడెక్కడ ఏయే బృందాలు ఉన్నాయనే వివరాలు మాకు ఇస్తే అప్పుడప్పుడు మేం కూడా వెళ్లి ప్రభుత్వం చెప్పినట్లుగా వారితోబాటు మేం జాయిన్ అయి కాసేపు వారిని ప్రోత్సహించి, మేం కూడా కాసేపు వారితోబాటు పనిచేసి రావడానికి అవకాశముంటుంది. అందుచేత ఈ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం చాలా బాగా అమలు జరగాలని మా అందరి ఉద్దేశ్యం. ఎవరైనా సభ్యులు అటో, ఇటో మాట్లాడిన దానికి ముఖ్యమంత్రి గారు కూడా ప్రతి విమర్శ చేయడం సరైంది కాదని నా విజ్ఞప్తి.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా మంచి సలహా చెప్పారు. కాకపోతే వారు ఒక విషయాన్ని ఒప్పుకున్నారు. ఎలాగైతే NREGS పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించినందునే ఇప్పుడు నిధులు వచ్చాయని అన్నారు. ఈ విషయాన్ని నేను నా ప్రసంగంలోనే చెప్పాను. గత UPA ప్రభుత్వమే NREGS స్కీమును ప్రవేశపెట్టిందని చాలా స్పష్టంగా చెప్పాను. I am on record. అది చరిత్రనే. మరి 40 సంవత్సరాల నుంచి చేయనిది కూడా చరిత్రనే. ఒకప్పుడు వరంగల్ అడవి ఎలాగుండేది, ఇప్పుడు ఎలాగుంది? హైదరాబాదు నగంలోని బంజారాహిల్స్‌లో ఒకప్పుడు ఫ్యాను వేసుకునే పరిస్థితి ఉండేది కాదు కానీ ఇప్పుడు మాత్రం ఏ.సి వేసుకోకుండా ఉండే పరిస్థితి లేదు. ఈ మార్పులన్నింటికి ఎవరి పుణ్యం, ఎవరి సాక్షిగా జరిగింది. ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి కదా! ఈ మార్పు అంతటికీ కారణమైన పార్టీలే ఇప్పుడు జరిగే అభివృద్ధిని అప్రిషియేట్ చేయకపోతే ఎలాగండీ? జానారెడ్డి గారు దయచేసి గమనించాలి. దశాబ్దాల తరబడి గత ప్రభుత్వాలు ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగులను నియమించని కారణంగా అటవీ శాఖలో ఖాళీలు ఉన్న మాట వాస్తవం.

(కొందరు కాంగ్రెస్ సభ్యులు 'మన ప్రభుత్వాలు' అని అనమని అన్నారు)

అధ్యక్షా, మన కాంగ్రెస్ మరియు మన తెలుగుదేశం ప్రభుత్వమే.

(సభలో నవ్వులు)

చరిత్రను నేను దాచిపెట్టినా, జానారెడ్డి గారు దాచిపెట్టినా దాగదు. జానారెడ్డిగారు కూడా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ గతంలో తెలుగుదేశం పార్టీలో మంత్రిగా పనిచేశారు. సభ్యులు జీవన్ రెడ్డి గారు కూడా నా కొలీగ్. మేమిద్దరం తెలుగుదేశం పార్టీలో కొంత కాలం ఉన్నాము. అప్పుడు నేను సిద్దిపేట నుంచి పోటీచేసి ఓడిపోయాను. జీవన్‌రెడ్డిగారేమో గెలిచి ఎన్టీరామారావు గారి కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. సందర్భాలను బట్టి వివిధ పార్టీలలో పని చేశాము.

అటవీ శాఖలో 50 శాతం పైబడి ఖాళీలు ఉన్న మాట వాస్తవం. దానిని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని 2077 ఉద్యోగాలను భర్తీ చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పంపించగా కమిషన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ చేస్తున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అటవీ శాఖలో ఉన్న వాహనాలు 237. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు అటవీ శాఖలో ఉన్న వాహనాలు 2,143. ఈ విధంగా చెప్పాలంటే చాలా వివరాలు ఉన్నాయి, వట్టిగానే హరితహారం కార్యక్రమంలో 230 కోట్ల మొక్కలు నాటామని చెప్పలేదు. దాని గురించి ఖాళీలు భర్తీ చేస్తున్నాము. డబ్బులు జమచేశాం. డబ్బులు ఇచ్చాము. ఇచ్చిన డబ్బులను ఖర్చు పెడుతున్నాం. వాహనాలను సమకూర్చాం. మొక్కలు నాటడానికి అవసరమైన నర్సరీలను ఏర్పాటు చేశాము. ఇంకా కావలసిన అనేక రకాల ప్రేరణ కూడా సిబ్బందికి మరియు వాలంటీర్లకు ఇస్తున్నాము.

**2.40 మ.** సభ్యులు రామచంద్రా రెడ్డి గారు ప్రత్యేకంగా ప్రస్తావించినందున చెబుతున్నాను ఇది విమర్శ కాదు. చర్చలో సందర్భంగా నేను రెవ్యూ తీసుకుంటున్న సమయంలో హైదరాబాదు సమస్య గురించి అడిగాను. హైదరాబాదులో మొక్కలు పెట్టాలంటే కష్టం సార్ అని చెప్పారు. కష్టం అంటే ఎలా ఏలాగోలా పెట్టాలని చెప్పాను. గ్రౌండ్‌కి వెళ్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని స్వచ్ఛ హైదరాబాదు కార్యక్రమంలో భాగంగా చింతల రామచంద్రారెడ్డి గారి నియోజకవర్గానికి వెళ్లాను. ఆ కార్యక్రమంలో భాగంగా మంత్రి పద్మారావు గారి నియోజకవర్గానికి నాకు ఇన్‌ఛార్జ్‌గా పడింది. వారాసిగూడా, సీతాఫల్‌మండి ప్రాంతాలకు వెళ్లాను. అక్కడ ఏ పుణ్యాత్ముడు ఇళ్లకు పర్మిషన్ ఇచ్చారో గానీ అగ్గిపెట్టెలు పేర్చినట్లుగానే ఒకదాని ప్రక్కన మరొక ఇల్లు ఉంది. డబ్బా పెట్టినట్టే ఒకదాని ప్రక్కన మరొకటి. మొక్కలు పెట్టడానికే జాగ లేదు. క్రింద నాలా ఉంటుంది పైన చూస్తే ఆకాశం కనిపించదు. ఇక్కడున్న ఈ బాల్కానీ వాళ్లు అక్కడున్న బాల్కానీ వాళ్లకు రోజూ చాయ్‌పత్త ఇచ్చుకుంటారంటా. ఆ విధంగా కట్టేశారు. సికింద్రాబాదు పేరు లష్కర్. లష్కర్ అనేది ఉర్దూ పదం. If I am wrong I may be corrected. Akbar Saab, I request you. Lashkhar means down town. Lashkhar was the purchasing area of the Hyderabad City. బెజవాడ జమానాలో డౌన్‌టౌన్ కాన్సెప్ట్ యూరప్‌ది. సికింద్రాబాద్ మంచి వ్యాపార స్థలం, బంగారు దుకాణాలు, సికింద్రాబాద్ జనరల్ బజార్ మొదలైనవి ఉంటాయని మనకు తెలును.

సికింద్రాబాదు నియోజకవర్గంలో ఈ రోజుకీ డిగ్రీ కళాశాల లేదు. ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని అనను.

కానీ, అక్కడ డిగ్రీ కాలేజీ లేదు. ఎందుకు కాలేజీ లేదని విచారణ చేయగా జాగ లేదని తెలిసింది. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల పెట్టడానికి స్థలం లేదు. ఇనిస్టిట్యూట్ కానీ, కమ్యునిటీ హాల్ కానీ ఏది కట్టాలన్న అక్కడ స్థలం లేదు. వంద శాతం అక్కడ ఆకునాపై అయింది. మొక్కలు పెట్టడానికే కూడా స్థలం లేదని పెద్దలందరికి నేను తెలియజేస్తున్నాను. కొత్తగా ఇళ్లు కట్టుకుందామన్నా కూడా అక్కడ జాగ లేదు.

మునిసిపాలిటి వాళ్లు తీసే చెత్త డెఫినెట్‌గా రోడ్డు మీద వేయాల్సిందే. There is no place. అటువంటి దుస్థితి. దీనికి ఎవరోఒకరు బాధ్యులని నేననడం లేదు. Over a period of decades and decades together, దశాబ్దాల తరబడి జరిగిన నిర్లక్ష్య పూరిత వైఖరి వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా బాధ్యత గల శాసన సభ్యులుగా, ప్రధాన బాధ్యత వహించే వ్యక్తులుగా దయచేసి ఈ స్థితినుంచి బయటకు వచ్చే విషయంలో మనమొక నిర్ణయానికి రావాలి. ఈ గొత్తి కోయలు అడవులు నరకడమేంటి, అడవులను నరకనిద్దామా, ఆ విధ్వంసం అలాగే జరగాలా, అది రాష్ట్రానికి క్షేమమా. ఈ విషయమై దయచేసి మన గౌరవ శాసనసభ ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నాను. నేనే ప్రకటన ఇవ్వడం జరిగింది. వాళ్లు ట్రైబల్స్, మంచో,చెడో వాళ్లు ఆక్యుపై చేసినంత వరకు చేశారు ఎట్టి పరిస్థితుల్లో ఇకముందు దానిని అలా చేయకండి అని చెప్పాను. కఠిన చర్యలు తీసుకోమని చెప్పాను. ఎక్కడైన దానిని అధిగమిస్తే పోలీసు, అటవిశాఖ సిబ్బంది చర్యలు తీసుకుంటారు. డెఫినెట్‌గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సభ కూడా సపోర్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల వారు బల్లలు చరిచారు)

వంద శాతం తీసుకోవాలి. ఇప్పటివరకు ఏమి జరిగిందో జరిగింది. ఇక నుంచి ఇంచు భూమి కూడా Yes. I am for that. ఒక కమిటి వేయండి, శాసనసభ్యులు పోయి రండి. చూసిరండి, నిర్ధారణ చేయండి. ఇంతవరకు ఆక్యుపై చేసిన దానిని డిస్టర్బ్ చేయకూడదు. ఇచ్చిన ఆర్‌ఓఎఫ్‌ఆర్‌లను డిస్టర్బ్ చేయకూడదు. ఇకపై ఒక గజం కూడా పోకూడదని శాసనసభలో తీర్మానం చేయండి. I welcome all the Members. నేను తమరిని కోరుతున్నాను. దయచేసి దీనిపై కమిటీ వేయండి.

గిరిజనులు, గొత్తికోయలు ఆకునాపై చేసిన పోడు భూమి ఎంత, ఇప్పటికైనా అడవుల విధ్వంసాన్ని ఆపకపోతే భవిష్యత్ తరాలకు మనం క్షమించరాని నేరం చేసినవాళ్లమౌతాము. దయ చేసి దీనిపై అందరం రాజకీయాలు ప్రక్కన పెట్టి, పెద్దమనస్సుతో ఆలోచన చేయాలని కోరుతున్నాను. జిహెచ్‌ఎమ్‌సిలో, హెచ్‌ఎమ్‌డిఎ పరిధిలో ఆ రోజున అటవీ శాఖ, జిహెచ్‌ఎమ్‌సి అధికారులను పిలిచి, ఎన్‌జీవోలు అందరం కూర్చొని మాట్లాడితే వాళ్లు ఇచ్చిన సలహా ఏమంటే It is a great difficult thing మీకు ఆంబిషియస్ టార్గెట్స్ ఉన్నాయి కానీ కష్టం. మీరు చెబుతున్నారు కాబట్టి పది కోట్ల మొక్కలను దీంట్లో నాటుదాం అని చెప్పారు. It is not GHMC alone. The entire GHMC and HMDA are there. టార్గెట్ పది కోట్ల మొక్కలు. దానిలో భాగంగా ఇప్పటి వరకు 4కోట్ల54 లక్షల 69 వేల మొక్కలు నాటడం జరిగింది. ఎక్కడ, ఏ మొక్కలు నాటారనే విషయాలు సభకు సమర్పిస్తాము. ఇది అబద్ధం చెప్పేది, దాచి పెట్టేది కాదు. We will give you account. రామచంద్రా రెడ్డి గారు లెక్కించాలి. ఎక్కడ ఎన్ని మొక్కలు బ్రతికాయని చెప్పిన దాంట్లో వారే ప్రధాన బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. 4 కోట్ల 54 లక్షల మొక్కలను నాటారు. దానికి సంబంధించిన లెక్కలు ఇస్తాను.

(అంతరాయం)

సిటీకి సంబంధించిన శాసనసభ్యులకు నా రిక్వెస్ట్, రామచంద్రా రెడ్డి గారు వారి నియోజకవర్గంలో మొక్కలను, పార్కులను పెంచాలన్నారు. సంతోషకరం. మొక్కలు ఎక్కడ నాటారనే విషయాలన్నింటి పెన్‌డ్రైవ్‌లో పెట్టి సభ్యులందరికి అందజేస్తాను. దయచేసి వాటిని మీరు చూడండి, పరిశీలన చేయండి. మీరు చూడాలనే నేను కోరుకుంటున్నాను. మొక్కలు బ్రతకాలనే ప్రయత్నం జరగాలి. మీరు జిహెచ్‌ఎమ్‌సిని మరియు ఇతరులను దబాయించాలి.

ఈరోజు నేను చెప్పే మాట కాదు ఇది. ఆంధ్రప్రదేశ్ ఉన్న కాలంలో ఆ క్యాబినెట్‌లో నేనూ ఒక మంత్రిగా ఉన్నాను. విజన్ 2020 డాక్యుమెంట్ తయారు చేస్తే, దానిలో నేనూ భాగస్వామ్యం తీసుకున్నాను. అప్పుడు అన్ని డిపార్టుమెంట్‌లను పిలిచి మాట్లాడితే, అందరికన్నా ప్యాసివ్‌గా నేను వాళ్లతో మాట్లాడుతున్న సందర్భంలో ఫైర్ డిపార్టుమెంట్ వారు కూడా వచ్చారు. మీ డిపార్ట్‌మెంట్ సంగతేమని అడగ్గా ఫైర్ డిపార్ట్‌మెంట్ డీజి గారు చాలా దీన ముఖంతో, మా ఉద్యోగస్తులు ఎక్కువ మంది చనిపోతున్నారని చెప్పాడు. ఎందుకు ఎక్కువ మంది చనిపోతున్నారని అడగ్గా, ఎప్పుడో మూడు నెలలకో, ఆరు నెలలకో అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. సిబ్బంది ఫైర్ స్టేషన్‌ని విడిచి పెట్టడానికి వీలు లేదు. అదే ప్రాంతం, అదే మెషిన్ చూసి చూసి గోడలు గీకే పరిస్థితి వస్తుంది. మూడీగా అయిపోతున్నారు.

فائر ڈپارٹمنٹ کے ہمارے ملازمین موڈی ہوکر مر جا رہے ہیں۔

ఇది తమాషాగా ఉంది. ఇది ముఖ్యమైన అంశం. సైక్రియాటిస్టులను పిలిచి అడగ్గా ఒక్కటే ప్రాంతంలో కంటిన్యూగా అలా కూర్చుంటే ఆ విధంగానే జరుగుతుందని చెప్పారు. అప్పుడు విచారించి, వీరందరికి తొందరగా వైర్‌లెస్ సెట్‌లని ఇవ్వాలని చెప్పడం జరిగింది. నేను నిజం చెబుతున్నాను. మీరు ఇక్కడ చేసేది ఫైర్ యాక్సిడెంటే కదా Let us address the entire Fire Services Department into service to save the plants. మొక్కలకి నీళ్లు పోసే పనిలో పెడుదాము. వైర్‌లెస్ సెట్స్ ఉంటున్నందున ప్రమాదం వచ్చినప్పుడు అక్కడికి వెళ్లిపోతాడు.

పరిధి నిర్ణయించండి ఆ పరిధిలోనే వాళ్లుండాలి. ఆ విధంగానైనా వారు బయటి గాలి పీల్చి చావకుండా అవుతారని ఆ నిబంధన పెట్టాము.

టౌన్‌లలో, సిటీ ఎమ్మెల్యేలందరికి నా విజ్ఞప్తి, అనేక ప్రక్రియలు ఉన్నాయి, దీనిని కూడా చూడండి. మొక్కలు ఎక్కడ పెట్టారని, నర్సరీలు ఎక్కడ ఉన్నాయనే వివరాలను మీకు ఇస్తారు. ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానిలో మీరూ భాగస్వాములు కాండి. దయచేసి మొక్కలు పెంచండి. I will be highly thankful to you ఏ మొక్కలు పెట్టారు, ఎక్కడ పెట్టారనే విషయాలన్నింటిని మీకు ఇస్తారు. ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్తే మీకు కనిపిస్తాయి. ఔటర్ రింగ్ రోడ్‌పైన ఈ నర్సరీల కోసం నేను 20 చక్కర్లు కొట్టాను. ఔటర్ రింగ్ రోడ్డు పై పెద్ద పెద్ద జంక్షన్‌లు వచ్చిన చోట నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. ఈ నర్సరీల నుంచే మనకు మొక్కలు వస్తాయి. పెద్ద పెద్ద స్థలాలు ఉన్న చోట నర్సరీలు పెంచుతున్నారు. మన సిటీ, మన హెచ్‌ఎమ్‌డిఏ కోసం అక్కడ నుంచే మొక్కలు వస్తున్నాయి. శాసనసభ్యులు కావాలంటే చూడటానికి ఏర్పాటు కూడా చేద్దాము. ఔటర్ రింగ్ రోడ్డు గుండా మొక్కలతో కూడిన బ్రహ్మాండమైన వలయం తీసుకురావడానికి కృషిచేస్తున్నాము. 24 గంటలపాటు ఆక్సీజన్ ఇచ్చేవి రావి చెట్లు అందుకే వాటిని దేవాలయాల్లో పెడుతారు. కృష్ణయ్య గారు చెప్పినట్లుగా అదే విధంగా ఆరోగ్యకరమైన వాయువును ఇచ్చేవి వేపచెట్లు. సిటీకి రక్షణ వలయంగా ఉంటుందని ఔటర్ రింగ్‌రోడ్డు మొత్తం రావి, వేప చెట్లు నాటమని, పెద్ద ప్లాంట్స్‌ని తెప్పించమని రిక్వెస్ట్ చేయడం జరిగింది. మన ప్రభుత్వ నర్సరీల్లో ఆ మొక్కలు లేకుంటే బయటి నుంచి తెప్పించడం జరుగుతోంది. మీరు అటుగా వెళ్లినప్పుడు వాటిని చూడొచ్చు.

హిమాచల్ ప్రదేశ్ ఎలక్షన్స్‌లో పోటీచేస్తున్న అన్ని పార్టీలు ఇంక్లూడింగ్ సిపియమ్ పార్టీకూడా కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని వాళ్ల మానిఫెస్టోల్లో ప్రధాన అంశంగా చేర్చారు. All the political parties including the Congress and the BJP. They have made it. It is not monkeys alone. As a part of bio-diversity. The nature has given to the human community. There is so much of wildlife. అనేక రకాల వన్యప్రాణులు ఉన్నాయి. అవి జనావాసాలపైకి ఎందుకు వస్తున్నాయనే విషయాన్ని మనం జోకులాగా తీసుకుంటున్నాము. We have not taken it seriously. అవి ఉండే ప్రదేశం అదే. మీరు రైతు బిడ్డ, మీరూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చారు అధ్యక్షా. వన్యప్రాణులు తినే అనేక రకాల పండ్లు ఉండేవి వాటిని వైల్డ్‌ఫ్రూట్స్ అంటారు. తునికి, మొర్రి, మేడి, జీడి లాంటి రకరకాల పండ్లు ఉండేవి. ఇవి మనం చిన్నగా ఉన్నప్పుడు ఇవన్ని ఉండేవి, ఇప్పుడు ఒక్కటైనా ఉన్నాయా. ఎండకాలంలో ఈత పండ్లు, అనేక రకాల పండ్లు వచ్చేవి. ఇప్పుడు వాటన్నింటిని మనం ధ్వంసం చేశాము. ఇంట్లో రెండేళ్ల చిన్నపిల్లవాడు ఉన్నందున కోతులు రాకుండా ఇంటికి జాలి పెట్టుకున్నామని సభ్యులు గాదరి కిశోర్ గారు చెప్పడం జరిగింది. మనం పోయి కోతుల కిచెన్‌ను, వాటి ఫుడ్‌ని ధ్వంసం చేసినందున అవి మన కిచెన్‌లోకి వస్తున్నాయి. అవి ఎక్కడ బ్రతకాలి మనలాగా అవికూడా పుట్టాయి కదా.

హరితహారం క్యాసెట్‌లో 'వానలు వాపస్ రావాలి, వానరాలు వాపస్ పోవాలి' అని నేనే స్వయంగా రాశాను. అవి పూర్తిగా పోవు. కోతుల బెడద నివారిస్తాం అనుకునే వాళ్లు మూర్ఖులు. అడవుల్లో ఎప్పటివరకు మీరు వైల్డ్‌ఫ్రూట్స్ పెంచరో, ఎప్పటివరకు వాటికి అవసరమైన ఆహారం అక్కడ తయారు చేయరో They will never go back. They will continue to destroy. They will continue to enter your kitchen and destroy the whole kitchen. Nobody can escape.

**2.50 మ.** అడవి పందులు ఊళ్లోకి ఎందుకు వస్తున్నాయి అంటే చెక్ డ్యామ్‌లు, కుంటలు పోయినందున, వైల్డ్ లైఫ్‌కి కావాల్సిన నీళ్లు లేనందున, నీళ్లు దొరికే జనావాసాల్లోకి వస్తున్నాయి. కోతి వచ్చి నల్లా ఇప్పుకుని నీళ్లు తాగుతుందని ఫేస్‌బుక్‌లో చూపిస్తున్నారు. మంచి కోతైతే రేపటికి నీళ్లు ఉండవని నల్లా బంద్ చేసి పోతోంది. అంటే ఈ సందర్భాన్ని అర్థం చేసుకుని ఈ విషయమై సీరియస్ చర్చ జరుగుతుందని ఆశించాను. అడవి పందులు, కోతుల బెడద రైతులను పట్టి పీడిస్తోంది. నేను కూడా ఆరు ఎకరాల్లో పల్లీకాయ వేశాను. అందులో ఒక్క గింజ కూడా లేకుండా ఆరెకరాలూ కోతులు భోంచేసి వెళ్లిపోయాయి. ఏమైందిరా అంటే కోతులు తిన్నాయన్నారు. దానికి ఏం చేస్తాము, ఎవరిని అడుగుతాము? కాబట్టి, వాతావరణ పర్యావరణ సమతౌల్యం పాటించబడాలంటే, భవిష్యత్తు సుభిక్షంగా ఉండాలంటే, మనం సమగ్రమైన అవగాహన చేసుకొని ఈ విషయానికి ప్రాధాన్యత పెంచాలి. బడ్జెట్ డిమాండ్లలో అటవీ శాఖకు ఎందుకు కేటాయింపులు జరగలేదు అని శాసన సభ్యులను నిలదీయాలి. ఇప్పుడు ఆ విధంగా నిలదీయడం లేదు. దాని ప్రాధాన్యతను అర్థం చేసుకోవడం లేదు కాబట్టి, బడ్జెట్‌లో పెట్టరు. ఇప్పుడు నేనేమైనా అంటే విమర్శ అని అంటారు. కృంగి కృశించిపోయిన ప్రాజెక్ట్ నుండి కూడా సంవత్సరానికి 50–70 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. కాంగ్రెస్, టి.డి.పి. హయాంలో ఆ ఫారెస్ట్ నుండి వచ్చేంత బడ్జెట్ కూడా పెట్టలేదు 50–70 కోట్ల రూపాయల ఆదాయం ఫారెస్ట్ శాఖకు వస్తే వాటిని ఖజానాలో వేసుకుని, కేవలం 13కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. వచ్చిన డబ్బు మొత్తం ఖర్చు పెడితే ఈ దుస్థితి వచ్చేది కాదు. ఇప్పటికైనా మొక్కలు పెంచే విషయాన్ని వంద శాతం సీరియస్‌గా తీసుకోవాలి. కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురాబోతున్నాము. ఇదే శాసన సభలో, ఈ సమావేశాల్లోనే తీసుకువస్తాము. పెద్ద గ్రామ పంచాయతీల పెత్తనం మదిరుల మీద చాలా క్రూరంగా ఉన్నది. ఈ సంకెళ్ల నుండి ఏ విధంగా బయట పడాలని వాళ్లు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే అవసరం ఉంది. సుమారు 2వేల వరకూ తండాలు, గోండ్ గూడాలు, కోయ గూడాలు పంచాయతీలు

అవుతాయి. అదే విధంగా మదిర గ్రామాలు జనాభా క్రైటీరియా తీసుకుని శాసన సభలో చర్చిద్దాం. ఏది ఉత్తమమైతే అది చేద్దాం. అందరు సభ్యులు పాల్గొని తమ తమ సూచనలు చేయండి. నాకు ఉండే అవగాహన మేరకు మూడున్నర వేల కొత్త గ్రామ పంచాయతీలు వస్తాయి. ప్రస్తుతం ఉన్న 8,800 పైచిలుకు గ్రామాలకు మరొక నాలుగైదు వేల గ్రామ పంచాయతీలు జోడిస్తాం. వాటన్నింటికి నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు నిర్వహిద్దాం. నేటి గ్రామ పంచాయతీలు పని చేయడం లేదని నేను అనడం లేదు. కానీ, చేయాల్సినంత పని చేయడం లేదు. గ్రామ పంచాయతీల బాధ్యతను పూర్తిగా నిర్వహించడం లేదు.

హరితహారానికి సంబంధించి తమ తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి, పెంచిన వారికి ఉచితంగా పాడి గేదెలు ఇస్తామని అనుకున్నాము. ఈ మాట నేను చాలా బాధతో చెప్తున్నాను. నాలుగు వేల నర్సరీలలో మొక్కలు పెంచి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు తీసుకెళ్లి మున్సిపాలిటీలకు ఇస్తే, మున్సిపాలిటీ వాళ్లు పట్టించుకోరు, కౌన్సిలర్లు పట్టించుకోరు, గ్రామ పంచాయతీకి తీసుకెళ్లి సర్పంచ్‌కి ఇస్తే ఆయన పట్టించుకోరు. గ్రామంలో వి.ఆర్.ఏ.లు ఉన్నారు, గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులు ఉన్నారు, 30 నుండి 34 మంది ప్రభుత్వ వ్యక్తులు ఉన్నారు, nobody bothers. ఆ ఊర్లో చెట్లు పెరిగితే హైదరాబాదుకు లాభం అవుతుందా? ఆ ఊరే బాగు పడుతుంది, నీడ వస్తుంది, ఆ దారిలో పోయే వారికి సంతోషంగా ఉంటుంది. But, today, nobody bothers. ఆ సామాజిక బాధ్యత ఎగిరిపోయింది. కాబట్టి, పెర్‌ఫార్మింగ్ లోకల్ బాడీస్ వస్తే తప్ప ఎన్ని వేల కోట్ల బడ్జెట్ ఇక్కడ పెట్టినా శూన్యమే. ఈ మాట నా సొంత కవిత్వం కాదు. నీతి ఆయోగ్‌లో కుండ బద్దలు కొట్టినట్టుగా గౌరవ ప్రధాన మంత్రి గారికే ఈ విషయం నేను చెప్పడం జరిగింది. ఎంత కఠినంగా చెప్పానంటే, అయ్యా ప్రధాన మంత్రి గారూ, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు మీరు ఢిల్లీలో పాస్ చేసినా, ముఖ్యమంత్రులం ఎన్ని వేల కోట్ల రూపాయల బడ్జెట్ పాస్ చేసినా unless you make the local bodies to function it is difficult. మన వల్ల ఏమీ కాదని చెప్పాను. I strongly believe in that. అందుకోసం ఫంక్షనల్ లోకల్ బాడీ సిస్టమ్ తీసుకురావడం కోసం కఠినమైన చట్టాలు రావాలి. Perform or perish అనే పద్ధతి రావాలి. పచ్చదనాన్ని పెరుగు అంటే పెరగదు. Each and every Gram Panchayath should grow its own nursery. నాలుగు వేల నర్సరీలు కాదు, తెలంగాణ శాసన సభలో పంచాయతి రాజ్ చట్టం పాస్ అయిన తరువాత 15వేల నర్సరీలు రావాలి. ఎక్కడికక్కడ ఏ ఊరికి ఆ ఊరిలో నర్సరీలు పెట్టాలి. ఆ గ్రామంలో ఉండే స్కూల్‌లో వేరే దేశం వారెవరైనా చదువుతారా? ఆ స్కూల్ పిల్లలే చదువుతారు కదా. The Gram Panchayath never bothers to clean the school. సర్వ సమగ్రంగా ఈ పర్యావరణ వాతావరణ సమతౌల్యాన్ని పెంపొందించే జిజ్ఞాసతో కూడిన లోకల్ బాడీస్ వస్తే తప్ప మనం ఏమీ చేయలేము. గౌరవనీయ శాసన సభ్యులుగా, మంత్రులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఉన్న మనం అటవీ శాఖకు సంబంధించిన అంశాన్ని సంపూర్ణంగా సమీక్ష చేసి ఏమీ చేద్దామనే విషయం ఆలోచిద్దాము. అటవీ భూముల పరిరక్షణ కోసం ఒక హౌస్ కమిటీ వేయమని నేను తమరిని ప్రార్థిస్తున్నాను. అన్ని పార్టీల సభ్యులను పెట్టండి. హరితాన్ని ప్రేమించే వారిని పెట్టండి. (Green lovers) నియమించి ప్రతి నెల రివ్యూ చేయండి. డిపార్ట్‌మెంట్‌తో కలిసి తిరిగి, పరిశీలించి రండి. ఈ విధంగా కఠినమైన చర్యలు చేపట్టాలి. స్మగ్లర్లు, అనేక ఘోర కృత్యాలు చేసే వారు అధికమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో హరితహారం కార్యక్రమం మొదలు పెట్టిన ప్రారంభంలో ఒక ఫారెస్ట్ ఆఫీసరును చంపేశారు. చంపేస్తారన్న భయంతో మరో ఫారెస్ట్ ఆఫీసరు పారిపోతున్న సమయంలో ఆయనకు ఒక గన్‌మ్యాన్‌ను నియమించి కాపాడాల్సి వచ్చింది. జానా రెడ్డి గారు భోజనం గురించి అక్బర్ గారికి చెప్తున్నారు. నాకు వినపడుతోంది. తొందరగానే ముగించుకుందాం. విషయం అటువంటిది కాబట్టి, చెప్పాల్సిన అవసరం ఉంది. మీరు అజండా మార్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మరల గలాట చేస్తారని అనుకున్నాను. కొద్దిసేపు చేశారు. వ్యవసాయానికి సంబంధించిన అంశాన్ని ఎల్లుండి చర్చించేందుకు నిర్ణయించినదుకు చాలా సంతోషం. చాలా బ్రహ్మాండంగా చర్చిద్దాం. రేపటి అజండా గుడుంబాకు సంబంధించి పెట్టినట్టున్నారు. ఈ విషయం కూడా బాగా చర్చిద్దాం. ప్రతిపక్ష నాయకులు చెప్పింది సబబే. వారు చెప్పినదానిలో తప్పులేదు. అజండా సభ్యులకు ముందుగా పోవాలి. మంత్రులు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఎవరి సబ్జెక్ట్ వస్తే వారు వెంటనే శాసన సభకు, తద్వారా మెంబర్స్‌కు సర్క్యులేట్ చేయాలి. ఈ విషయమై తమరు కూడా ఆదేశాలు ఇవ్వండి. చీఫ్ సెక్రటరీ గారికి, ప్రభుత్వానికి కూడా ఆదేశాలు ఇవ్వండి తప్పకుండా శిరసా వహిస్తాము. ఆ ప్రకారంగా ప్రభుత్వం అలర్ట్‌గా ఉండాల్సిందే.

3.00 మ. ఈ రోజు జరిగిన హరితహారం కార్యక్రమం చర్చలో గౌరవ సభ్యులు సూచించిన అన్ని ఎఫర్ట్స్‌ను చేశాము. రివర్స్, రివర్ లేక్స్, బ్యాంక్స్ ఎక్కడ ఏ విధమైన చెట్లు నాటాలి, చెరువు కట్టలపై, గట్లపై ఎటువంటి చెట్లను పెట్టాలనే విషయాలపై ప్లాన్స్ వున్నాయి. We will create everything. హరితహారం కార్యక్రమంపై ప్రింట్ చేసిన లిటరేచర్‌ను సభ్యులకు సప్లై చేస్తాము. సభ్యులకు నా మనవేమంటే, end of the session సభ అంగీకరిస్తే ఈ విషయంపై మరల ఒక చర్చను పెట్టి అడవుల నరికివేత, ఏ విధంగా ఆర్.ఓ.ఎఫ్.ఆర్‌ను రక్షిస్తామనే విషయాలపై చర్చ చేద్దాము. ఇంతలోపు మీ అందరికీ ఒక లిటరేచర్ మరియు ఎక్స్‌పెండీచర్ డిటేల్స్‌ను ఇస్తాము. వాటిని చూసుకుని మాట్లాడినట్లైతే చాలా గొప్పగా ముందుకు వెళ్లవచ్చు. అది మన కర్తవ్యమని మరొకసారి అందరికీ గుర్తు చేస్తూ సభలో ఈ చర్చలో పాల్గొని సూచనలు చేసిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:-** అధ్యక్షా, హైదరాబాద్ ప్రాంతానికి సంబంధించి చాలా విషయాలు చెప్పడం జరిగింది. గతంలో విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం నుంచి హైదరాబాద్‌కి రావాలంటే స్వెటర్స్, శాలువలు వంటివి రెడీ చేసుకుని వచ్చేవారు. కాని ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదు. హైదరాబాద్ ప్రాంతంలో చెట్లు నాటారు, కాని ట్రీగార్డ్స్‌ను సప్లై చేయలేదు. ఇంత బడ్జెట్ వున్నప్పుడు జి.హెచ్.ఎమ్.సి వారు కానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు కాని ట్రీగార్డ్స్‌ను ఇవ్వాలి. అంబర్ పేట నియోజకవర్గంలో పార్కును పర్యవేక్షించేందుకు ఒక ఔటర్‌సోర్సింగ్ ఉద్యోగి, మరో వ్యక్తి మాత్రమే వున్నారు. ఈ విధంగా ఇద్దరు సిబ్బందితో పార్కును ఏవిధంగా సంరక్షిస్తారు. హైదరాబాద్ ప్రాంతంలో వున్న పార్కుల్లో సిబ్బందిని పెంచాలి, ట్రీగార్డ్స్‌ను పంపిణీ చేయాలని కోరుతున్నాను. నేను కూడా అన్ని విషయాలపై రివ్యూ చేస్తున్నాను. ఏమి చేయలేకపోతున్నందుకు బాధ పడుతున్నాను. సిబ్బంది లేని కారణంగా ఏమి చేయలేకపోతున్నాము. కొన్నిచోట్ల ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ కాకుండా పార్కుల కోసం భూమిని ఏర్పాటు చేశారు. కాని రెండు సంవత్సరాల నుంచి చెట్లను నాటలేదు, ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లాను. కనుక సిబ్బందిని, ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేస్తే చెట్లను సంరక్షించుకునే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں نے اپنی تقریر میں دو سے تین مطالبات کئے تھے، پھر سے میں ان کو دہرانا چاہتا ہوں کیونکہ سی ایم صاحب کی جانب سے مجھے کوئی جواب نہیں ملا۔ ایک یہ ہے کہ: آپ نے ایک جی او نکال کر Appoint an Advisory Committee for Haritha Haaram, مختلف محکمہ جات کے لوگوں کو اس میں لایا۔ میں یہ کہہ رہا ہوں جو NGOs ہیں ، جو Environmentalists ہیں، جو Ecologists ہیں، جو Sociologists ہیں، آپ ایسے لوگوں کی اگر ایک کمیٹی بنائیں گے تو آپ کو اس سے کافی فائدہ بھی ہوگا اور ان کی رہنمائی بھی ملے گی

Secondly, I would like to bring to your kind notice that previously we used to have a Legislature Committee, known as Committee on Environment & Wild Life under the chairmanship of Hon'ble Speaker.

تو اگر آپ ہریتا ہارم، Forests and Wildlife کے تعلق سے بھی یہ کمیٹی تشکیل دیں گے تو میں سمجھتا ہوں کہ کافی فائدہ ہوگا۔

Lastly, I would like to request the Government to involve and encourage the independent building owners and apartment owners to take up widely the Haritha Haram Programme by planting saplings in their respective premises and ensure them to grow into flower and fruit bearing trees.

جس طریقہ سے یہ پانی کی سطح جو زمین میں نیچے ہوگئی ہے، water harvesting جو ہم GHMC کے ذریعہ compulsory کرتے ہیں، اس کو بھی اس طریقہ سے اس میں شامل کرسکتے ہیں، کیونکہ شہر حیدرآباد میں کافی pollution ہو رہا ہے۔ یہ ایک بہت اچھا پروگرام ہے جس کا ہم نے خیر مقدم کیا۔ میں امید کرتا ہوں کہ جن تین مسائل کو میں نے اٹھایا ہے، سی ایم صاحب اس پر کچھ موثر جواب دیں گے۔

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, సభ్యులు కిషన్ రెడ్డి గారు మంచి సూచన చేశారు. ఈ విషయమై ఈ మధ్య కాలంలోనే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది, జి.హెచ్.ఎమ్.సి వారికి కూడా చెప్పడం జరిగింది. మన వద్ద extreme weather లో కూడా చెట్లు పెంచవచ్చున్న దానికి ఉదాహరణ న్యూఢిల్లీ అని తెలియజేస్తున్నాను. వాతావరణ పరిస్థితులు ఎలా వున్నప్పటికీ చెట్లు బాగా పెరుగుతూ వుండడం మనం చూస్తున్నాము. ఇక్కడ గల ఎమ్.ఎల్.ఏలు, ఎమ్.పిలు మంత్రులు, జి.హెచ్.ఎమ్.సి వారు అనుకుంటే, We can show the difference within three or four years. ఢిల్లీలో ఈ విధానాన్ని సృష్టించిన అధికారుల్ని కొద్దిమందిని అవసరమైతే కాంట్రాక్టు బేసిస్‌లో ఇక్కడకు తీసుకోమని చెప్పడం జరిగింది. ఈ విషయాలపై వారు ఎఫర్ట్ చేస్తున్నారు. ఈ మధ్యనే 14వేల మందిని ఇన్‌వాల్వ్ చేస్తూ ఏరియా కమిటీలను నియమించారని జి.హెచ్.ఎమ్.సి వారు చెబుతున్నారు. హైదరాబాద్ శాసనసభ్యులతో ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. జి.హెచ్.ఎమ్.సి పరిధిలో Green budget in G.H.M.C. పెట్టి ప్రతి సంవత్సరం సీరియస్‌గా పనులను చేస్తే తప్పకుండా శాసన సభ్యులు ఈ విషయంపై దృష్టి పెడతారు. I would be more happy if they conduct the meeting during this ongoing session.

Definitely, the advice given by Sri Akbaruddin Owaisi is very good. Today, the condition is very grave. There is a need to involve all the environmentalists, intellectuals, NGOs., etc., with these matters. The Government will certainly look into the matter.

اس کے علاوہ حیدرآباد کے گھروں میں پھل کے درخت وغیرہ دے کر ہم لوگوں کو encourage کرسکتے ہیں۔ اس کا بھی آپ نے مشورہ دیا ہے۔ آپ بھی شہر حیدرآباد سے تعلق رکھتے ہیں۔ جی ایچ ایم سی جب میٹنگ منعقد کرے گی تو آپ بھی اس میں شامل ہو جائیے۔ اس کو بھی مکمل کرنے کی ضرور کوشش کیجئے۔ حکومت کا پورا تعاون اس کے ساتھ ہوگا۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): میڈم! اسمبلی کی وائلڈ لائف کمیٹی ابھی تک تشکیل نہیں دی گئی ہے۔ اگر وہ کمیٹی تشکیل دے دی جائے تو مناسب ہوگا۔

MADAM DEPUTY SPEAKER:- The House is adjourned to meet at 10.00 a.m., on Tuesday, the 31st October, 2017.

(Then the House adjourned at 3.08 p.m., to meet again at 10.00 a.m., on Tuesday, the 31st October, 2017.)

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**